ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

14-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 226, పేజీలు : 10+4 వెల : 6.50

ఉచితంగా మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు

భూమిని పోలిన మరో గ్రహాంపై జీవం ఉనికి

5లో



బుధవారం ఆరోగ్యశ్రీపై సమాచార పత్రికను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## 30 నుంచి అమలులోకి
# జగనన్న ఆరోగ్య సురక్ష

**దీర్ఘకాలిక వ్యాధులవారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం**

**రాష్ట్రమంతటా ఆరోగ్య శిబిరాల నిర్వహణ: సిఎం జగన్**

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్యాన్సర్,మూత్రపిండాలు వంటి దీర్ఘకాలికవ్యాధులతో బాధపడేవారికి కచ్చితంగా ఆరోగ్యశ్రీ, ఆ పథకం అనుసరణగా ఆరోగ్య ఆసరా సేవలు అందాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. ప్రతి ఇంటింటికి తిరిగి రోగులకు సంబంధించిన సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు.ఈ అంశాలు కీలకంగా ఈ నెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.జగనన్న సురక్ష తరహాలోనే చేపడుతున్న ఈ కార్యక్రమం మంచి ఫలితాలను సాధించే దిశలో వైద్య ఆరోగ్యరంగంలో మంచి ఫలితాలను సాధించాలన్నారు. తాడేపల్లి లోని తన వ్యక్తిగత కార్యాలయంలో సీఎం ≫2

## హైకోర్టులో చంద్రబాబు పిటిషన్‌పై
# విచారణ 19కి వాయిదా





**క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘంగా సాగిన విచారణ**

**చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయవాది సిద్ధార్థ లూథ్రా**

**కస్టడీ పిటిషన్‌పై కూడా విచారణ 18కి వాయిదా**

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత నారా చంద్రబాబు నాయుడుపై సిఐడి నమోదు చేసిన కేసులను కొట్టివేయాలంటూ దాఖలైన క్వాష్ పిటిషన్‌ హైకోర్టుపై బుధవారం విచారించింది.ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈనెల 19కివాయిదా వేసింది.ఈ కేసులో కౌంటరు దాఖలు చేయాలని సిఐడి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణ సమయంలో చంద్ర బాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని,చంద్రబాబు అరెస్ట్‌కు గవర్నర్ అనుమతి తీసుకోలేదని,రాజకీయ కక్షతో అరెస్ట్ చేసారని చంద్రబాబు తరపు న్యాయ వాది సిద్ధార్ధ లూథ్రా వాదనలు వినిపించారు.ఈ సందర్భంలో కేసును విచారిస్తున్న న్యాయమూర్తి చంద్రబాబు న్యాయమూర్తి సిద్ధార్థ లూథ్రాను ఒక కీలక ప్రశ్న వేసారు. గతంలో తాను పిపిగా పనిచేసానన్నారు. అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్నారు.ఈ విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని సిద్ధార్థ లూథ్రా స్పష్టం చేసారు.ఈ క్రమంలో సిఐడి తరపు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కౌంటరును దాఖలు చేస్తామని వివరించారు. ఇందుకు గడువుకు సమయం కావాలని సిఐడి కోర్టు అభ్యర్థించింది. ఈ కేసులో పిటిషన్ తరపు వాదనలు కాకుండా ప్రతివాదుల వాదనలు వినాల్సి ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.కౌంటర్ దాఖలకు గడువును ఈ నెల18 వరకు గడువు ఇస్తూ కేసు విచారణను ఈ నెల 19వ తేదికి వాయిదా వేసింది

**కస్టడీ పిటిషన్‌ను ఈ నెల 18వరకు విచారించవద్దు**

ఎసిబి కోర్టులో చంద్రబాబును అమరావతి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కస్టడీకి ఇవ్వాలంటూ సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది.దీనిపై చంద్రబాబు న్యాయవాదులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపైబుధవారం విచారణను చేపట్టిన హైకోర్టు చంద్రబాబు పక్ష న్యాయవాదులు,సిఐడి న్యాయవాదులు తమ వాదనలను హైకోర్టుకు వివరించారు.ఈ నేపథ్యంలో ఎసిబి కోర్టులో ≫2

## సామినేని, దేశాయ్ శరత్‌చంద్రారెడ్డికి హైకోర్టు నోటీసులు

**నేరచరితులకు టిటిడి పదవులు ఎలా ఇచ్చారని పిటిషన్**

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి సభ్యులుగా ఉన్న ఎపి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, దేశాయ్ నికేతన్, శరత్ చంద్రారెడ్డిల నియమాకాన్ని సవల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఎపి హైకోర్టు బుధవారం విచారణ నిర్వహించింది.రైల్వేస్ పూర్వ ఉద్యోగి చంతా వెంకటేశ్వర్లు నేరచరిత్ర కలిగిన వీరికి టిటిడి పదవులు ఇవ్వడాన్ని ఆయన తన ఫిల్‌లో తప్పుపట్టారు.పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు.మంచి నడవడిక లేని,అనర్హులను, నేర చరిత్ర ఉన్నవారిని టిటిడి సభ్యులుగా నియమించడం చట్ట వ్యతిరేక మని అన్నారు.

దీనిపై జస్టిస్ రావు రఘునందనరావు ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరింది. శిక్ష ఇంకా విధించని కారణంగా నేరస్తులుగా పరిగణించలేదని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది వివరణ ఇచ్చారు.దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. ఎపి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, దేశాయ్ నికేతన్, శరత్ చంద్రారెడ్డిలకు వ్యక్తిగత నోటీసులు అందించారు.

## ప్రజలకు అందుబాటులో
# బాబు రిమాండ్ రిపోర్టు

**ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**



**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అవినీతి కేసులో అరెస్టయిన తరువాత కూడాగ్లోబెల్స్ ప్రచారాలను నమ్ముకొని ముందుకు వెళ్తున్నారని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా చంద్రబాబుకు అరెస్ట్‌కు సంబంధించి న్యాయస్థానం సాక్ష్యాధారాలు ఉన్నాయని భావించిందన్నారు. అందువలనే చంద్రబాబు జ్యూడిషియల్ కస్టడీకి పంపిందన్నారు.చంద్రబాబు కుట్రలు బహిర్గతమైనా టిడిపి, ఆ పార్టీ మాధ్యమాలు, చంద్రబాబు పెంచి పోషించిన వ్యక్తులు ప్రభుత్వంపై బురద జల్లేందుకు నానా పాట్లు పడుతున్నారన్నారు. 73 ఏళ్ల వృద్ధుడిని హింసిస్తున్నట్లు చూపించే ప్రయత్నం దారుణమన్నారు.

న్యాయస్థానం, ఆధారాలు ఉన్నాయి, అందుకే స్కిల్ స్కామ్‌లో కుట్రఉన్నట్లు నమ్మిందన్నారు.రాష్ట్ర ఖజానాకు రూ.వందల కోట్లు నష్టం కలిగించారన్నారు. రూ.370 కోట్లు పక్కకు పంపడం దీని కోసం చంద్ర బాబు వేసిన వ్యూహాలు అందరికి కన్పిస్తున్నాయి. హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేయడం మానవహక్కులకు భంగం కలిగిందంటే ఎలా అన్నారు.పక్కా ఆధారాలతో రిమాండ్ రిపోర్టు ఏజెన్సీ ఇచ్చిందన్నారు.కేంద్ర సంస్థ కుడా గతంలోనే ఇదే విషయం నిర్ధారించిందన్నారు. అయితే అప్పుడు ఆధారాలను చంద్రబాబు తడిచేసారన్నారు.సెంట్రల్ ఏజెన్సీ ఆధారంగా ఎపి సిఐడి దృష్టి పెట్టి డబ్బును హవాలా మార్గం ద్వారా చేరాల్సిన చోటుకు చేర్చిందన్నారు.చివరకు సిమెన్స్ కంపెనీ తమకు సంబంధం లేదని చెప్పినా దానికి లింక్ పెడతారు. ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులకు కుడా తాము చేసింది నిజమేనా అనే అనుమానం వచ్చేలా ఇక్కడ డబాయిస్తున్నారన్నారు.వీటికి తాము సమాధానం చెప్పాల్పి వస్తుందన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై కాశ్మీరు నుంచి కన్యాకుమారి నుంచి పెద్ద,పెద్ద నాయకులతో స్టేట్మెంట్ ఇప్పించారన్నారు.పిల్లల భవిష్యత్తు,యువతకు సంబంధించిన ఈ ప్రాజెక్ట్‌లో దోచుకుంటే వదిలిపెట్టాలా, చంద్రబాబు రాజ్యాంగానికి అతీతుడా, చెప్పాలన్నారు.ఆయన జైల్లో ఉంటేనే తప్పు అంటే ఎలా జ్యూడిషియల్ కస్టడీ ఇచ్చాక కూడా ఆయనకు ఇంటి భోజనం, మందులు ఒకేఅన్నారు.గృహఖైదు కుదరదని మాత్రమే విచారణ సంస్థ అభ్యంతరం తెలిపింది.ఈ కేసు విచారణ చేసే అధికారులు చంద్రబాబుకు ఎంతో మర్యాద ఇచ్చారన్నారు. ప్రజలను అడ్డం పెట్టుకుని "బాబుతో నేను" అనే క్యాంపెయిన్ ఇచ్చి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. సానుభూతి, వ్యతిరేకత, తద్వారా రాజకీయ ప్రయోజనం కోసం చంద్రబాబు ఈ కేసును చూస్తున్నారు. రాజకీయ కక్షతోచేయాలనుకుంటే ఎప్పుడో చేసుండేవాళ్లమన్నారు.చంద్రబాబు రిమాండ్ ప్రజలందరికి అందించేందుకు పబ్లిక్ డొమైన్‌లో ఉందన్నారు.

## 'స్కిల్' స్కాంలో చంద్రబాబును నిందితునిగా
# నిర్ధారించే ఆధారాలు

**ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్**



**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు నిందితునిగా నిర్ధారించే పకడ్బంది ఆధారాలు ఎన్నో ఉన్నాయని ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్ స్పష్టం చేసారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జరిగిన అక్రమాలను వివరంచారు.నిబంధనలను పటించుకొకుండా ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసారని వివరించారు.రూ.370 కోట్లు మంజూరు చేయాలని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చంద్రబాబు నోట్ రాసారన్నారు. కార్పొరేషన్‌కు సంబంధించి చంద్రబాబు సంతకాలు ఉన్నాయన్నారు.గంటా సుబ్బారావు అనే ప్రైవేటు వ్యక్తికి మూడు పదవులు అప్పగించారన్నారు. సుదీర్ఘకాలం పాటు టిడిపికి సేవలందించిన ఆడిటర్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నియమించారు,కేవలం జీవో ద్వారానే కార్పొరేషన్ ఏర్పాటు చేసారన్నారు.

రూ.313 కోట్లులో రూ.241 కోట్లు నేరుగా డొల్ల కంపెనీల్లోకి వెళ్లాయన్నారు.ఈ అంశమే కేసులో కీలకమన్నారు. రూ.241 కోట్లును డొల్ల కంపెనీల నుంచి వివిధ రూపాల్లో మళ్లించారన్నారు.రూ.241 కోట్లు ఎందుకు మళ్లించారంటే సమాధానం లేదన్నారు.హవాలా మార్గంలో డబ్బు బయటకు వెళ్లాక రెండు కంపెనీలు భాగస్వామ్యమయ్యాయన్నారు. ఈ స్కామ్‌పై జర్మనీలోని సీమెన్స్ యాజమాన్యం కూడా స్పందించిందన్నారు.సీమెన్స్ ఇండియా ఉద్యోగులు తమకు వాస్తవాలు చెప్పకుండా దాచారని సీమెన్స్ యాజమాన్యం కుడా తెలిపిందన్నారు.సీమెన్స్ సంస్థ తమకు రూ.58.8 కోట్లు మాత్రమే అందాయని తెలిపింది.సీమెన్స్ సంస్థ సాఫ్ట్‌వేర్ కోసం రూ.58.8 కోట్లు మాత్రమే వెచ్చించింది,ఈ సాఫ్ట్‌వేర్ ఉందా లేదనే విషయంలో మన ఉహాగానాలకు వదిలేసారన్నారు.ఆరు చోట్ల కేంద్రాలు పెట్టాలని నిర్ణయించారు. ఆ వెంటనే డబ్బు విడుదల చేసారన్నారు.మొత్తంగా రూ.370 కోట్లు ఒప్పందంలో సాఫ్ట్‌వేర్ ఖర్చు పోగా రూ.311 కోట్లు దుర్వినియోగమైందన్నారు.ఈ కేసులో చంద్రబాబు అన్ని ఆధారాలను పరిశీలించిన తరువాతనే నిందితునిగా అరెస్ట్ చేసామన్నారు.

# లోకేష్‌తో నేతల భేటీ

## భవిష్యత్ కార్యక్రమంపై చర్చ



బుధవారం లోకేష్‌తో భేటీ అయిన వివిధ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు భేటీ అయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం నారా లోకేష్ రాజమండ్రిలోనే ఉండి పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల అంశంతో పాటు, అరెస్టుపై పార్టీ చేపట్టిన నిరసనలపై పార్టీ నేతలతో చర్చించారు. పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు ధర్నా చౌక్‌లో కూడా అనుమతించకపోవడం జగన్ నియంత పోకడలకు అద్దం పడుతోందని అన్నారు. నిరాహార దీక్ష చేసిన వారిపై కూడా హత్యాయత్నం కేసుపెట్టి రిమాండ్‌కు పంపిన చరిత్ర దేశంలో ఎక్కడాలేదని లోకేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుతో జగన్ తాత్కాలిక ఆనందం పొంది ఉండవచ్చు కానీ ప్రజలు దీన్ని ఆమోదించే పరిస్థితి లేదని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల్లో అసంతృప్తి, ఆవేదన రోజు రోజుకూ పెరుగుతోందని లోకేష్ అన్నారు. చంద్రబాబు అరెస్టుపై మద్దతు తెలిపిన నేతలకు ఆయన ధన్యవాదాలుతెలిపారు. మాజీమంత్రులు బుచ్చయ్య చౌదరి, అయ్యన్న పాత్రుడు, కళావెంకట్రావు, చినరాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపి కనకమేడల రవీంద్రలతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపిలు, వచ్చి కలిశారు.



## జైల్లో చంద్రబాబుతో లాయర్ సిద్ధార్థ ములాఖత్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ మంత్రి నారా చంద్రబాబు నాయుడును అడ్వకేట్ లూథ్ర కలిశారు. ప్రత్యేక వాహనంలో సెంటర్ జైలుకు వచ్చిన ఆయన లోపలికి వెళ్లి చంద్రబాబును కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు.

## 'ప్రత్యేక పార్లమెంటు' నేపథ్యంలో
# 17న అఖిలపక్ష భేటీ




**కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకోసం ఈనెల 17వ తేదీ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల సభాపక్ష నాయకులతో సమావేశం ఉంటుందని ఆయన వివరించారు. ఇప్పటికే ఇమెయిల్స్ ద్వారా ఆహ్వానాలను కూడా అన్ని పార్టీల నాయకులకు పంపించినట్లు ఆయన వివరించారు. ఈనెల 18వ తేదీనుంచి ఐదురోజులపాటు పార్లమెంటు ప్రత్యేకసమావేశాలు నిర్వహిస్సు సంగతి తెలిసిందే. ఈ సమావేశాల నిర్వహణలో ఆంతర్యం ఏమిటన్నది మాత్రం రాజకీయ పార్టీలకు అంతుబట్టడంలేదు. అంతేకాకుండా సమావేశాల అజెండాపైనా తీవ్రస్థాయిలో చర్చలుజరుగుతున్నాయి. ముందస్తులోక్‌సభ ఎన్నికలని కొందరు, జమిలి ఎన్నికలని కొందరు, ఇండియాపేరును భారత్ పేరుగా మార్చాలని కొందరు ఇలా రకరకాలుగా చర్చలు తెరపైకి వచ్చాయి. అలాగే 33శాతం మహిళల రిజర్వేషన్ అంశాలుంటాయని మరికొందరు ప్రతిపక్ష నేతలు చెపుతున్నారు.అయితే వీటిపై ఏ ఒక్క అంశంపైనా కూడా కేంద్రంనుంచి ఇప్పటివరకూ స్పష్టత రాలేదు. జి20 సమావేశాల్లో ఇండియాకు ≫2

## కడప జిల్లాలో ముగ్గురు
# సబ్ రిజిస్ట్రార్ల సస్పెన్షన్

2లో



బుధవారం గాంధీనగర్‌లో గుజరాత్ అసెంబ్లీనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# విచారణ 19కి వాయిదా

≫చంద్రబాబును కస్టడీకి అప్పగించాలన్న సీఐడీ దరఖాస్తు చేసింది.దాని ఎసిబి న్యాయస్థానం న్యాయమూర్తి విచారణను నేటికి వాయిదా వేసింది.ఈ నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై హైకోర్టు పూర్వాపరాలు పరిశీలించి,చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా చంద్రబాబును ఎసిబి కోర్టులో అయిదు రోజుల రిమాండ్ కోరుతూ పిటిషన్ వేసిందని,ఈ కేసులో ఎటువంటి ప్రమేయం లేని చంద్రబాబుపై సిఐడి అనుచితంగా వ్యవహరించే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.స్కామ్‌లు పలు అంశాలను చంద్రబాబు గోప్యంగా ఉంచారని,అందుకే కస్టడీ కోరుతున్నామని సిఐడి కోర్టుకు తెలిపింది.సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 18వరకు విచారించవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టుకు చేరుకున్నారు.కస్టడీ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలను గురించి ఆ కోర్టు న్యాయమూర్తికి వివరించారు.దాంతో న్యాయమూర్తి హైకోర్టు ఉత్తర్వులు అందాకే తదుపరి ఆదేశాలు ఇస్తామని న్యాయమూర్తి స్పష్టం చేసారు.

**రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు బెయిల్‌పై దాఖలైన కేసుపై విచారణ ఈ నెల19కి వాయిదా**

రాజధాని నగర మాస్టర్ ప్లాన్,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎనలైన్‌మెంట్ నిర్ణయవం వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి చంద్రబాబునాయుడిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ కేసులో చంద్రబాబు నాయుడికి ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో విచారణను బుధవారం చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి సీఐడీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.విచారణను ఈ నెల19కి వాయిదా వేసారు.ఏపీ రాజధాని నగరానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ డిజైనింగ్,ఇన్నర్ రింగ్‌రోడ్డు దాన్ని అనుసంధానించే రహదారులు ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి అధికార పార్టీ శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు చేసారు.ఈ కేసులో చంద్రబాబును సీఐడీ కీలక నిందితునిగా పేర్కొంది. అయితే ఈ కేసును 19వ తేదికి హైకోర్టు వాయిదా వేసింది.మొత్తమ్మీద చంద్రబాబుకు సంబంధించిన మూడు కేసుల్లో దాఖలైన పిటిషన్ల్లను హైకోర్టు నేడు వాయిదా వేసింది,


**టిడిపి నేతల గృహ నిర్భంధంపై దాఖలైన కేసులు రెండు వారాలు వాయిదా**

టిడిపి నేతల గృహ నిర్భంధంపై దాఖలైన కేసులువిషయంలో దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షనేతలను లక్ష్యం చేసుకుందని పేర్కొంటూ వినుకొండ మాజీ ఎంఎల్ఏ జీవీ ఆంజనేయులు పిటిషన్ దాఖలు చేసారు.ఆయన తరపున న్యాయవాది బాలాజీ వాదనలు విన్పించారు, గృహనిర్భంధం చట్ట వ్యతిరేకమైన చర్య అని న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.సుప్రీం కోర్టు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని న్యాయవాది బాలాజీ వాదించారు.అధికార పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వం అనుమతిలిస్తూ, ప్రతిపక్షపార్టీలకు నిరాకరింస్తోందని న్యాయస్థానానికి తెలిపారు.దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయం కోరారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ, హోంశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# జగనన్న ఆరోగ్య సురక్ష

≫ జగన్ ఆరోగ్యశ్రీ.జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలపై ఉన్నత స్థాయిలో అధికారులతో సమీక్షను నిర్వహించారు.ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే అంశాలతో కూడిన సమాచార పత్రికను సిఎం జగన్ ఆవిష్కరించారు. జగన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి ప్రతి ఇంటి వెళ్లాలన్నారు.వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు.ఒక నిర్ణీత రోజున వారికి మంచి జరిగేలా హెల్త్ క్యాంపు నిర్వహించాలన్నారు. సురక్ష ద్వారా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి, ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలన్నారు.వాటికి పరిష్కారమిచ్చే గొప్ప బాధ్యతను మనం తీసుకుంటున్నామన్నారు.ప్రతి గ్రామంలో ఒక నిర్దేశిత తేదిన ఆరోగ్య శిబిర నిర్వహణ ఉండాలన్నారు. అలా మనం జల్లెడ పట్టిన గ్రామాన్ని మ్యాపింగ్ చేసి, ఆ గ్రామంలో ఏ సమస్యలున్నాయనేది తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్ అక్కడికి వెళ్లాలన్నారు.విలేజీ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరించచాలన్నారు.ఆ తరువాత ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఎవరికి ఎలాంటి ట్రీట్‌మెంట్ జరగాలనేది నిర్ణయం తీసుకోవాలన్నది నిర్ణయించి, ఎలాంటి మందులు కావాలో సూచిస్తారన్నారు.ఒక వైపు తనిఖీలు చేస్తునే,మందులు కూడా ఇవ్వబోతున్నామన్నారు.ఇది చాలా పెద్ద మార్పు దీనికి సంబంధించిన బాధ్యత మీరు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఇళ్ల కవర్ కావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారి ఇళ్లను మరింత ప్రత్యేకంగా లక్ష్యం చేసుకుని పనిచేయడంతో పాటు వారిని చేయిపట్టుకుని నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు,బాలింతలతో పాటురక్త హీనత ఉన్నవాళ్లను కూడా గుర్తించాలన్నారు. రక్తపోటు,మధుమేహం,నియోనేటల్ కేసుల వారికి గుర్తించి చికిత్స అందించాలన్నారు.ప్రతి మండలంలో నెలకు నాలుగు గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహించాల్నారు. దీని వల్ల ప్రతి ఆరునెలలకు ఒక మారు ఆ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ఆరోగ్యశిబిరం నిర్వహించినట్లు అవుతుందనా న్నరు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను లైన్ డిపార్ట్మెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం, ఈ నెల 16 నుంచి ఏఎన్ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషధాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలనిసూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు.

ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి,వారికి కూడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగాఉన్న మహిళా పొదుపుసంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయిలో భాగస్వామ్యులను చేసి, ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని ఆదేశించారు.ఈ నెల 30 నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసం ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 685 మండలాల్లో ప్రణాళికా బద్దంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు,ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు.అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు. వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక సిఎస్ ముప్వా తిరుమల కృష్ణబాబు, పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ కోటేశ్వరరావు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి,పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్,సెర్ప్ సీఈవో ఇంతియాజ్. రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ నివాస్, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరేంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమంలో నేతలు అచ్చెన్నాయుడు, యనమల, పంచుమర్తి అనురాధ, దారపనేని తదితరులు

## చంద్రబాబుకు మద్దతుగా
# 'బాబుతో నేను' ప్రారంభం

**అమరావతి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఖండిస్తూ, ఇక్కడి జాతీయ టిడిపి కార్యాలయంలో 'బాబుతో నేను' అనే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు యనమల, పయ్యావుల, టిడి జనార్ధన్, రెడ్డివారి శ్రీనివాస్‌రెడ్డి, పొంగూరు నారాయణ, పంచుమర్తి అనురాధ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పుత్త నరసింహారెడ్డి, బోర్ల రామాంజనేయులు, ఎవి రమణ, దారపనేని నరేంద్రబాబు, తదితదులు పాల్గొన్నారు.

# 20న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ మంత్రివర్గ సమావేశం ఈ నెల 20న సచివాలయంలో నిర్దేశిత బ్లాక్‌లో జరుగనున్నది. సీఎం జగన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అనేక కీలకంశాలపై మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అసెంబ్లీ సమావేశాలపై ఈ బేటీలో చర్చిస్తారు.

ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి,దాని స్థానే జీపీఎస్‌ను ప్రవేశపెట్టడం.నిర్దేశిత పరిమిత లేకుండా ప్రభుత్వం కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ అంశాలు, ఈనెల, వచ్చే నెలలో అమలుచేసే వివిధ పథకాలు,అంటే లబ్దిదారులకు డిబిటి పద్దతిలో వారి ఖాతాలకు నగదు జమ,కొత్తగా రెండు కీలక పథకాలను అమలు చేసే అంశంపైన మంత్రి మండలి బేటీలో చర్చిస్తారు.

ఇక్కడ చెల్లించిన బేటీలను మరుసటి రోజు లేదా ఆ మరుసటి రోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లుల ప్రవేశపెట్టి ఆమోదిస్తారు.ఇవే కాకుండా కొన్ని ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు,మరి కొన్ని కొత్త బిల్లులను సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టి అవకాశం ఉంది.తాజా సమాచారాన్ని అనుసరించి ఈ నెల 21నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి.అయిదు నుంచి వారం రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 422887
2nd Prize Rs.7000/- 61216
3rd Prize Rs.3500/-
25615 28390 41574 48000 51837
53354 76666 86235 90417 91719
4th Prize Rs.200/-
0750 0777 4066 4532 4857 5573 5604
6214 8014 9161
5th Prize Rs.100/-
0169 1319 3389 3972 4909 5183 5501
5724 7752 7956
6th Prize Rs.50/-
0080 1798 3663 4904 6100 7454 9248
0121 1967 3752 4928 6121 7545 9269
0183 2217 3845 4952 6167 7664 9273
0270 2554 4007 4964 6180 7757 9287
0293 2610 4037 4979 6296 8076 9365
0531 2655 4068 5077 6335 8114 9505
0557 2659 4289 5107 6345 8363 9551
0746 2966 4417 5373 6370 8535 9842
0851 3127 4525 5451 6378 8774 9913
1110 3187 4623 5473 6411 8783 9990
1225 3259 4670 5638 6477 8923
1299 3274 4684 5796 6615 9045
1454 3306 4735 5832 6645 9141
1481 3353 4743 5861 6948 9196
1778 3473 4871 6023 7374 9210

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 841620
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
02599 07922 10038 10828 12326
35548 36293 44826 70192 79882
4th Prize Rs.200/-
0640 2195 2443 2891 3598 4037 5646
8740 8862 9677
5th Prize Rs.100/-
1123 3120 5535 5846 6111 7538 8215
8510 8879 9740
6th Prize Rs.50/-
0016 1572 2795 4177 5636 6854 8316
0078 1576 2803 4205 5776 6906 8477
0100 1678 2983 4576 5912 6919 9007
0139 1827 3058 4721 5956 6943 9011
0243 1882 3198 4773 5996 7182 9078
0250 2059 3236 4776 6040 7388 9227
0329 2318 3399 4853 6148 7639 9297
0431 2345 3574 4909 6164 7673 9637
0441 2401 3620 4934 6202 7782 9803
0475 2415 3772 5062 6215 7883 9944
0503 2511 3893 5067 6315 7930
0736 2632 3930 5216 6323 7949
0875 2640 4062 5389 6326 8094
1423 2761 4067 5579 6519 8109
1565 2782 4136 5605 6812 8165

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 756504
2nd Prize Rs.7000/- 00345
3rd Prize Rs.3500/-
05964 10959 18283 20756 33506
33598 33857 38020 73125 97083
4th Prize Rs.200/-
2256 2811 3026 3162 3296 5341 7993
8402 8584 9507
5th Prize Rs.100/-
0802 1813 2393 3149 4078 5135 6831
6840 7485 8437
6th Prize Rs.50/-
0019 0758 2936 4504 6414 7787 9044
0038 0863 2971 4629 6483 7816 9047
0133 0985 2980 4983 6498 7833 9211
0205 1241 3182 4985 6508 7841 9287
0222 1290 3312 5144 6551 7971 9459
0243 1414 3412 5215 6599 8057 9495
0287 1504 3637 5217 6695 8188 9542
0309 1520 3807 5439 6881 8242 9668
0356 1532 4010 5866 6957 8296 9818
0392 1977 4017 6080 7057 8324 9942
0478 1994 4050 6106 7131 8474
0539 2025 4299 6174 7347 8608
0574 2175 4306 6277 7589 8708
0601 2586 4404 6352 7736 8863
0637 2728 4423 6371 7756 8976

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 232738
2nd Prize Rs.7000/- 27370
3rd Prize Rs.3500/-
00488 12235 23900 36492 40950
53712 62591 92349 92556 97782
4th Prize Rs.200/-
0883 1141 1773 1949 3108 3155 3776
3802 5774 9729
5th Prize Rs.100/-
0645 0939 1687 2212 2870 3211 4619
7934 8407 9238
6th Prize Rs.50/-
0061 1430 2865 4001 5516 6963 8764
0186 1436 2993 4048 5658 7045 8887
0287 1458 2999 4184 5797 7099 8898
0310 1600 3001 4213 5816 7197 8943
0544 1685 3105 4408 5951 7201 9262
0627 1748 3157 4540 6038 7630 9263
0637 1789 3171 4580 6076 7664 9293
0689 2069 3178 4766 6089 7847 9442
0772 2072 3186 4936 6188 7872 9810
0780 2141 3307 4988 6291 7903 9818
0968 2239 3400 5199 6415 8446
0982 2271 3635 5273 6578 8505
1146 2354 3830 5326 6691 8548
1186 2468 3854 5426 6786 8683
1376 2648 3910 5507 6812 8713

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 674672
2nd Prize Rs.7000/- 45025
3rd Prize Rs.3500/-
08386 29547 32045 34452 35805
36144 58383 59328 61718 79236
4th Prize Rs.200/-
3836 4266 5508 5518 5976 6433 6537
7322 7415 8913
5th Prize Rs.100/-
0051 2406 3652 4394 4751 5276 7574
8163 8183 8438
6th Prize Rs.50/-
0076 1716 3167 4617 5974 7404 9492
0381 1782 3278 4629 6118 7453 9584
0695 1884 3296 4631 6240 7613 9704
0698 1885 3525 4723 6319 7743 9729
0751 2318 3703 4818 6356 7842 9743
0805 2638 3753 4902 6524 7912 9746
0829 2722 3925 4992 6612 8111 9892
0900 2743 3962 5151 6656 8293 9911
1057 2807 4052 5154 6880 8294 9951
1094 2835 4109 5241 7052 8403 9959
1219 2914 4125 5295 7136 8781
1297 2928 4284 5525 7171 8855
1331 2980 4366 5869 7303 9057
1523 3027 4399 5900 7339 9331
1527 3098 4502 5962 7346 9487

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 371306
2nd Prize Rs.7000/- 24115
3rd Prize Rs.3500/-
12747 15839 21514 45995 54656
81683 91900 93771 94961 98181
4th Prize Rs.200/-
0175 1882 4390 5216 5355 6300 7515
7805 8514 9692
5th Prize Rs.100/-
1322 1477 2932 2947 4231 6366 6952
7863 9225 9624
6th Prize Rs.50/-
0082 2349 3465 4468 5729 7117 8810
0306 2395 3518 4525 5747 7352 8930
0394 2439 3586 4676 6032 7436 8995
0521 2693 3597 4734 6062 7623 9036
0635 2854 3611 4798 6150 7748 9073
0792 2986 3701 4898 6253 7815 9090
1205 2992 3779 4924 6319 7896 9125
1284 3027 3840 4928 6322 7961 9282
1313 3121 3926 4980 6340 8322 9584
1512 3162 3985 4986 6523 8380 9799
1611 3178 4005 5083 6643 8383
1776 3304 4009 5234 6683 8444
1911 3411 4221 5246 6845 8464
2122 3425 4403 5639 6881 8548
2337 3458 4425 5666 7028 8690

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 549919
2nd Prize Rs.7000/- 82788
3rd Prize Rs.3500/-
08663 35301 44781 46750 78984
82006 85860 91495 97862 98427
4th Prize Rs.200/-
1260 2376 2516 4230 4239 4655 6157
7984 8398 9208
5th Prize Rs.100/-
0087 0504 1349 1523 2444 4275 5946
7277 9247 9993
6th Prize Rs.50/-
0173 2048 3521 4884 6194 7944 8897
0437 2076 3578 4919 6354 7962 9111
0887 2099 3975 4978 6538 8006 9452
0956 2222 4018 5144 6565 8237 9526
1075 2431 4083 5233 6777 8281 9560
1275 2539 4284 5241 6871 8382 9588
1355 2555 4332 5299 6927 8405 9689
1403 2572 4343 5443 7010 8447 9842
1410 2710 4525 5492 7169 8562 9911
1531 2808 4542 5493 7282 8595 9935
1620 2828 4587 5718 7296 8647
1841 2891 4694 5918 7335 8671
1919 2938 4759 5920 7399 8708
1939 2986 4770 6054 7446 8726
1958 3510 4775 6095 7713 8731

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 258593
2nd Prize Rs.7000/- 54862
3rd Prize Rs.3500/-
14426 17493 23221 25446 29140
38377 65349 70967 85522 90577
4th Prize Rs.200/-
1228 1430 2013 2854 4117 5797 7545
7935 8356 9264
5th Prize Rs.100/-
1049 1767 2342 3255 6894 7779 9200
9615 9616 9777
6th Prize Rs.50/-
0141 1560 2916 4880 6277 7517 9246
0176 1587 2936 4934 6313 7548 9272
0245 1692 3125 5144 6337 7700 9317
0382 1841 3190 5236 6353 7744 9373
0392 2143 3197 5241 6393 7764 9393
0442 2175 3434 5438 6469 8108 9553
0460 2272 3528 5444 6537 8116 9705
0635 2396 3781 5513 6588 8204 9831
0884 2516 3913 5530 6618 8260 9838
1067 2621 3998 5625 6782 8339 9955
1081 2624 4086 5829 6837 8629
1170 2683 4525 6002 6965 8656
1229 2867 4556 6021 7271 8773
1377 2884 4607 6107 7442 8881
1547 2904 4767 6123 7463 8945

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 644960
2nd Prize Rs.7000/- 32436
3rd Prize Rs.3500/-
10681 11377 56593 62053 71649
77619 78818 96011 96458 96553
4th Prize Rs.200/-
0054 1643 2573 2683 3218 3409 4560
5424 8042 9082
5th Prize Rs.100/-
0164 0908 1292 5188 6225 6751 7386
7641 9473 9692
6th Prize Rs.50/-
0223 1894 3672 5116 6381 7769 9281
0381 1954 3709 5200 6387 8026 9289
0529 1968 3773 5236 6485 8069 9318
0594 2107 3799 5536 6609 8084 9325
0708 2541 3891 5539 7093 8205 9503
0724 2632 3915 5629 7113 8225 9547
0739 2720 4616 5755 7165 8227 9605
0774 2743 4666 5973 7269 8325 9644
0909 2789 4677 6020 7274 8349 9904
1191 2803 4685 6041 7510 8595 9978
1529 3074 4688 6081 7529 8772
1600 3119 4951 6165 7702 8877
1601 3153 5002 6180 7741 8948
1669 3524 5069 6220 7742 9034
1891 3572 5072 6342 7751 9132

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 236138
2nd Prize Rs.7000/- 45235
3rd Prize Rs.3500/-
14926 19297 21797 22071 79984
81945 87892 93572 93730 99252
4th Prize Rs.200/-
0297 1064 3057 3292 3375 3796 5344
6242 6682 8540
5th Prize Rs.100/-
2004 2864 4247 4320 5142 6293 7104
7572 7717 9165
6th Prize Rs.50/-
0129 2011 2854 4374 5827 7199 8694
0137 2066 2857 4441 5894 7318 8765
0183 2125 2873 4475 5949 7661 8860
0536 2175 2958 4493 6233 7723 8875
0715 2227 3044 4817 6274 7731 8951
0859 2265 3052 4995 6277 7808 9568
0959 2275 3120 5066 6394 7945 9587
0985 2278 3141 5287 6396 8043 9810
1149 2281 3176 5407 6421 8180 9860
1160 2306 3253 5414 6513 8196 9941
1320 2346 3464 5496 6721 8214
1327 2443 3784 5674 6792 8245
1499 2504 4140 5754 6827 8523
1793 2583 4299 5759 6972 8578
1991 2777 4315 5765 6992 8632

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 672129
2nd Prize Rs.7000/- 83530
3rd Prize Rs.3500/-
15521 26621 37323 48273 59249
59622 61662 72852 83801 94706
4th Prize Rs.200/-
0648 1740 3071 3449 3702 3956 6682
6917 8832 8858
5th Prize Rs.100/-
0845 1086 1297 4088 5385 6263 6894
7237 8339 8499
6th Prize Rs.50/-
0000 1496 2684 4865 6342 7943 9268
0084 1702 3002 4907 6572 8030 9284
0095 1703 3028 4992 6628 8069 9290
0109 1992 3371 5143 6631 8190 9588
0165 2019 3504 5195 6790 8197 9596
0254 2051 3895 5196 6819 8207 9695
0261 2154 3972 5250 6954 8239 9705
0355 2180 4118 5320 7026 8659 9844
0469 2228 4158 5399 7357 8745 9881
0860 2236 4313 5480 7425 8899 9895
1224 2283 4407 5538 7457 8978
1255 2363 4523 5563 7722 9079
1288 2462 4569 5758 7765 9089
1292 2504 4750 6034 7858 9198
1440 2657 4779 6128 7911 9251

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 647937
2nd Prize Rs.7000/- 69715
3rd Prize Rs.3500/-
14649 25615 36795 47255 58266
69245 71502 82396 93269 93945
4th Prize Rs.200/-
1589 2734 3152 5769 6691 6933 7082
7401 8464 8871
5th Prize Rs.100/-
0157 0228 0289 1357 2488 4175 4455
4550 6858 7950
6th Prize Rs.50/-
0142 1054 2789 4831 6026 7647 9003
0186 1178 2835 4959 6140 7664 9060
0238 1350 2875 4996 6309 8092 9225
0316 1465 3270 5022 6491 8177 9246
0332 1829 3517 5121 6575 8320 9270
0343 1872 3522 5189 6585 8361 9328
0600 1898 3540 5238 6748 8414 9483
0631 2023 3588 5315 6967 8430 9628
0649 2141 3711 5374 7059 8433 9778
0670 2252 3809 5393 7145 8531 9934
0684 2370 4163 5589 7195 8737
0697 2391 4171 5719 7222 8878
0741 2422 4370 5781 7370 8947
0856 2598 4558 5808 7498 8962
0961 2685 4659 5825 7554 8991

# 17న అఖిలపక్ష భేటీ

≫ బదులుగా భారత్ అన్న పదాలనే అన్ని చోట్లా వినియోగించారు. దీనిపైనే ఇపుడు ఇండియాపేరును మార్చేందుకు కూఏడా ఈ సమావేశాల్లో చర్చకువస్తుందని విపక్ష నేతల అంచనాగా ఉంది. ప్రధానమంత్రి తన ప్రసంగాల్లో భారత్ అన్న పదాన్ని మాత్రమే వాడారు. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరిట విందు ఆహ్వానాలు అచ్చువేసారు. ప్రారంభ సభలో మోడీ నేమ్‌కార్డు కూడా భారత్ అనే ఉంది. ఇక వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కోసం ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మందితోకమిటీని వేసింది. లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీలు, పంచాయత్‌లకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకోసం ఈ కసరత్తు చేసినివేదిక ఇస్తుంది. కమిటీలో హోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, మాజీ ప్రతిపక్షనేత గులామ్ నబీ ఆజాద్, ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, సీనియర్ న్యాయవాది హరిష్ సాల్వే, లోక్‌సభ కార్యదర్శి జనరల్ సుభాష్ సి కశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలున్నారు. కమిటీనుంచి ఆధిర్‌రంజన చౌదరి తప్పుకున్నారు. కమిటీ అజెండా కేంద్రం చేయాల్సిన వాటికి ముగింపు ఇచ్చేదిగా ఉందని ఏంచేయాలో కూడా కమిటీకి దిశానిర్దేశంచేసారని, అందుకే తప్పుకుంటున్నట్లు ఆధిర్‌రంజన్‌చౌదరి ప్రకటించారు. ఇక కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ ప్రధాని నరేంద్రమోడీకి ప్రభుత్వ ప్రత్యేక సమావేశాల నిర్వహణపట్ల మోడీ మౌనం వహించడంపై లేఖరాసారు. ఈ ప్రత్యేకసమావేశాల్లో తొమ్మిది అంశాలను ప్రస్తావించి వీటిపై చర్చజరగాలని కోరారు. మరో విశేషం ఏమిటంటే కొత్త భవనంలో ఈప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బందికి ప్రత్యేక కొత్త డ్రెస్‌కోడ్‌ను కూడా అమలుచేస్తున్నారు. ఛాంబర్ అటెండెంట్లు, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్‌మొత్తం అందరికీ విభిన్న కొత్త యూనిఫామ్‌లు అందచేస్తారు.

# అప్రూవర్‌గా మారిన అరుణ్ పిళ్లై

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నేరగాడుగా వున్న హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారాడు. ఈ మేరకు ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులకు 164 సెక్షన్‌కింద వాంగ్మూలం ఇచ్చారు. పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఆయనను ఈడీ అధికారులు బుధవారం నాడు విచారించి కీలక సమాచారం సేకరించారు. లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు, రామచంద్ర పిళ్లై బినామీగా వున్నట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. లిక్కర్ స్కాంలో పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఈడీ అధికారులు కవితను వచారించే వీలుంది. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే వైఎస్సార్సీపీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి, అరబిందో పార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డిలు అప్రూవర్‌లుగా మారడం తెలిసిందే. వీరినుంచి కూడా ఈడీ అధికారులు కీలక సమాచారం సేకరించారు. ఇప్పుడు అప్రూవర్‌గా మారిన జా బితాలో పిళ్లై కూడా చేరిపోయాడు.

# సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ఆసక్తికర ట్వీట్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు కేసుల్లో కీలకన్యాయవాదిగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ అడ్వోకేట్ సిద్దార్ధ లూథ్రా ఎక్స్(పూర్వపు ట్వీటరు)లో ఆసక్తికర కామెంట్‌ను ట్వీట్ చేసారు.న్యాయం కనుచూపుమేరలో లేనప్పుడు కత్తి పట్టడమే పోరాటానికి సరైన విధానమని నేటి సూక్తి అంటూ లూథ్రా వ్యాఖానించారు.గురుగోవింద్ సింగ్ సూక్తులను ప్రస్తావిస్తూ ఆయన ట్వీట్ చేసారు. చంద్రబాబుపై సిఐడి అబియోగించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన ఆయన పక్షాన సిద్దార్ధ లూథ్రా వాదించారు.ఇంకా చంద్రబాబుపై పలు కేసులోపై ఆయన హైకోర్టులో వాదిస్తున్నారు.చంద్రబాబుకు రిమాండ్ విధింపులేకుండా విజయవాడ ఎసిబి కోర్టులో సిద్దార్ధ లూథ్రా సుమారు 8గంటలపాటు వాదించారు. సిఐడి చంద్రబాబుపై ఆపాదించిన ఆరోపణలకు సంబంధించి ఆయన పలు తీర్పులను ఉదాహరిస్తూ వాదించారు. చంద్రబాబు ఆరోగ్యం,వయస్సు రీత్యా గృహఖైదు అంశంపైన ఆయన కోర్టులో కీలకంగా వాధించారు,ఏసీబీ కోర్టు ఆయన వాదనలతో ఏకీభవించలేదు.ఈ నేపథ్యంలో సీనియర్ అడ్వోకేట్ సిద్దార్ధ లూథ్రా ఎక్స్‌లో చేసిన కామెంట్ ఆసక్తికరంగా మారింది.

# కడప జిల్లాలో ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లు సస్పెన్షన్

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** అవినీతి అక్రమాలకు పాల్పడిన ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లను కడప జిల్లాలో సస్పెన్షన్ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కడప గ్రామీణ సబ్‌రిజిస్ట్రార్ పరిధిలోని చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో 22ఎకరాల శోత్రియం భూములను రెవెన్యూ రికార్డుల్లో ఏ మాత్రం ఆధారాలు లేకపోయినా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెషన్ చేసినట్లుతెలుస్తోంది. ఆ సబ్‌రిజిస్ట్రార్ స్థానంలో కార్యాలయంలోనే సీనియర్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మరో అధికారికి ఇన్‌ఛార్జిబాధ్యతలను బుధ వారం అప్పగించినట్లు తెలిసింది. 20రోజుల క్రితమే ఈ సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడినా ఇద్దరు ఉన్నతాధికారులు తొక్కిపెట్టి బయటకురాకుండా చేసినట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి. మరోవైపు ప్రొద్దు టూరులో ఎపిఐఐసి భూముల రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్‌జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారంలోనే క్రిస్టియన్ సొసైటి భూములను అక్రమ రిజిస్ట్రేషన్ చేయడంతో రామలక్ష్మి అనే సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెన్షన్ చేసినట్లు తెలి సింది. ఆమెస్థానంలో వెంకటరత్నమ్మ సబ్‌రిజిస్ట్రార్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇదే కేంద్రంలో గతంలో పనిచేసి ప్రస్తుతం పక్క నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్‌నుకూడా సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

**14-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య పూర్తి; పుబ్బ తె.4.54
వర్జ్యం ఉ.10.58-12.46
దుర్ముహూర్తం ఉ.10.00-10.49
మరల మ.2.54-3.43
శుభ సమయం: లేదు
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులకు మీ వంతు సహకారం అందిస్తారు. బాకీలు తీరుస్తారు. రాజకీయ సమీకరణలు చేస్తారు.

**వృషభం:** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వ్యక్తిగత పురోభివృద్ధికి ప్రాముఖ్యమిస్తారు.

**మిథునం:** మిత్రులతో కలిసి వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారులకు ప్రతికూలం.

**కర్కాటకం:** క్రీడల పట్ల ఆసక్తి కలిగి వుంటారు. పలుకుబడిని ఉపయోగించి పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** గోప్యంగా వ్యవహరిస్తారు. కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యం ఇస్తారు.

**కన్య:** రోజువారి వాయిదాలు చెల్లించడం కష్టమవుతుంది. నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు.

**తుల:** లీజులు, లైసెన్సులను పొడిగించు కోవడానికి ప్రయత్నాలు చేస్తారు. సహోదర వర్గంతో విభేదాలు.

**వృశ్చికం:** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరు సంపాదిస్తారు. ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల్లోనివారి క్షేమ సమాచారం తెలుస్తుంది. ఉమ్మడి కొనుగోళ్లను సాగిస్తారు.

**మకరం:** విలాసవంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభం చేస్తారు.

**కుంభం:** దేవాలయం సందర్శిస్తారు. ఆదాయ,వ్యయాలు సరిసమానంగా ఉంటాయి.

**మీనం:** సాహిత్య కళా రంగాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. ఆర్థిక పురోగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

## కాకినాడ జిల్లా సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం విమర్శ



బుధవారం కాకినాడలో జరిగిన అఖిలపక్షం సమావేశం దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసే విధానం అప్రజాస్వామికంగా ఉందని రాష్ట్రంలో ప్రజా సంఘాలు ప్రజా ఆందోళనను పోలీసులతో అణిచి వేస్తున్నారని దీనిని అఖిలపక్షం ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని వివిధ రాజకీయ పార్టీల నాయకులు వక్తం చేశారు. బుధవారం ఉదయం స్థానిక బాల చెరువు రోడ్డు కాస్మో పాలిటన్ క్లబ్బులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును అదేవిధంగా ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్న వైఖరికి నిరసనగా రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం చాలా దారుణం అన్నారు. ఎవరి కళ్ళల్లో ఆనందం కోసం సిబిసిఐడి పనిచేస్తుందని వారు విమర్శించారు. ప్రజా వేదిక కూల్చడం ద్వారా కక్ష సాధింపుతో జగన్ పాలన ప్రారంభమైందని వారు విమర్శించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై నియంతలా పాలన చేస్తున్నారని వారు తెలిపారు. వైఎస్సార్సీపీ ఓడించడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చునని వారు పేర్కొన్నారు. జగన్ లాంటి నియంతకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ కేసు ఎత్తివేసే వరకూ ప్రజా ఆందోళన కొనసాగుతుందని దీనికి సహకరిస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు నవీన్, కొండబాబు అభినందనలు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం విలువలు పతనమవుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు బలమైన ప్రజా ఉద్యమం రావాల్సిన అవసరం ఉందని అందుకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. జనసేన జిల్లా అధ్యక్షులు తోట సుధీర్ మాట్లాడుతూ పరిపాలన దక్షతను చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడానికి జనసేన పార్టీ తప్పుపడుతుందని ఆయన అన్నారు. టిడిపి ఉద్యమానికి జనసేన అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ మోడీ జగన్ ఇద్దరు తోడుదొంగలుగా ప్రజాస్వామ్య మానవ హక్కుల్ని హరిస్తున్నారని ఆయన అన్నారు. ఆనాడు రాహుల్‌గాంధీ చిన్న సమావేశంలో మోడీ అన్నందుకు కోర్టులు సాకుతో పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని, ఇక్కడ జగన్ కూడా నియంతృత్వ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషు బాబ్జి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా ఉద్యమాలపై అణిచివేత ధోరణి అవలంభించారని అన్నారు. చంద్రబాబును అరెస్టుచేసే విధానం రాజ్యాంగ హక్కులకు భంగం కల్గిస్తుందని అన్నారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆర్పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట వరప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి దళిత గిరిజన బలహీన వర్గాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆయన విమర్శించారు. టిడిపి చేసే ఉద్యమాలకు ఆర్పిఐ పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నదన్నారు. జై భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఈరోజు చంద్రబాబు అరెస్టుతో న్యాయ వ్యవస్థపై కూడా నమ్మకం పోయేలా ఉందని ఆయన తెలిపారు. అన్యాయం ఎక్కువ కాలం నడవదని చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని మల్లిఖార్జునరావు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశంలోనే ప్రజాస్వామ్యం మంట కలుగుతుందని మోడీ అధికారం ఉన్నంత వరకూ ఈ రాష్ట్రంలో మానవ హక్కులు ఉండవని మోడీ జగన్ ఇద్దరు కలిసి చంద్రబాబును అరెస్టు చేశారని తెలిపారు. చివరగా ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి తోకల ప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో 93 కులాల ఐక్యవేదిక నాయకులు మాకిరెడ్డి గణేష్‌బాబు దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు వల్లంగి వేణుగోపాల్, ఆర్టిఐ జేపిసి పప్పు దుర్గా రమేష్, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కే.బోడకొండ, సిపిఎంజిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, టిడిపి నగర అధ్యక్షులు వీరు తమ్మలపల్లి రమేష్, జనసేననాయకులు సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు తాళ్లూరి రాజు, పిఎస్ నారాయణ, పప్పు ఆదినారాయణ, గదుల సాయిబాబా, ఫానేశ్వర్రావు తదితరులు ప్రసంగించారు.




# జనబాహుళ్యంలోకి అన్నమయ్య సంగీతామృతం

## 'శ్రీవేంకటేశపదములు' పుస్తకావిష్కరణలో టిటిడి చైర్మన్ భూమన

**తిరుమల, సెప్టెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని తన సంకీర్తనలద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేసిన తాళ్ళపాక అన్నమాచార్యుల సంగీతామృతాన్ని మరింతగా జనబాహుళ్యంలోకి తీసుకెళతామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. సమాజంలోని కులవివక్షతను 600 సంవత్సరాల క్రితమే వ్యతిరేకించి పోరాడిన గొప్ప సంఘసంస్కర్త ఆయన అన్నారు. సామాజిక దాష్టీకాలపై పోరాడిన వ్యక్తి, శ్రీవేంకటేశ్వరస్వామి కీర్తిని సరళమైన భాషలో ప్రజలకు అందించిన తాళ్ళపాక అన్నమాచార్యుల 600వ జయంతి ఉత్సవాలను గతంలో తాను చైర్మన్‌గా ఉన్నసమయంలో తాళ్ళపాక గ్రామంలో అద్భుతంగా జరిపించానని తెలిపారు. తిరుమల తిరుపతి ధార్మికప్రాజెక్టులు, శాంతా వసంత ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన "శ్రీవేంకటేశ పదములు"పుస్తకావిష్కరణ బుధవారం ఉదయం మహతి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ తాళ్ళపాకలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఆవిష్కరించమన్నారు. అన్నమయ్య రచించిన 32వేల సంకీర్తనల్లో 12వేలు మాత్రమే లభించాయని, వీటిని మరింత జనబాహుళ్యంలోనికి తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు రాబోయే రోజుల్లో ఈ దిశగా మరింత బాధ్యతగా పనిచేస్తుందని చైర్మన్ చెప్పారు. నిరంతరం సామాజిక, ఆధ్యాత్మిక సేవలో తలమునకలై ఉండే డాక్టర్ వరప్రసాద్ రెడ్డి అన్నమయ్య సంకీర్తనలను పరిష్కరించి పుస్తక రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్ళడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే విరాట్ పుస్తకాన్ని 25వేలు కాపీలు తెలుగులో ముద్రించి ఉచితంగా అందిస్తానని కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. అన్నమాచార్యప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు వెయ్యి సంకీర్తనలకు అర్థతాత్పర్యాలు పూర్తి చేశామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మిగిలినవి కూడా పూర్తిచేయడానికి కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి తంజావూరు లైబ్రరీలోఉన్న సంకీర్తనలను సేకరించి ప్రత్యేక బృందం ద్వారా వీటిని పరిష్కరించి పుస్తక రూపంలో తేవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాంతావసంతా ట్రస్ట్ (హైదరాబాద్) వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మవిభూషణ్ డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, గ్రంథ పరిష్కార కర్తలు వేటూరి ఆనందమూర్తి, సాయి కృష్ణయాచేంద్ర, టిటిడి ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు ఆకెళ్ల విభీషణశర్మ పాల్గొని ప్రముఖులను శాలువతో, శ్రీవారిప్రసాదాలతో సత్కరించారు.

# దక్షిణాది రాష్ట్రాల రాజ్యసభ ఎంపీల విప్‌గా మరోసారి జివిఎల్ నియామకం



**విశాఖపట్నం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** బిజెపి పార్లమెంటరీ పార్టీ రాజ్యసభలో దక్షిణాది రాష్ట్రాల విప్‌గా బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావును మరోసారి నియమించినట్లు బుధవారం బిజెపి పార్లమెంటరీ పార్టీ ప్రకటన జారి చేసింది. ఎపి, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల ఎంపీలకు ఎంపి జివిఎల్ విప్‌గా వ్యవహరిస్తారు. ఈసందర్భంగా పలువురు జివిఎల్ నరసింహారావుకి అభినందనలు తెలిపారు.

# తిరుప్పావై ప్రవచన కర్తలనుండి అంగీకారపత్రాలకు ఆహ్వానం

**తిరుమల, సెప్టెంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో డిసెంబర్ 17నుండి 2024 జనవరి 14వరకు తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు సమర్థులైన శ్రీవైష్ణవసిద్ధాంతం తెలిసిన పండితులు నుండి అంగీకారపత్రాలు టిటిడి ఆహ్వానిస్తోంది. 2023 డిసెంబర్ 17నుండి 2024 జనవరి 14వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహించాల్సి వుంటుంది. ఆసక్తి అర్హత వున్న శ్రీవైష్ణవసిద్ధాంతం పండితులు తమ దరఖాస్తులు, అంగీకారపత్రాలను టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. తమ అంగీకారపత్రాలను అక్టోబర్ 15వతేదీ సాయంత్రం 5గంటలలోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్‌దివ్య ప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి ,తిరుపతి -517502 చిరునామాకుగానీ, "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"వెబ్‌సైట్‌కు పంపాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9676120226, 897873 4947 నంబర్లకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించవచ్చు.

# చంద్రబాబు ఎప్పటికి తప్పు చేయడు

## సూపర్‌స్టార్ రజనీకాంత్



**విజయవాడ, సెప్టెంబరు13 ,ప్రభాత వార్తప్రతినిధి:** తప్పు అనే పదాన్ని చంద్రబాబు దగ్గరకు రానివ్వరని దక్షిణాది చలనచిత్రరంగం సూపర్‌స్టార్ రజనీకాంత్ వ్యాఖ్యానించారు. తన ఆప్తమిత్రుడు చంద్రబాబు ఎప్పటికి తప్పుచేయడని స్పష్టం చేసారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో విపక్షనేత చంద్రబాబు జైలు పాలయ్యారు. ఈక్రమంలో పలువురు రాష్ట్ర, అంతరరాష్ట్ర ప్రముఖులు ఆయనకు మద్దతుగా ప్రకటనలు జారీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు నారా లోకేష్‌కు రజనీకాంత్ ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. తన మిత్రుడు చంద్రబాబు గొప్ప పోరాట యోధుడని రజనీకాంత్ లోకేష్‌తో ఫోన్‌లో అన్నారు. ఆయన ఎప్పుడు దేనికి భయపడలేదు. ధైర్యం సడలకుండా ముందడుగు వేసారు. ఆయన ఇబ్బందులు పెట్టాలనుకున్న వారు వెనక్కి తగ్గారు తప్పించి ఆయన మాత్రం ఆత్మస్థయిర్యంతో రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారన్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబుకు రక్ష అన్నారు.

# చంద్రబాబును ఆధారాలు లేని కేసులో ఇరికించారు

## వైఎస్సార్సీ నేతలు, అధికారులు దమ్ముంటే స్కిల్ సెంటర్లు లేవని నిరూపించాలి: మాజీమంత్రి సోమిరెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** వైఎస్ జగన్మోహనరెడ్డి తన నాలుగున్నరేళ్ల కాలంలో చంద్రబాబుపై ఒక్క నేరాన్ని కూడా నిరూపించలేక కడుపు మంటతో రగిలిపోయాడని చివరకు ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును ఇరికించి అక్రమంగా అరెస్టు చేశారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. రాజమహేంద్రవరంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఒక్క ఆధారంకూడా లేక చివరకు కుట్రపన్ని తప్పుడు కేసు పెట్టారన్నారు. భారతదేశంలో మోడీ హయాంలో సీమెన్స్ కంపెనీ గుజరాత్‌లో మొదటగా మోడీ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అమలు చేశారని దాన్ని చూశాక ఏపిలోని విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డిజైన్ టెక్, సీమెన్స్ కంపెనీ మూడు కలిసి ట్రైపార్టీ అగ్రిమెంట్ చేసుకున్నారన్నారు. డిజైన్ టెక్ ఎండి వికాస్ కన్వేల్కర్‌ను సిఐడి పోలీసులు అరెస్టు చేసి ఈ కేసులో అక్రమంగా జైలుకు పంపారన్నారు. గొంతు వ్యాధితో బాధపడుతున్నా ఆయన నిన్న ఒక వీడియో విడుదల చేశారన్నారు. 40 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు అవసరమైన కంప్యూటర్లు, ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేశామని చెబుతూ వెండార్లు సరఫరా చేసిన మెటీరియల్స్‌కు చేసిన చెల్లింపుల వివరాలను వికాస్ కన్వేల్కర్ విడుదల చేశారని తెలిపారు. మొత్తం రూ.371.25 కోట్లలో ఖర్చులు పోగా తమకు రూ.17.85 కోట్లు అంటే 4.8 శాతంమాత్రమే లాభం వచ్చిందని కన్వేల్కర్ స్పష్టంగా వివరించారన్నారు. అయినప్పటికీ సిఐడీ పోలీసులు తనను అరెస్టు చేసి, చంద్రబాబు పేరు చెప్పాలంటూ చిత్రహింసలు పెట్టారని చెబుతూ తమ అకౌంట్లను కూడా చెక్ చేసుకోవాలని స్టేట్మెంట్ విడుదల చేశారన్నారు. సిఐడి పెట్టిన ఇబ్బందులకు కన్వేల్కర్ ఆరోగ్యం చెడిపోయిందన్నారు. గొంతులో పక్షపాతం వచ్చిందన్నారు. చివరకు హైకోర్టు చీవాట్లు పెట్టడంతో ఆయనను విడుదల చేసిన విషయం తెల్సిందేనన్నారు. చంద్రబాబుకు ఒక్కరూపాయి కూడా ముట్టలేదని ఆధారాలు ఉన్నా ప్రభుత్వం తప్పుడు కేసుపెట్టారన్నారు. రూ.371 కోట్లలో ఒక్క రూపాయి ఏదైనా కంపెనీ నుండి చంద్రబాబుకు ముట్టిందంటే మేం దేనికైనా సిద్ధం అన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉండా జగన్మోహనరెడ్డి భారతీ సిమెంట్,



సాక్షి కంపెనీల నుండి నిధులు దోచుకున్నారన్నారు. క్విడ్ ప్రోకోను ఈ దేశానికి పరిచయం చేసింది జగన్మోహనెడ్డి అని తెలిపారు. 2019లో జూన్ నుండి నవంబర్ మధ్యలో ఏమీ చేయకుండానే జగన్ స్కిల్ డెవలప్మెంట్‌లో దేశంలో దేశంలో మొదటి స్థానం సాధించామని పేపర్లలో యాడ్‌లు వేయించుకున్నారన్నారు. వికాస్ కన్వేల్కర్ మంగళవారం మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 2.13 లక్షల మందికి శిక్షణ, 75వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 350 ట్రక్కుల్లో కంప్యూటర్లు తరలించామని చెప్పారు. శిక్షణ పొందిన విద్యార్థులు, ఎక్విప్‌మెంట్ తరలించిన వాహనాల వివరాలతో సహా ఆధారాలన్నీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మాపాలనలో స్కిల్ డెవలప్మెంట్ పెట్టకపోతే ఇప్పుడున్న సెంటర్లు, వాటిలో ఉన్న ఎక్విప్‌మెంట్ నేడు విమర్శించే సుందరాంగులు, సుందరీమణులు పెట్టారా, వాళ్ల తాతలు వచ్చి పెట్టారా అని ప్రశ్నించారు. కేంద్రం ఏజన్సీ వెరిఫికేషన్‌కు వచ్చి మొత్తం పరిశీలించి సర్టిపై చేసిన తర్వాత దానికి చంద్రబాబు స్కిల్ డెవలెప్మెంట్‌కు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్ కంటే తక్కువ రేటుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టడమే చంద్రబాబు చేసిన పాపమా? అప్పటి స్కిల్ డెవలెప్మెంట్ ఎండి ఎన్ ప్రేమ్‌చంద్రారెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ అజమ్ కల్లాంలు ఈ నిధులను విడుదల చేస్తే వాళ్లను ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. సిఐడి జగన్ బూట్ల కింద నలిగిపోతోందని నిష్పక్షపాతంగా కేసులు విచారణ చేయడం లేదని ఇలాంటి వాళ్లకు పోలీస్ డ్రస్ వేసుకోవడానికి సిగ్గు లేదా అని విమర్శించారు.

# 'నియంతపాలనను తరిమికొడదాం'

## తిరుపతిలో టిడిపి రిలేనిరాహారదీక్షలు

**తిరుపతి, సెప్టెంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగన్నరేళ్ళుగా నియంతపాలన సాగుతోందని, ప్రజలు,రైతులు, సామాన్యులు అన్ని వర్గాల వాళ్ళు నిర్వీర్యమయ్యారని, నియంతపాలనలో నిజాయితీ ఉన్న టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయడం దారుణమని తెలుగుదేశం నేతలు అన్నారు. అనేక అవినీతి అక్రమ కేసుల్లో జైలుకెళ్లిన సిఎం జగన్ 16నెలలు జైల్లో ఉన్నాననే కుట్రతో, కక్షతో చంద్రబాబును జైలుకు పంపాలని అధికారులను ఆదేశించడం ఎంతవరకున్యాయం అనిప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, బాబుకు తోడుగా తామంతా ఉన్నామని తెలియజేస్తూ తిరుపతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. బుధవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పాతనగరపాలకససంస్థ కార్యాలయం వద్ద ఈ దీక్షలు చేపట్టారు. తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహాయాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, రాష్ట్రకమిటీ నాయకులు సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, మబ్బుదేవనారాయణరెడ్డి, పులిగోరుమురళి, వట్టికుంట శంకరనారాయణ, ఊకా విజయకుమార్, దంపూరి భాస్కర్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, తదితరులు నల్లదుస్తులు ధరించి భారీసంఖ్యలో రిలేనిరాహారదీక్షల్లో పాల్గొన్నారు.

# సూధాకర్‌నాయుడు, వీరన్న కుటుంబానికి టిడిపి ఎల్లవేళల అండగా ఉంటుంది: బివి



సుధాకర్‌నాయుడు భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బివి

## చంద్రబాబు అరెస్టుతో గోనెగండ్లలో ఇద్దరు టిడిపి నాయకులు గుండె పోటుతో మృతి

### వీరన్న, సుధాకర్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటు

**గోనెగండ్ల సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** టిడిపి అధినేత మాజీ సిఎం చంద్రబాబుకు ఎసిబి కోర్టులో బెయిల్ రాలేదనే బెంగంతో గుండెపోటుకు గురై మృతి చెందిన బి.అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్‌నాయుడు కుటుంబానికి ఎల్లవేళ్లల టిడిపి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. అలాగే నిన్న గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామానికి చెందిన వీరన్న మృతి చెందాడు. వీరన్న కుటుంబానికి ఎల్లవేళల టిడిపి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. అగ్రహారం గ్రామంలో సుధాకర్‌నాయుడు మృతి చెందిన వార్త తెలుసుకున్న అనంతరం బుధవారం ఉదయం అగ్రహారం గ్రామానికి చేరుకొని సుధాకర్‌నాయుడు మృతదేహంకు పార్టీ కండవా కప్పి నివాళి అర్పించారు. సుధాకర్ నాయుడు మృతి పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఆయన భార్యను,కుటుంబసభ్యులను ఓదార్చరు. అలాగే నిన్న మంగళవారం ఉదయం అలువాల గ్రామానికి వెళ్లి వీరన్న మృతదేహంకు పార్టీ కండువా కప్పి నివాళి అర్పించారు. గ్రామంలో వీరన్నమృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన భార్య పిల్లలకు బీవీ ఓదార్చరు. వారికి పార్టీ అదుకుంటుందని బీవీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ మొన్న అలువాల గ్రామంలో వీరన్న మృతి,నిన్న అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్‌నాయుడు మృతి ఇలా వెంటనే గోనెగండ్ల మండలంలోని ఇద్దరు టిడిపి నాయకులను కోలుపోవడం చాలా బాధాకరం అని ఆయన తెలిపారు. అలాగే అలువాల గ్రామంలో గత 35 ఏళ్లగా టిడిపి పార్టీలో క్రియశీలకంగా వీరన్న పనిచేస్తున్నాడని, అయితే వీరన్నకు చంద్రబాబునాయుడు అంటే అమితమైన ప్రేమ. గ్రామ టిడిపి బూత్ కన్వీనర్‌గా పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. వీరన్నకు అనుకోకుండా అనారోగ్యం చోటు చేసుకోవడంతో కుటుంబసభ్యులు బాడీ చెకప్ చేయించి ట్రీట్‌మెంట్ కోసం కర్నూలు లోని అమీలియో ఆసుపత్రిని తీసుకువెళ్లారు. అక్కడ బాడీ చెకప్ చేసి నాలుగురోజుల ఇక్కడ ఉండాలని వైద్యులు సూచించారని తెలిపారు. చంద్రబాబునాయుడిని నంద్యాలలో అరెస్టు చేయడం మరుసటి రోజు కోర్టులో హాజరు పరచడం తదితర వార్తలు తెలుసుకొని మానసికంగా కుంగిపోయడు. తన ఇష్టమైన నాయకునికి ఎంత కష్టం వచ్చిందని తన కుటుంబసభ్యుల దగ్గర వాపోయడని తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు చంద్రబాబుకు బెయిల్ రాకపోవడంతో తీవ్ర మానసిక వత్తిడికి లోనయ్యడు. దీంతో గుండెపోటు వచ్చింది. ఈకారణంగా వీరన్న మృతి చెందాడని బివి తెలిపారు. మృతునికి భార్య కర్రెక్క,ముగ్గురు కుమారులు,ఒక కుతురు ఉన్నారని వారికి అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, అలువాల సర్పంచ్ భాషా, రమేష్‌నాయుడు, హనుమంత రెడ్డి టిడిపి నాయకలు పాల్గొన్నారు.

# భక్తుల భద్రతే ధ్యేయంగా బ్రహ్మోత్సవ విధులు

## తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,సెప్టెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి మొదలు కానున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పోలీసు విధుల్లో భాగస్వాములవుతున్న అధికారులు, సిబ్బంది భక్తుల భద్రతే ధ్యేయంగా పనిచేయాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహా కిశోర్ తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు ఉదయం,రాత్రి జరిగే స్వామివారి వాహన సేవల వీక్షణకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులతో సిబ్బంది మర్యాదగా, హుందాతనంగా ప్రవర్తించాలన్నారు. భక్తుల రక్షణలో భాగంగా అన్నిశాఖల అదికారులతో సమన్వయంగా పనిచేస్తూ వెంకన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల భద్రతలో భాగంగా పార్కింగ్ ప్రాంతాలు, వసతి గృహ సముదాయాలు, తిరుమలలో క్యూలైన్లు, గ్యాలరీలు,ప్రవేశ నిష్క్రమణ గేట్లను ఆయన పర్యటించి తనిఖీలు చేశారు. 18వతేదీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సిసిటివి కమాండ్ కంట్రోల్ రూమ్‌లోకూడా విధులు నిర్వహించే సిబ్బంది 24గంటలూ జాగరూకతతో వ్యవహరించాలన్నారు.

# ఎసిబి వలలో జలకనూరు విఆర్వో

## లంచం తీసుకుంటుండగా పట్టివేత



**మిడుతూరు, సెప్టెంబరు13, ప్రభాతవార్త ;** నంద్యాల జిల్లా మిడుతూరు మండలం జలకనూరు గ్రామానికి చెందిన వెంకటరమణయ్య తన ముగ్గురు కూతుళ్ల పేరిట తన భూమిని దాన విక్రయంగా రిజిస్టర్ చేయించాడు. సదరు భూమిని తన పేరు నుంచి వారి పేర్లపై ఆన్‌లైన్‌లో మార్పు చేసి పాసు పుస్తకాలు ఇవ్వడానికిగానూ వీఆర్వో వెంకటరమణారెడ్డి ఫిర్యాదుదారుడైన వెంకటరమణయ్య అనే వ్యక్తి నుంచి రూ.10 వేలు లంచం ఆశించి ముందుగా రూ.3 వేలు తీసుకుని మిగిలిన రూ.7 వేలు లంచం మిడుతూరు గ్రామంలోని తన ప్రయివేట్ కార్యాలయంలో తీసుకుంటూ ఉండగా బుధవారంనాడు ఎసిబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు.

ఈ దాడుల్లో ఎసిబి ఇన్‌స్పెక్టర్‌లు తేజేశ్వర్‌రావు, వెంకటకృష్ణారెడ్డి, ఇంతియాజ్‌అహ్మద్, కృష్ణయ్య, వంశీనాథ్, సిబ్బంది పాల్గొన్నారని కర్నూలు ఎసిబి డీయస్పీ వెంకటాద్రికి తెలియజేశారు. ఎసిబి అధికారులు రైడ్ చేసే సమయంలో గమనించిన వీఆర్వో తన వద్ద ఉన్న డబ్బులను బయటికి విసిరేయగా, ఎసిబి అధికారులు ఆ డబ్బులను వెతికి స్వాధీనం చేసుకున్నారు.

# పోలవరం జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించిన జెన్‌కో ఎండి



**పోలవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో అనుకున్న సమయానికి జల శక్తి పనులు పూర్తి చేయాలని అధికారులను జెన్ కో ఎండీ చక్రధర్ బాబు అన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా అంగుళూరులో జరుగుతున్న జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. జలవనరుల శాఖ, మేఘా ఇంజనీరింగ్ సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న పనుల పై జెన్ కో ఎండీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం పోలవరం ప్రాజెక్టుకు చేరుకున్న చక్రధర్ బాబు స్పిల్‌వే, ఎగువ, దిగువ కాపర్ డ్యాం పనులను చూశారు. అనంతరం ఫెర్రెల్స్ తయారు చేసే ప్రాంతం తయారు చేసే విదానాన్ని గమనించారు. జల శక్తి ఎగువ ప్రాంతం,టన్నెల్ నుంచి ప్రయాణించి దిగువనున్న కోన్ డ్రాఫ్ట్ ట్యూబ్లు ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నంచి క్రేన్ బాస్కెట్ లో పోలవరం జల విద్యుత్ కేంద్రం శిఖరాగ్రానికి వెళ్లి పనులను క్షునంగా చూశారు. జెన్ కో ఎండీ మాట్లాడుతూ ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్దేశిత లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. అలాగే ఒక ప్రణాళిక ప్రకారం పనులు చేసి త్వరితగతిన ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

విద్యుత్ ప్రాజెక్టు పూర్తి అయ్యి ఉత్పాదన ప్రారంభం అయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరుతుందని, పరిశ్రమలకు,వ్యవసాయ రంగానికి అవసరమైన మేర విద్యుత్ సరఫరా చేయవచ్చని తెలిపారు. జెన్ కో హైడెల్ డైరెక్టర్ ఎం వీవీ సత్యనారాయణ, హైడల్ ప్రాజెక్టు సి ఈ ఎం సూరజ్ కుమార్ ,సి ఈ సివిల్ డి బాబురావు,ఎస్ ఈ కే నరసింహా మూర్తి, ఎంఇఐఎల్ వైస్ ప్రెసిండెంట్ రంగరాజన్, జనరల్ మేనేజర్ శంకర్,డిజి ఎం క్రాంతి,ఏ జి ఎం దిలీప్ తదితరులు ఉన్నారు.

వార్త

అతి విశాలమైన హృదయం
అతి త్వరగా ముక్కలవుతుంది.

-లాండన్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా వున్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేక పోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. మరెన్నో నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు కాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలివస్తున్నాయి. అప్పుడప్పుడు ఈ మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా, కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పట్టుబడినవాళ్లే శిక్షలు అనుభవించి తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, అటు పంజాబ్ తదితర ఉత్తరాది రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు పట్టుబడుతున్న కేసులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు అక్కడి నుండి పంజాబ్, తదితర ప్రాంతాలకు గంజాయిని తరలించే ముఠా పట్టుబడినట్లు సైబరాబాద్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. అరకులోయకు చెందిన గంజాయి వ్యాపారుల నుండి కొనుగోలు చేసి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు సరఫరా చేసే ఈ ముఠాతోపాటు ఒక తుపాకిని, పద్నాలుగు తూటాలు, రెండు మ్యాగజిన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా తనిఖీలు చేస్తూ ఆపినప్పుడు తుపాకులతో బెదిరిస్తూ పారిపోయే వారు. దాదాపు మూడు కోట్ల రూపాయల విలువైన గంజాయి ప్యాకెట్లను ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల విమానాశ్రయంలో పట్టుబడుతున్న హెరాయిన్ విలువ కోట్లల్లో ఉంటుందని అంచనా. కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం గతంలో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా. ఈ పట్టుబడుతున్నవన్నీ ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవికావు. విమానాశ్రయాల్లో కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొంటున్నారు. గంజాయి సాగు కూడా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరుగుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయిపంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూములను సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే సూత్రధారులు అదృశ్యమైపోతున్నా రు. కేవలం ఆ ప్రాంతంలో అమాయక రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యథావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు అఫ్గానిస్థాన్ నుంచి ఆఫ్రికామీదుగా భారత్‌కు చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని దాదాపు అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్, పోలీసు తదితర విభాగాల మధ్య సరైన సమ న్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూ పోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. గతంలో ఎన్నోసార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. ఇందులో కొందరి పెద్దల పేర్లు కూడా బయటకు వచ్చాయి. విచారణలు జరిపారు. కేసులు పెట్టారు. ఆ తర్వాత ఆ కేసులు ఏమైనాయి? ఎందరికి శిక్షపడింది? తదితర ప్రశ్నలకు జవాబులు దొరకవు. చాలా కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేయాల్సిన అధికార గణం ఆశించిన స్థాయిలో సమర్థవంతంగా దర్యాప్తులు చేయలేకపోతున్నారనే వాదనను తోసిపుచ్చలేం. అందుకే మత్తుపదార్థాలు అమ్ముతూ పట్టుబడి జైళ్లకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగు తున్నారు. చట్టాలన్నా, పోలీసులన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీ మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ జాడ్యం రానురాను పెరిగిపోతున్నది. మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

మతం మానవుని కోసమే కానీ,
మానవుడు మతం కోసం కాదు.



అంబేద్కర్

మనిషి మనసులో ఉత్సాహం
అణగారితే, ప్రపంచంలో దాన్ని
మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్వెల్

## ప్రజావాక్కు



### కాటేస్తున్న కాలుష్యం

దేశంలో పెరుగుతున్న కాలుష్యంతో జీవనవిధానం గతి తప్పుతోంది. భూమి, నీరు, గాలిఇలా అన్నీ కలుషితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ప్రమాదకరమని తెలిసినా ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగావాడి పడేస్తున్నారు. ఏ నగరంలో చూసినా ఏయాత్రాస్థలంలో చూసినా ప్లాస్టిక్ దుర్గంధం పెచ్చరిల్లుతోంది. దీంతో మనం తినే ఆహారం, తాగేనీరు, పీల్చేగాలి అన్నీకలుషితం అవుతున్నాయి. దీనికితోడు నగరాలలో పరిశ్రమలు విడిచి పెడుతున్న పొగ జీవరాసులకు సెగగా మారింది. ప్లాస్టిక్‌లేని రోజుల్లో మన జీవన విధానం ఎలా ఉండేది. మనకున్న ఉపకరణాలేమిటో గుర్తుకు తెచ్చుకుని ఎవరికి వారు ప్లాస్టిక్ వాడకం పట్ల తమకు తాము నిషేధం విధించుకోవాలి. మన చుట్టూవున్న పరిసరాలను కలుషితం కాకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మరమ్మతు చేపట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని మండల విద్యావనరుల కేంద్రాలు శిధిలావస్థకు చేరువలో ఉన్నాయి. ప్రతియేటా విద్యావనరుల కేంద్రాలకు నిధులు మంజూరు అయినా వాటిని మరమ్మత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిజిల్లా రేగొండ మండలంలోని మండల విద్యావనరుల కేంద్రం శిధిలావస్థకు చేరువలో ఉంది. మండల విద్యావనరుల కేంద్రం పైభాగం పెచ్చులు ఊడి పడడంతో నిత్యం వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విద్యావనరుల కేంద్రంఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యావనరుల కేంద్రాలను మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రగల్భాల మాటేమిటి?

గతంలో నాణ్యత లేని రేషన్ బియ్యం ఇచ్చేవారిని, తాము సన్నబియ్యం ఇస్తామనిచెప్పి,మరల మాట మార్చి నాణ్యత గల బియ్యం ఇస్తామనిముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇస్తున్న బియ్యం కూడా గతంలో ఇచ్చిన నాణ్యతా ప్రమాణాలతో ఉండటం, అవి పక్కదారి పడుతున్న వార్తలు నిత్యంవస్తున్నాయి. పక్కదారి పట్టడం లేదన్న అధికారులపైనా, పక్కదారి పడుతున్నందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సిపిఎస్ విధానం రద్దు చేయాలి

రెండువేల నాలుగుసెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తరువాతపెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈ విధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించేఅంశం. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కు కాదు ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### చట్టం దృష్టిలో అందరూ సమానమే!

ఇది ఖచ్చితమైన అన్యాయమైన వ్యవహారమే. ఒకవేళ ఇందులో నిజం ఉంటే ఏ పార్టీ వారు అయినా ఇలాంటి వక్రమార్గంలో పయనించడం అనేది ముమ్మాటికీ చట్టాన్ని ఉల్లంఘించడమే కిందకు వస్తుంది.ఇప్పటికైనా వారుచేసిన తప్పు సరిదిద్దుకోకపోతే ఎప్పుడైనా, ఎప్పటికైనా వారు భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఎందుకంటే చట్టందృష్టిలో అందరూసమానమే. చట్టంతో చెలగాటమనేది ప్రాణసంకటమైన విషయం. అలాంటి శక్తివంతమైన చట్టంతో ఆటలాడుకోవాలని చూస్తే మాత్రం ఎంతటి వారికైనా ఏదోఒక రోజు చుక్కెదురు తథ్యం. ఎందుకంటే కరెంటు తీగను పట్టుకుంటే ఎలా మన ప్రాణాలకు హాని కలుగుతుందో ఆవిధంగా చట్టంతో జగడాలకుపోతే మాత్రం ఏదోఒక రోజు ఎంతటి వారైనా మాడిమసికాకతప్పదు. చట్టాన్ని ధిక్కరించడం అంటే మన గొయ్యిని మనమే దోక్కోవడం వంటిది అనివారు గుర్తుంచుకోవాలి. ఏమైనాస్ఫూర్తిదాయక సేవాతత్ప రత మెండుగా ఉన్నజర్నలిస్టుల ఆస్తుల జోలికివెళ్లే హక్కు ఎవరికీ లేదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న దాదాపు 35వేల మంది పారిశుధ్య కార్మికులను లేబర్ కాంట్రాక్టు పనులను సిబ్బంది నియామకం, పనిగంటలు, ఆరోగ్య సమస్యలు,వేతనాలు,వంటి అంశాలను ప్రభుత్వం దళిత సంక్షేమశాఖ, సామాజిక కార్యకర్తలు, విద్యావంతుల చేత అధ్యయనం చేయించాలి. గ్రామాల అభివృద్ధియే దేశ అభివృద్ధి. కనుక గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ప్రజల హృదయభాష హిందీ

స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలకపాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితాలో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లాడుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మన అధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి.

డా.కమలేకర్ నాగేశ్వరరావు

ఏదేని దేశ సంస్కృతికి వాహకము ఆ దేశ భాషయే. భాష లేకుండా సంస్కృతి వెలుగులోకి రావడం అసంభవం. ఆ విధంగా భాషకు, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రాచీన భారతదేశం బహుభాషా దేశం.ఇక్కడ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో భాష మాట్లాడటం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో మాట్లాడే భాషలను ప్రాంతీయ భాషలంటారు. వీటి ద్వారా కేవలం ఆ ప్రాంతంలోనే కార్యకలాపాలు జరపవచ్చు. ఆ ప్రాంతం దాటి ఇతర ప్రాంతాల్లో వ్యవహారాలు కొనసాగించాలంటే అందరికీ అర్థమయ్యే ఒక భాష అవసరం. నాటి నుండి నేటి వరకు ఆ అవసరం తీర్చుతున్న భాష హిందీ. స్వాతంత్ర్యం కోసం ఉద్యమం ఊపందుకున్నప్పుడల్లా హిందీ ప్రగతి రథం కూడా వేగంగా ముందుకు సాగింది. హిందీ జాతీయ చైతన్యానికి చిహ్నంగా మారింది. స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకులు గత 600-700 సంవత్సరాలుగా భారతదేశ ఐక్యతకు కారణం హిందీ అని గుర్తించారు. హిందీకి జాతీయ భాష హోదా కల్పించేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన జాతీయ నాయకులలో మహాత్మాగాంధీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. హిందీని భారతదేశమంతటా వాడుక భాషగా మార్చడంలో దానిని అనుసంధాన భాషగా అభివృద్ధి చేయడంలో జాతీయ భాష హోదా కల్పించడంలో మహాత్మాగాంధీపాత్ర సాటిలేనిది. గాంధీజీ దక్షిణాఫ్రికాలో హిందీ ప్రాముఖ్యతను అంచనా వేశారు. దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ వారి వర్ణవివక్ష విధానాలకు, దురాగతాలకు నిరసనగా గాంధీజీ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు మొదలైన భాషలు మాట్లాడే పిల్లలు నెటాల్ సత్యాగ్రహ ఆశ్రమంలో నివసించారు. వివిధ భాషల పిల్లలు ఆడుకుంటూ హిందీ మాట్లాడడం గాంధీజీ గమనించారు. దీని నుండి అతను హిందీ వివిధ భాషలవారి మధ్య కమ్యూనికేషన్ భాష అని గుర్తించాడు. ఆ పిల్లలకు హిందీ ద్వారా బోధించడం ప్రారంభించాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత గాంధీజీ దేశం మొత్తం పర్యటించారు. దేశ సమైక్యతలో హిందీ ప్రాధాన్యతను గుర్తించి, దేశవ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధికి పాటుపడ్డారు. 1910లో గాంధీజీ ఇలా అన్నారు. 'భారతదేశం నిజంగా స్వతంత్ర దేశంగా మారాలంటే, ఎవరి విశ్వాసమేదైనా సరే హిందీని జాతీయ భాషగా స్వీకరించాల్సిందే'. 1916లో లక్నో కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ హిందీలో ప్రసంగిస్తూ స్పష్టంగా ఇలా ప్రకటించారు. 'స్వరాజ్య స్థాపన ఎంత ముఖ్యమో హిందీ ప్రచారం కూడా అంతే ముఖ్యం' అదే సెషన్‌లో డిసెంబరు 26న 'ఆర్యసమాజ్ పెవిలియన్'లో గాంధీజీ అధ్యక్షతన 'ఒక భాష ఒకే లిపి' అనే అంశంపై దేశం ప్రయోజనం, ఐక్యతను స్థాపించడం కోసం హిందీ భాష, దేవనాగరి ప్రచారం జరగాలని' ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమిళం మాట్లాడే శ్రీరామస్వామి అయ్యర్, శ్రీ రంగస్వామి అయ్యర్ ఈ ప్రతిపాదనకు మద్దతుదారులుగా నిలిచారు. భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష, అర్థం చేసుకునే భాష హిందీ. దేశంలోని అన్ని రాష్ట్రాలను కలిపే సమర్థత కలిగిన భాష హిందీ. హిందీ ఒక ప్రాచీన భాష, స్వాతంత్రోద్యమ కాలం కంటే ముందు నుండే దేశ ప్రజలను ఐక్యతా భావంతో నింపిన భాష హిందీ. గొప్పసాహిత్యం కలిగినటువంటి భాష. ప్రేమ్‌చంద్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేథ్ గోవింద్ దాస్, బిహార్ రాజేంద్ర సింహ, మాఖన్‌లాల్ చతుర్వేది, మహాదేవి వర్మ, సుమిత్రానందన్, పంత్ సుభద్ర కుమారి చౌహాన్ లాంటి ఎందరో గొప్ప సాహితీకారులు, కవులను కలిగినటువంటి భాష హిందీ. అలాంటి హిందీని భారత్ అధికారిక భాషగా గుర్తించడంలో బిహార్ రాజేంద్ర సింహాగారి కృషి ఎనలేనిది. వారికృషి ఫలితమే సెప్టెంబర్ 14,1949న హిందీని అధికారిక భాషగా ప్రకటించడం జరిగింది. అంతేకాదు సెప్టెంబర్ 14 బిహార్ రాజేంద్ర సింహ పుట్టినరోజు కావడం కూడా మరో విశేషం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343(1)ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22భాషల్లో





హిందీని అధికారిక భాషగా గౌరవించిన ఈరోజు హిందీభాష కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు రాజ్ భాషా కీర్తి పురస్కార్ లేదా రాజ్ భాషా గౌరవ పురస్కార్ లాంటి అవార్డులను అందచేయడం జరుగుతుంది. అంతేకాదు పాఠశాల, కళాశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఘనంగా హిందీ దివస్ వేడుకలు జరుపుకుంటారు. ఇలా సెప్టెంబర్ 14న జాతీయ దినోత్సవం జరుపుకుంటే 1975లో నాగపూర్‌లో జనవరి 10వ తేదీన జరిగిన తొలి అంతర్జాతీయ హిందీ సమావేశానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 10వ తేదీన అంతర్జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటారు. నేడు హిందీ ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారుతోంది. ఈ ప్రపంచీకరణ యుగంలో హిందీ తన ఉపయోగాన్ని నిరూపించుకోవడంలో విజయం సాధించింది. హిందీ భారతదేశ ప్రజల హృదయ భాష మాత్రమే కాదు. అది ప్రపంచంలోని ప్రతి మూలలో కూడా కనిపిస్తుంది అనటంలో సందేహం లేదు.ఒకవైపు దక్షిణాఫ్రికా, ఫిజీ, మారిషస్, గయానా, ట్రినిడాడ్, సురినామ్, వంటి దేశాల్లోనూ, మరోవైపు అమెరికా, రష్యా, జపాన్,బ్రిటన్, జర్మనీ, ఇటలీ వంటి అన్ని ప్రధాన దేశాల్లోనూ హిందీ మూలాలు నిరంతరంగా సాగుతున్నాయి. కొరియా, చైనా, పోలాండ్ మొదలైనవి ఈ ప్రపంచీకరణ యుగంలో తమ మనుగడ సాగించడానికి హిందీపై ఆధారపడవలసి వస్తుంది. దీనికి ప్రత్యేకంగా స్పష్టమైన రుజువు అవసరం లేదు. నేడు ప్రపంచంలోని నలభైకి పైగా దేశాలలో 600కుపైగా విశ్వవిద్యాలయాలు, పాఠశాలల్లో హిందీ బోధించబడుతోంది. హిందీ విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలకు కమ్యూనికేషన్ భాష మాత్రమే కాదు, ఇతర వ్యక్తులకు కూడా ఆసక్తికరమైన భాషగా మారింది. దేశంలో హిందీ సర్వవ్యాప్తి తెలిసిందే. తూర్పు, పశ్చిమ, ఉత్తర లేదా దక్షిణ భారతీయులు తమ మాతృభాష మాట్లాడతారో లేదోఅనే తేడా లేకుండా, వారందరూ హిందీ భాషలోనే సంభాషిస్తారు. 'హిందీ అబ్ దేశ్‌కో జోడ్నే వాలీ భాషా హీ నహీ, దిలోంకో జోడ్నే వాలీ భాషా హై' (హిందీ ఇప్పుడు దేశాన్ని ఏకతాటిపై కలిపే భాష మాత్రమే కాదు. ఖండాలను దాటి హృదయాలను కలిపే భాష కూడా. భారతదేశంతోపాటు ప్రపంచదేశాల్లోని ఈ భాష నేర్చుకునేందుకు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. హిందీ భాష లిపి దేవనాగరి లిపి. ఈ లిపి ప్రత్యేకత ఏమిటంటే ఏదైతే రాస్తారో, అదే చదువుతారు.అంటే ఇందులో నిశ్శబ్ద పదాలుండవు. ప్రస్తుత పరిస్థితు ల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకునేవారికి, విదేశాల్లో చదువు, ఉద్యోగానికై వెళ్లే వారికి సివిల్‌సర్వీసెస్ లాంటి ఉద్యోగాల సాధన లోనూ ఈ భాషపాత్ర అత్యంత కీలకం. మారుతున్న కాలానికి అనుగుణంగా హిందీకి ప్రాముఖ్యత పెరిగింది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా హిందీ మాట్లాడేవారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలక పాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితా లో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లా డుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మనఅధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి. ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలలోమాట్లాడబడుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 54 శాతం హిందీ మాట్లాడేవారున్నారు. ఉత్తర మధ్య భారత ప్రాంత 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు హిందీని మొదటి భాషగా ఎంపిక చేసుకున్నారు. పంజాబ్, గోవా, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోకూడా అత్యధికులు హిందీని రెండవ లేదా మూడో భాషగా ఎంచుకున్నారు.త్రిభాషా సూత్రం ప్రకారం పలు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాతృ భాషలకున్న ప్రాధాన్యత హిందీకిలేదు. బ్యాంకులో తదితర కేంద్ర పాలన సంస్థల ఉద్యోగ ఉపాధి వ్యవహారాలలో హిందీ రాజభాషగా చెలామణి అవుతుంది. దక్షిణ భారతదేశంలో 73 శాతం హిందీ భాషా ప్రచారకులు, దక్షిణ భారత హిందీ ప్రచారసభలో చురుకుగా హిందీ నేర్పుతున్నారు. ఉత్తర భారత్ నుంచి దక్షిణాది వైపు అసంఖ్యాకంగా వలస వచ్చే కార్మికుల అవసరాలకు సంభాషణ సౌకర్యాలకు హిందీ భాషనే ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా హిందీని జాతీయ అను సంధాన భాషగా చెప్పవచ్చు. భారత జాతి ఐక్యత దృష్ట్యా హిందీ భాష అవశ్యకతను గుర్తించి హిందీ భాషను మరింత సుసంపన్నం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా హిందీని పాఠశాల, కళాశాల,డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిలో ఖచ్చితంగా ఒక సబ్జెక్టుగాఉంచి భాషాభివృద్ధికి కృషిచేయాలి. ప్రభుత్వాలు భాషాబోధకులకు పదోన్నతులు కల్పించి ప్రమాణాలు పెంచే ప్రయత్నాలు చేస్తే పాఠశాల స్థాయిలోనే భాషావికాసానికి ప్రోత్సాహం కల్పించినట్లవుతుంది. ●

# చైనా వైఖరి మార్చుకోకపోతే ముప్పే!

కనుమ ఎల్లారెడ్డి

చైనా ఏం మాట్లాడుతుందో,ఎప్పుడు, ఎలా ప్రవర్తిస్తుందో అర్థం కాని విషయం. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని వితండ వాదం చేస్తోంది. ఏకంగా స్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేయడం ఆ దేశ పైత్యాన్ని చూపిస్తోంది. ఈ యేడాది ఏప్రిల్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని పదకొండు ప్రాంతాల పేర్లు మార్పు చేయాలనే చైనా చేసిన ప్రయత్నాలను భారత్ తిప్పి కొట్టింది. ఎన్నోసార్లు భారత్ ప్రాంతాలను తమవే అని చెప్పుకుంటున్న చైనాకు భారత్‌తో ఎలాగైనా ఘర్షణ పడాలనే ధోరణిలోనే ఉంది. శాంతి,సుస్థిరత అనేవి చైనా చెబుతున్నా అవి బూటకపు మాటలే. భారత్‌లోని ప్రతిదీ మాదే అనే మాట చైనా అహంకారాన్ని చూపిస్తోంది. ఒకసారి సిక్కిం మాదే, మరోసారి అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని అంటోంది. అంతెందుకు మొత్తం భారత్ అంతా మాదే అంటే మేలు కదా! చైనా నాయకులకు భారత్ అంటే ఎందుకంతా అలుసో తెలియడం లేదు. ఆసియాలోనే కాక విశ్వవ్యాప్తంగా భారత్ ప్రతిభ వెలుగుతుండటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ఇటీవలే సాంకేతిక రంగంలో కూడా భారత్ అపూర్వ విజయం సాధించడం, చంద్రయాన్ ప్రయోగం సఫలం కావడం, అగ్ర దేశాల సరసన భారత్ చేరటం చైనాకు మంట కలిగిస్తున్నట్లు ఉంది. విశ్వంలోని ప్రతి దేశం భారత్‌కు చంద్రయాన్ విజయం పట్ల అభినందనలు వెల్లువెత్తుతుంటే చైనా, ఇంకా కొన్ని దేశాలు మౌనంగా ఉండటం దేనికి సంకేతం? జి20 దేశాధినేతలు భారత్‌కు రావడం, జి-20కి భారత్ నేతృత్వం వహించడం చైనాకు సరిపోవడం లేదు.అందుకే ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కాలేదు. జి-20 భారత్‌లో జరగడం దాదాపు దేశాధినేతలు, ప్రతినిధులు హాజరు కావడం భారత్ సహనశీలతను గుర్తించి, గౌరవించడం అపూర్వం. వారికి ఎప్పుడు ఏదేశ పర్యటనలోనూ కలగని ఆనందం కీర్తి భారత్ సందర్శనం ద్వారా లభించింది. సదస్సుకు హాజరు అయిన వారిని భారత్



ప్రధాని సాదరంగా ఆహ్వానించడం భారత్‌కే చెల్లింది. ఒకదేశ కూటమిలో ఉన్నప్పుడు కచ్చితంగా ఆ దేశ అధ్యక్షుడు హాజరు కావాలి. భారత్‌ను ఎలాగైనా ఇరుకున పెట్టాలనే యోచనతోనే చైనా ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి చైనాయే మోకాలొడ్డుతుంది. ఆసియాలో మాదే అగ్రాధిపత్యం కావాలనే చైనా కాంక్ష. చైనాకు సరైన బుద్ధి, జ్ఞానం ఉంటే భారత్‌తో సరైన సంబంధాలు ఏర్పరుచుకునేది. జి-20 సదస్సుకు ముఖం చూపలేక జిన్‌పింగ్ మొహం చాటేశారు అనేది సత్యం లేకపోతే అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం మావే అనే ధైర్యం చైనాకు ఎక్కడ నుంచి వచ్చింది. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం ఎప్పటి నుంచో భారత్‌లో అంతర్భాగాలు. అక్కడ భారత్ పరిపాలన ఉంది. రాష్ట్ర గవర్నర్లు ఉన్నారు. ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్నాయి.పరిపాలనసవ్యంగా సాగుతున్న దశలో చైనా, అరుణాచల్‌ప్రదేశ్ మాదే అనడంఎంత దుర్మార్గం. సిక్కిం విషయంలో అలాగే అంటున్నప్పుడు భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. దానితో సిక్కిం విషయంలో చైనా వెనక్కి తగ్గింది. ఇప్పుడు మళ్లీ అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని కొత్తపల్లవి ఎత్తుకుంది. ఇది చైనాకు మామూలే అని భారత విదేశీ మంత్రిత్వశాఖ వెల్లడించింది.వీటిపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపితే మాత్రమే చైనా వెనుక్కు తగ్గుతుంది. ఒప్పందాలు చేసుకోవడం, నాయకులతో కరచాలనం చేసుకోవడం,ఒప్పందాలు విస్మరించడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికి పంచశీల ఒప్పందంపై చైనా ఉల్లంఘించిన భారత్‌ను నివ్వెరపరచింది. 1954లో చేసుకున్న ఒప్పందం నీరుగార్చింది. పంచశీల ఒప్పందం ఓచరిత్రత్మక ఒప్పందం అని 'హిందీ,చీని బాయి బాయి' అనే నినాదం ఉభయ దేశాలలోనే కాక ఆఫ్రికా, ఆసియా అంతా మార్మోగింది. అయితే పంచశీల ఒప్పందానికి 1962లో తీరని విఘాతం ఏర్పడింది. అప్పుడు చైనా అధ్యక్షుడుగా ఉన్న మావో సెటుంగ్ నాయకత్వంలో భారత్‌పై సైనికదాడి చేసింది. ఇలా చైనా దాడిచేయడం విశ్వాన్నే నివ్వెరపరచింది. ఏదిఏమైనా చైనా తన వైఖరి మార్చుకోక తప్పదు. సరైన నిర్ణయాలు తీసుకుంటే చైనాను అన్ని దేశాలు గౌరవిస్తాయి. ●

# విపత్తుల నిర్వహణ జాతీయ భావన

డా.ముట్నూరు ఉపేంద్ర శర్మ

ప్రపంచంలోనే పెద్ద లిఖిత రాజ్యాంగం మనది. ఇది భారత్ మౌలిక వ్యవస్థ స్వరూపాన్ని ఆవిష్కరించింది. కొన్ని విలువల పునాదుల మీద అది నిర్మితమైంది. ప్రతి భారత పౌరునికి సమధర్మాన్ని, సమన్యాయాన్ని అందించేలా రాజ్యాంగ రూపకర్తలు శ్రద్ధ తీసుకున్నారు. ఈ రోజు ఆలోచనలకు అనుగుణంగానే పౌరులకు ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో చేర్చారు. పౌరులకు కల్పించిన ఈ రోజు ప్రాథమిక హక్కులను తిరస్కరించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని రాజ్యాంగం విస్పష్టంగా చెప్పింది. ఈ హక్కులు, బాధ్యతల నిర్వహణ సమతూకంగా ఉండాలి. మహాత్మాగాంధీజీ అన్నట్టు హక్కు అంటేనే బాధ్యత. అందులో భాగమే ఈ జాతీయ విపత్తుల నిర్వహణ. ఈ మధ్యకాలంలో మనం చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనం, అడవుల కార్చిచ్చు ఇటువంటి విపత్తులను ఎదుర్కోవడానికి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయి. వారికి తోడుగా స్వచ్ఛందంగా ప్రజల సహకారం కూడా ఉంటే అనతికాలంలో ఉపశమనం పొందవచ్చు. ఈ విపత్తులు ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల వస్తున్నాయి. మొన్న ఒడిశాలో బాలాసోర్ వద్ద జరిగిన మక్కోణపు రైలు ప్రమాదం మానవ తప్పిదం వల్ల జరిగిన విపత్తు. ఇది చాలా దురదృష్టం. విపత్తు వల్ల ప్రధానంగా ఒకదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది. అయితే ఒక సమగ్ర విపత్తు నిర్వహణ ద్వారా మాత్రమే వీటిని ఎదుర్కోవచ్చును. సాధారణంగా ఈ నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి. ఒకటి విపత్తు పూర్వ నిర్వహణ, విపత్తు స్పందన, విపత్తు తర్వాత నిర్వహణ, పూర్వ నిర్వహణలో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని గుర్తించి, నిర్మూలన చర్యలను చేపట్టాలి. భవిష్యత్తులో అటువంటి సమస్య తలెత్తకుండా ఆలోచన చేయాలి. దీనివల్ల నష్టాన్ని నివారించవచ్చు. అంటే వర్షాకాలం వచ్చే ముందు పూడికలు తీయించడం కొండ చరియలు విరిగిపడకుండా మొక్కలు నాటడం వంటివి చేయాలి. ఇక విపత్తు సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటిని విపత్తు స్పందన అంటారు. ఈ సమయంలో



నష్టాన్ని నివారించడానికి ఎమర్జెన్సీ రెస్పాండ్ సిస్టం ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికి హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ. సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే సేవలన్నీ ఈ ఆర్ఎస్‌లో భాగమవుతాయి. విపత్తు అనంతర నిర్వహణ అంటే ఆపద సంభవించిన తర్వాత నిర్వహించే చర్యలన్నింటిని కలిపి విపత్తు అనంతర నిర్వహణ చర్య అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, కమ్యూనికేషన్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన ఆరోగ్య సేవలు, తాగునీరు లాంటివి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్యాంశాలు. ఆపద రకం తీవ్రతను బట్టి ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలుపాటు కొనసాగుతాయి. 2005కి ముందు మనదేశంలో విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీ లేదు. 1994లో జపాన్‌లోని ఏకోహమో నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా విపత్తు సంసిద్ధతను చర్చించారు. ఇదే సదస్సులో 1991-2000 దశకాన్ని ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచరల్ డిజస్టర్ రెడక్షన్‌గా గుర్తించారు. ఈ స్ఫూర్తితో భారత్ ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబరు 23న భారత ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ చట్టం తీసుకొచ్చింది. తరువాత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం. విపత్తు నిర్వహణకు సంబంధం ఉన్న అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు పర్చడం. జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలు రూపొందించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు ఇవ్వడం, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం వారిని భాగస్వామ్యం చేయడం. పాఠశాల, కళాశాల,స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులతో కలిసి విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం చేయాలి. విపత్తులు లేదా ఆపదలు సంభవించినప్పుడు ప్రజలంతా ఏకమై కుల,మత, వర్ణ విబేధాలు లేకుండా సవయే పరమావధి అనే ఆలోచనలతో ప్రభుత్వానికి సహకారం అందిస్తూ ముందుకుపోవాలి. జాతీయ దేశభక్తి భావనతో విపత్తుల నుండి బయటపడాలి. ●

# మీడియా ట్రయల్స్ వల్ల గోప్యతకు భంగం

## మీడియా బ్రీఫింగ్‌పై హోంశాఖ గైడ్‌లైన్స్ రూపొందించాలి

### చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ ఆదేశాలు




**న్యూఢిల్లీ,సెప్టెంబరు 13:** కేసులలో మీడియా విచారణలకు సంబంధించి సుప్రీంకోర్టు తీవ్రంగాపరిగణించింది. దీనివల్లపక్షపాత రిపోర్టింగ్ వెలువడుతున్నదని, ఫలితంగా అటు బాధితుడు ఇటు నిందితుల గోప్యతకు భంగం వాటిల్లుతున్నదని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఇందుకోసం హోం మంత్రిత్వశాఖ సరైన మార్గదర్శకాలు రూపొందించాలని, పోలీసులు మీడియా సమావేశాలు ఏసందర్భంలో చేయాలన్న అంశంపైస్పష్టమైన మార్గదర్శకాలుండాలని, ప్రత్యేకించి క్రిమినల్‌కేసుల్లో వ్యవహారశైలిపై స్పష్టత ఉండాలని సుప్రీం వివరించింది.

హోంశాఖ మూడునెలల్లోనే సమగ్ర నివేదికను రూపొందించాలని, ప్రతిరాష్ట్ర డిజిపిలు, జాతీయ మానవహక్కుల కమిషన్‌లు వారి అభిప్రాయాలను హోంశాఖకు నెలరోజుల్లోపు అందచేయాలని, ఈలోగా తదుపరి విచారణ జనవరిలో ఉంటుందని చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్‌తో కూడిన బెంచ్ ఆదేశాలుజారీ చేసింది. పోలీస్ సిబ్బందికి తగు అవగాహణ కూడా కల్పించాలని బెంచ్‌సూచించింది. న్యాయ వ్యవస్థలో విచారణలో ఉన్న కేసులకు మీడియా విచారణలు ప్రభావితం చేస్తాయని కేసు వివరాలను ఏ సమయంలో వెల్లడించాలన్నది కూడా ముందు పోలీస్‌శాఖ నిర్ణయించుకోవాలని బెంచ్ సూచించింది. ఇలాంటి సందర్భాల్లో అటు బాధితుడు, ఇటు నిందితుడి గోప్యతను కూడా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేసు రుజువయ్యేంతవరకూ నిందితుడిని దోషిగా చూడలేమని అలాంటప్పుడే మీడియా ట్రయల్స్ తీరని చిక్కులు తెచ్చిపెడతాయన్నారు. ప్రాథమిక హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ ఉందని న్యాయవిచారణ చేయాల్సిన కేసుల్లో మీడియా విచారణలు అనర్థం కలిగిస్తాయని న్యాయ మూర్తులు అభి ప్రాయపడ్డారు. 2017లో దాకల యిన పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీంకోర్టు ప్రభుత్వం ఇందుకు సంబంధించి పోలీసులకు కచ్చితమైన నిబంధనలు రూపొందించి అందచేయాలన్నారు. అటు నిందితుడు, ఇటు బాధితుడు ఇద్దరికీ అన్యాయం జరగకుండా ఈ మీడియాట్రయల్స్‌పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సుప్రీం బెంచ్ సూచించింది. ముసాయిదా నివేదిక అందించేందుకు కోర్టు ఆరువారాల గడువు ఇచ్చింది. నిందితుడిపై విచారణ నిష్పక్షపాతంగాను, విచారణ స్వేచ్ఛగాను సాగేదిగా ఉండాలని, ప్రతి స్థాయిలోను ప్రతి నిందితుడు కూడా అమాయకుడుగానే చెప్పుకుంటారని, అయితే మీడియా రిపోర్టింగ్‌వల్ల కొన్ని సందర్భాల్లో నిందితుడు సరైనవాడు కాదన్న భావన కలిగే ప్రమాదం ఉందన్నారు. గత మార్చిలోనే ప్రధాన న్యాయమూర్తి జర్నలిస్టులు రిపోర్టింగ్‌లో ఖచ్చితత్వం, నిష్పాక్షికతను పాటించాలని, బాధ్యతా యుతమైన రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఎంపికచేసిన కొన్ని ప్రసంగాలు, తీర్పులను ఉటంకిస్తే కేసులో కక్షిదారులకు విఘాతం కలుగుతుందన్నారు. జడ్జిల నిర్ణయాలు కొన్ని సందర్భాల్లో సంక్లిష్టంగాను, సూక్ష్మస్థాయిలో ఉంటాయని, ఎంపికచేసిన కొటేషన్లను వెలికి తీయడం వల్ల న్యాయమూర్తి ఇచ్చే తీర్పుపై ప్రభావం కలిగిస్తుందని అన్నారు. కోర్టులు విచారణచేసి నిర్ణయించేలోపే మీడియా విచారణలు ఒక వ్యక్తిని దోషిగా మార్చే ప్రమాదం ఉందని చీఫ్‌జస్టిస్ అన్నారు.

ప్రతి వ్యక్తి లేదా నిందితుడికి ఖచ్చితమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు కోరే ప్రాథమిక హక్కు ఉందని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తరపున కేసు విచారణలో పాల్గొన్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు రూపొందిస్తుందని, పోలీసులు మీడియాకు వివరాలిచ్చే సమయంలో కచ్చితత్వం ఉండేటట్లు ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు.

ఈ మీడియా విచారణలవల్ల బాధితుడు లేదా ఫిర్యాది దారుడి గోప్యతకు భంగం కలిగిస్తాయని బెంచ్ వ్యాఖ్యలు చేసింది. ఒకవేళ బాధితులు మైనర్ అయినా నిందితులు మైనర్ అయినా మరింత ఆందోళన కలిగించే వాతావరణం అలుముకుంటుందన్నారు. కేసు విచారణపూర్తి అయి తీర్పువెలువరించేంత వరకూ నిందితుడికి ఉన్న హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.



# ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తారా?

## మమతా బెనర్జీకి శ్రీలంక అధ్యక్షుడి ఆసక్తికర ప్రశ్న

**దుబాయి, సెప్టెంబరు 13:** విదేశీ పర్య టనలో ఉన్న బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకరినొకరు పలకరించుకుని పలు అంశాలపై కొద్దినిమిషాలపాటు చర్చలుజరిపారు. ఈసందర్భంగానే విక్రమ్‌సింఘే మమతా బెనర్జీని ఆసక్తికరమైన ప్రశ్న వేసారు. ప్రతిపక్ష కూటమి ఇండియాకు మీరు నాయకత్వం వహిస్తారా అని ప్రశ్నించడంతో మమతా కూడా ఎక్కడా తొణక్కుండా సమాధానం ఇచ్చారు. ఈ అంశం ప్రజలపై ఆధారపడి ఉంటుందని బెనర్జీ స్పందించారు. ప్రతిపక్షం కూడా ఇపుడు అధికారంలోకి వచ్చే సామర్థ్యంతో ఉందని ఆమె వెల్లడించారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ 12 రోజులపాటు దుబాయి, స్పెయిన్ దేశాల్లో పర్యటనకు బయలుదేరారు. మ్యాడ్రిడ్‌కు వెళుతుండగానే ఆమె ఈలోపు దుబాయిలో ఆగారు. దుబాయి ఎయిర్‌పోర్టులోనే ఆమె శ్రీలంక అధ్యక్షుడిని కలిసారు. నవంబరులో కోల్‌కత్తాలోజరిగే ఇన్వెస్టర్ల బిజినెస్ సదస్సుకు రావాలని ఆహ్వానించారు. ఈసందర్భంగానే మమతా విక్రమ్‌సింఘేకు తాను సొంతంగా వేసిన పెయింటింగ్స్‌ను బహూకరించారు. నన్ను చూడగానే ఆయన దగ్గరికి వచ్చి సాదరంగా పలకరించారని మమతా గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడువిక్రమ్‌సింగే కూడా మమతా బెనర్జీని శ్రీలంకకు రావాలని ఆహ్వానించారు.



# భూమిని పోలిన మరో గ్రహంపై జీవం ఉనికి

## కీలక ఆధారం గుర్తించామన్న నాసా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** అంతరిక్షంలో భూమిని పోలిన గ్రహాలను, వాటిపై జీవం ఉనికికి సంబంధించిన పరిశోధనలు కీలకమైన విషయాన్ని గుర్తించినట్లు నాసా తాజాగా ప్రకటించింది. మన సౌర కుటుంబానికి ఆవల సుదూరంలో భూమిని పోలిన గ్రహాన్ని గుర్తించామని, దానిపై సముద్రం ఆనవాళ్లు కనిపించాయని చెప్పింది. భూమితో పోలిస్తే ఈ గ్రహం దాదాపు 8.6 రెట్లు పెద్దగా ఉంటుందని తెలిపింది. ఈ కొత్త గ్రహాన్ని నాసా శాస్త్రవేత్తలు కె2,18బిగా వ్యవహరిస్తున్నారు. ఇది భూమికి దాదాపు 120 కాంతి సంవత్సరాల దూరంలో, కె2, 18 అనే శీతల మరుగుజ్జు నక్షత్రం కక్ష్యలో తిరుగుతోందని వివరించారు. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ సాయంతోనే కె2, 18 బి గ్రహాన్ని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ గ్రహంపై మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికిని గుర్తించినట్లు వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలు, మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికి ఆధారంగా ఈ గ్రహం ఉపరితలం కింద మహా సముద్రం ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు, జీవం ఉన్న చోట మాత్రమే ఉత్పన్నమయ్యే డిమెథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లను కూడా ఈ గ్రహంపై గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య!

**జైపూర్, సెప్టెంబరు 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలకు తెరపడడంలేదు. తాజాగా మరో విద్యార్థిని ఉసురు తీసుకుంది. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 25కు పెరిగింది. నీట్ కోసం శిక్షణ తీసుకుంటున్న 16 ఏళ్ల బాలిక తాజాగా ఉరివేసుకుంది. రాంచీకి చెందిన బాధిత విద్యార్థిని నగరంలోని బ్లేజ్ హాస్టల్‌లో ఉంటూ నీట్‌కు శిక్షణ పొందుతోంది. రాజస్థాన్ పోలీసులు చెబుతున్న దానిని బట్టి 2022లో 15 మంది, 2019లో 18 మంది, 2018లో 20 మంది, 2017లో ఏడుగురు, 2016లో 17 మంది, 2015లో 18 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే కరోనా కారణంగా కోచింగ్ సెంటర్లు మూతపడడంతో 2020, 21, ఒక్క విద్యార్థి కూడా ఆత్మహత్య చేసుకోలేదు. జెఇఇ, నీట్‌కు శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఒత్తిడి కారణంగానే ప్రాణాలు తీసుకుంటున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో హాస్టల్ రూములు, విద్యార్థులు ఉండే పేయింగ్ గెస్ట్ నివాసాల్లో సీలింగ్ ఫ్యాన్లను తొలగించాలని ఆదేశించారు. ఆత్మహత్యల నివారణకు విద్యార్థులకు మానసిక ఆలంబన, భద్రత కల్పించాలని కూడా కోటా జిల్లా కలెక్టర్‌ఓం ప్రకాశ్ బంకర్ ఆదేశించారు. కోటాలో విద్యార్థుల మరణాలు ఆపేందుకు ప్రతిపాదనలు సూచించాలని రాజస్థాన్ హైకోర్టు ప్రభుత్వాన్ని కోరింది. విద్యార్థుల మానసిక కౌన్సిలింగ్‌పై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను కోర్టు నొక్కి చెప్పింది. కోచింగ్ సెంటర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రాజస్థాన్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ బిల్లు 2023ని ప్రవేశపెట్టడాన్ని పరిశీలిస్తోంది.

# జి20 సెక్రటేరియట్‌కు ప్రధాని ఆకస్మిక పర్యటన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రధాని నరేంద్రమోడీ సుష్మాస్వరాజ్ భవన్‌లోని జి20 సెక్రటేరియట్‌లో ఆకస్మికంగా పర్యటించారు. ఆయనతో పాటు విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ కూడా పాల్గొన్నారు. భారత్ నేతృత్వంలో జి20 సదస్సు విజయవంతంగా ముగిసింది. అందుకు జి20 సెక్రటేరియట్‌లో ఉన్న విదేశాంగ మంత్రిత్వశాఖలోని అధికారుల కృషి ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ సెక్రటేరియట్‌ను సందర్శించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులను పలకరించారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు శ్రమించిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జి20 సదస్సుకు సంబంధించి తమ అనుభవాలను కూడా పంచుకున్నారు. అంతేకాకుండా అన్ని స్థాయిల్లోని సిబ్బందితో మోడీ సంభాషించారు. ఇదిలా ఉండగా జి20 సదస్సును విజయవంతం చేసేందుకు విదేశీ మంత్రిత్వశాఖ నుంచి 114 మంది అధికారులను ఇందులో చేర్చారు. ఈ బృందానికి షెర్పా అమితాబ్ కాంత్, ప్రధాన సమన్వయకర్త హర్ష్ ష్రింగ్లా మార్గదర్శకత్వం వహించారు. దాదాపు 200 గంటలపాటు నిరంతర చర్చలు, 300 ద్వైపాక్షిక సమావేశాలను దౌత్యవేత్తల బృందం నిర్వహించింది.

# మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ

## రూ.7210 కోట్లతో ఇ కోర్టు ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్రసదస్సును విజయవంతంచేసినందుకుగాను యావత్‌దేశప్రజలతరపునప్రధానమంత్రి నరేంద్రమోడీకి అభినందనలు తెలుపుతూ చేసిన తీర్మానానికి బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రూ.7210 కోట్లతో ఈ-కోర్టుప్రాజెక్టు-3, కొత్తగా 75 లక్షల ఉచిత గ్యాస్ సిలిండరక్ల పంపిణీ వంటి పలు నిర్ణయాలను కేబినెట్ ఆమోదించింది. కేంద్ర సమాచార మంత్రి అనురాగ్ ఠాకూర్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలిపారు. 7210 కోట్లతో ఈకోర్ట్స్ మిషన్ మోడ్ ప్రాజెక్టుమూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవ్యవస్థలో మరింత పారదర్శకత, కాగిత రహిత కార్యకలాపాలకోసం రూపొందించిన ఈకోర్టులను వచ్చే నాలుగేళ్లలో అమలుచేస్తామని పేర్కొంది. ఈ ఫైలింగ్, ఈపేమెంట్ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉండే కోర్టు కాంప్లెక్స్‌ల్లో 4400 ఈ సర్వీసు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వీటితోపాటు 1650 కోట్లరూపాయలతో మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఉజ్వల యోజనకు అదనంగా మూడేళ్లలో వీటిని పంపిణీచేస్తామని తెలిపింది,. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవార ంజరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది, జి20లో ఆఫ్రికన్ యూనియన్ చేరిక, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయెన్స్ ఏర్పాటు వంటి ప్రధానిమోడీప్రతిపాదించిన అంశాలపై ఏకాభిప్రాయం తీసుకురావడం దేశం మొత్తానికి ఎంతో గర్వకారణమని కేబినెట్‌ప్రశంసించింది. ఇలా జి20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించినందుకుగాను ప్రధానిని కేబినెట్ సభ్యులు మొత్తంగా అభినందనలతో ముంచెత్తారు. కాగా ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ప్రతిపాదించగా కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే సైప్రస్ కేంద్రంగా ఉన్న ఔషధ ఉత్పత్తి కంపెనీ బెరహ్యాండా భారత్‌కు చెందిన సువెన్ ఫార్మాలో 9589 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ముందుకురావడంతో కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.



# ఆజమ్‌ఖాన్ ఆస్తులపై ఐటి దాడులు

**నోయిడా, సెప్టెంబరు 13:** సమాజ్‌వాదిపార్టీ నాయకులు మాజీ ఎంపి ఆజమ్‌ఖాన్‌కు సంబంధించిన 30 స్థిరాస్థులపై ఆదాయపు పన్నుశాఖ బుధవారం దాడులునిర్వహించింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ప్రాంతాల్లో ఈ 30 ఆస్తులున్నట్లు ఐటిశాఖ గుర్తించింది. ఈ దాడులన్నీ కూడా ప్రత్యేకించి అజమ్‌ఖాన్ స్థాపించిన ఆల్‌జవహార్ ట్రస్టుకు సంబంధించినవే ఉన్నాయి. పాత లక్నో ప్రాంతంలోని విభిన్న ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటిశాఖ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. మీరట్, రామ్‌పూర్, లక్నో, సహరాన్‌పూర్, ఘజియా బాద్ లలో ఈ దాడులు నిర్వహించారు.



ప్రత్యేకించి పన్ను ఎగవేతలకు సంబంధించి మాత్రమే ఈ ఆదాయపు పన్నుశాఖ ఈ సోదాలుచేపట్టింది. వీటితోపాటే పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లోకూడా ఆజమ్‌ఖాన్‌కు ఉన్న ఆస్తులపైనా సోదాలు నిర్వహించింది. ఖాన్ కుటుంబం నిర్వహిస్తున్న కొన్ని ట్రస్టులపైనే ఐటిశాఖ దృష్టిపెట్టింది. రామ్‌పూర్‌సదర్ నియోజకవర్గం నుంచి ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర అసెంబ్లీ సెక్రటేరియట్ అంతకుముందు ఖాన్‌పై అనర్హత వేటు వేసింది. విద్వేషప్రసంగాల కేసుకు సంబంధించి ఆజమ్‌ఖాన్‌కు మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఆయనపై అనర్హత వేటు వేసింది. రామ్‌పూర్‌లో నియమించిన అధికారులపై తీవ్రస్థాయి ఆరోపణలుచేయడంతో 2019 ఏప్రిల్‌లో ఆయనపై కేసులునమోదుచేసారు. ప్రధానిమోడీ, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్‌లపై ఎన్నికల సమయంలో విద్వేష ప్రసంగాలుచేసారు. 2019 ఎన్నికల్లో ఉద్రేకభరిత ప్రసంగాలు చేసినందుకు ఆయనపూఐ కేసులునమోదయ్యాయి. మిలక్ కోటావాలి ప్రాంతంలో చేసిన ప్రసంగాలపై కేసులు నమోదుచేసారు. అలాగే 2022 మేనెలలో అలహాబాద్‌హైకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసింది. వక్ఫ్‌బోర్డు భూములను అక్రమంగా పొందారన్న అభియోగాలపైనే ఆయనకు బెయిల్ ఇచ్చింది. 1980 అసెంబ్లీఎన్నికల్లో జనతాపార్టీ ఎస్ టికెట్‌పై రామ్‌పూర్ స్థానం నుంచి ఎన్నికై తన రాజకీయ కెరీర్‌నుప్రారంభించారు. అఃలేష్ యాదవ్, ములాయం సింగ్‌కేబినెట్‌లలో మంత్రిగా పనిచేసారు.



# పార్లమెంటు సిబ్బందికి డ్రెస్ కోడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** లోక్‌సభ, రాజ్యసభ సిబ్బంది ఇకపై కొత్త యూనిఫాంలో కనిపించబోతున్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సిబ్బంది కొత్త డ్రెస్‌కోడ్‌తో దర్శనమివ్వబోతున్నారు. చాంబర్ అటెండెంట్స్, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్ సహా అందరూ సరికొత్త యూనిఫాం ధరించనున్నారు. సిబ్బంది దర్శించే యూనిఫాంకు 'ఇండియన్' టచ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఇది కాషాయీకరణలో భాగమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బంది ధరించే నెహ్రూ జాకెట్, ఖాకీ ప్యాంట్లను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) రూపొందించింది. ఉద్యోగులు బంద్‌గాల సూట్‌కు బదులుగా ఎరుపు, నీలం రంగు కలగలిసిన మెజెంటా లేదంటే ముదురు గులాజీ రంగు నెహ్రూ జాకెట్ ధరిస్తారు. వారి చొక్కాలపై కమలం పువ్వును డిజైన్ చేశారు. ఇప్పుడిదే విమర్శలకు కారణమైంది. రెండు సభల్లోని మార్షల్స్ దుస్తులు కూడా మారాయి. వారు ఇకపై మణిపురి తలపాగాలను ధరిస్తారు. పార్లమెంట్ భవనంలోని సెక్యూరిటీ సిబ్బంది సఫారీ సూట్‌కు బదులుగా మిలటరీ దుస్తులను తలపించేలా కామోఫ్లేగ్ డ్రెస్ ధరిస్తారు. కాగా ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల ఎజెండా మాత్రం ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ సమావేశాల్లోనే దేశం పేరును భారత్‌గా మార్చే ప్రతిపాదన తీసుకొస్తారని సమాచారం.

# మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్

**చెన్నై, సెప్టెంబరు 13:** తమిళనాడులో మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న పథకాలకు తోడు మహిళలకు ఊరటనిచ్చే మరో కీలక పథకాన్ని ప్రారంభించేందుకు స్టాలిన్ ప్రభుత్వం సిద్ధమైంది. డిఎంకె సిద్ధాంతమైన సామాజిక న్యాయాన్ని చేతల్లో అమలు చేస్తూ ఇంటికి దీపమైన మహిళలకు కనీస ఆదాయాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించబోతోంది. అదీ పార్టీ వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి అయిన సెప్టెంబరు 15న ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి డిఎంకె వ్యవస్థాపకుడు సిఎన్ అన్నాదురై జయంతి రోజై సెప్టెంబరు 15న సిఎం ఎంకె స్టాలిన్ కలైంజర్ మగళిర్ ఉరిమై తొగై (మహిళల ప్రాథమిక ఆదాయం) పేరుతో ఓ పథకాన్ని ప్రారంభించబోతున్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అర్హులైన 1.06 కోట్ల మంది మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు లభించబోతున్నాయి. స్టయిఫండ్ రూపంలో చెల్లించేందుకు స్టాలిన్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ పథకం పేదరికాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని పెంచడానికి ఓ సాధనం అవుతుందని భావిస్తున్నారు. కాంచీపురంలో జరిగిన ఈ ప్రయోగం డిఎంకెకు ఉన్న చారిత్రక నిబద్ధతను చెప్పడానికి ఓ సందర్భమన్నారు.

# వియత్నాం అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం - 54 మంది సజీవ దహనం



**హనోయ్, సెప్టెంబరు 13:** వియత్నాంలో ఓ అపార్ట్‌మెంట్ భవనంలో అర్ధరాత్రి వేళ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి 50 మందికిపైగా సజీవదహనమయ్యారు. డజన్లకొద్దీ గాయపడ్డారు. అత్యంత భయంకరమైన ఈ దుర్ఘటన వియత్నాం రాజధాని హనోయిలో చోటుచేసుకుంది. మంటల్లో కాలిపోతున్న బాధితుల ఆర్తనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం అట్టుడికిపోయింది. అర్ధరాత్రి వేళ కొంతమంది నిద్రలో ఉండగా మరి కొందరు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే తొమ్మిదంతస్తుల భవనం మంటల్లో కాలిపోయింది. పదంతస్తుల భవనం పార్కింగ్ ఫ్లోర్‌లో మొదట మంటలు చెలరేగాయి. అక్కడ నుంచి పై నున్న 9 అంతస్తులకు ఇవి వ్యాపించాయి. రాత్రి సమయం కావడంతో ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉన్నారు. ఆ భవనంలో మొత్తం 45 కుటుంబాలకు చెందిన 150 మంది వరకు నివాసం ఉంటున్నారు. ఇరుకైన ప్రదేశంలో భవనం ఉండటం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మంటల్లో చిక్కుకున్న చాలా మంది బయటపడలేక సజీవదహనమయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించగా ఇప్పటివరకు 54 మంది చనిపోయినట్లు అధికారిక న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. వీరిలో కనీసం ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలిపాయి. ప్రమాదం రాత్రి సమయంలో జరగడం వల్ల ప్రాణనష్టం అధికంగా ఉంది. కాగా ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. తొలుత పార్కింగ్ ఫ్లోర్‌లో మంటలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బాధితుల హాహాకారాలతో ఆ ప్రాంతం భీతావహంగా మారింది. మొత్తం 74 మందిని రిస్క్యూ సిబ్బంది రక్షించారు. ప్రమాదస్థలికి సమీపంలో ఉన్న ఓ మహిళ మాట్లాడుతూ సాయం కోసం బాధితులు కేకలు వేశారు కానీ మేము ఎక్కువ మంది రక్షించలేకపోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ ఇరుకైన స్థలంలో ఉందని, తప్పించుకోవడానికి బాధితులకు అవకాశం లేకపోయిందన్నారు. అపార్ట్‌మెంట్ భవనంలో చుట్టూ ఇనుపగ్రిల్స్ ఉన్న చిన్న చిన్న బాల్కనీలతో పాటు ఒకే ఒక నిష్క్రమణ ద్వారం ఉందని, కనీసం బయట ఎమర్జెన్సీ మెట్టు కూడా లేవని అధికారులు పేర్కొన్నారు.

# పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టడంపై కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** రోజురోజుకి సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతోంది. ఓవైపు టెక్నాలజీ అభివృద్ధి అవుతున్నా, మరోవైపు మనుషుల్లో బద్ధకం కూడా పెరిగిపోతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా ఫుడ్ డెలివరి చేసే యాప్‌లు వచ్చాక చాలామంది ఆహార అలవాట్లలో మార్పులు వచ్చేశాయి. కొంతమందైతే వండుకోవడమే మానేశారు. అలాగే ఇంట్లో ఉండే పెద్దలే కాదు, చివరికి వారి పిల్లలకు కూడా బయట నుంచి తెప్పించిన ఫుడ్‌నే పెడుతున్నారు. అయితే బయటి ఫుడ్ తినడంపై తాజాగా కేరళ హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలుచేసింది. ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఇంట్లోనే వండి పెట్టాలని సూచనలు చేసింది. స్విగ్గీ, జోమాటో లాంటి వాటి నుంచి ఆర్డర్ చేసే బదులుగా, తల్లి వండిన రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు తినిపించాలని తెలిపింది. అలాగే పిల్లలకు స్వేచ్ఛను కూడా ఇవ్వాలంటూ వ్యాఖ్యానించింది. ఖాళీ సమయంలో క్రికెట్, ఫుట్‌బాల్, లేదా వారు ఇష్టపడే క్రీడలను ఆడనివ్వడం అని కోరింది. అలాగే వారు ఇంటికి వచ్చినప్పుడు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసే ఫుడ్‌కు బదులుగా తల్లి వండిన ఆహారాన్ని పెట్టండని పేర్కొంది. అంతేకాకుండా భావితరాలదే భవిష్యత్తు అని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంట తింటేనే బాగుంటుందని చెప్పింది. ఇక యువతరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలా లేదా అన్న అంశాన్ని తల్లిదండ్రుల విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పింది. ఇప్పుడు కేరళ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది. ఇదిలా ఉండగా, మరోవైపు కేరళ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆలోచించాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. బయటి ఫుడ్ ఎంతవరకు మంచిదో తెలియదని చెబుతున్నారు.

# కేరళలో 'బంగ్లాదేశ్ వేరియంట్' కలవరం

## స్కూళ్లు, బ్యాంకుల మూసివేత

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** అత్యంత ప్రమాదకర నిఫా వైరస్ వెలుగు చూడడంతో కేరళ మరోసారి అప్రమత్తమైంది. ఇప్పటికే ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో వైరస్ కట్టడి చర్యలకు ఉపక్రమించిన అధికారులు, 7 గ్రామాలకు కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ముందు జాగ్రత్తగా అక్కడి బ్యాంకులు, పాఠశాలలతో పాటు ఇతర విద్యాసంస్థలను మూసివేశారు. ప్రస్తుతం వెలుగు చూసిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్ అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మరణాల రేటు అధికంగా ఉండే ఈ వైరస్ నిర్ధారణను వేగవంతంగా చేపట్టేందుకుగాను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నిపుణులు కేరళకు బయలుదేరారు. కోజికోడ్‌లోని మెడికల్ కాలేజీలో మొబైల్ క్యాంపును ఏర్పాటు చేసి పరీక్షలు చేయనున్నట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరితోపాటు చెన్నైలోని ఐసిఎంఆర్ ఎపిడమిక్ బృందాలు కూడా అక్కడికి చేరకొని సర్వే నిర్వహిస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో నిఫా కేసులు వెలుగు చూడడంపై ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీనాజార్జ్ స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం బయటపడిన నిఫా కేసు బంగ్లాదేశ్ వేరియంట్ అని పేర్కొన్నారు. ఇది మనుషుల మధ్య వ్యాపించగలదని, వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు అధికమని చెప్పారు. ఇప్పటి వరకు నాలుగు కేసులు వెలుగు చూడగా, అందులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో బాధితులకు సన్నిహితంగా మెలిగిన 130 మందిని గుర్తించి పరీక్షించినట్లు సమాచారం. మెదడును అత్యంత తీవ్రంగా దెబ్బతీసే నిఫా వైరస్‌ను 1999లో తొలిసారి గుర్తించారు. మలేసియా, సింగపూర్‌లోని పందుల పెంపకందారుల్లో ఈ ఇన్‌ఫెక్షన్‌ను కనుగొన్నారు. కేరళలో ఈ వైరస్ 2018లో తొలిసారి వెలుగు చూసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు వ్యాప్తిలోకి వచ్చింది. 23 మందికి వైరస్ నిర్ధారణ కాగా అందులో 21 మంది ప్రాణాలు కోల్పోయారంటే అదెంతో ప్రాణాంతకమో అర్థం చేసుకోవచ్చు. 2019, 2021ల్లోనూ ఇద్దరు బాధితులు మరణించారు. మరోవైపు నిఫా వైరస్‌కు ప్రత్యేకమైన టీకాలు, చికిత్స లేకపోవడం భయాలను మరింత పెంచుతున్నాయి. కొవిడ్‌తో పోలిస్తే నిఫా వైరస్ అత్యంత ప్రమాదకరమైంది.

# ఎర్రచందనం స్మగ్లర్ల ఆటకట్టు

## - ఏడుగురు స్మగ్లర్లు అరెస్టు - లారీ, రెండు కార్లు, 4 కోట్లు విలువైన ఎర్రచందనం స్వాధీనం

**రేణిగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గాజులమండ్యం పోలీసులు బుధవారం ఉదయం చాకచక్యంగా వలపన్ని ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని దాదాపు 3,70,80,000 రూపాయలు విలువైన ఎర్రచందనం దుంగలు, చెక్కలతో సహా



ఒక లారీ రెండు కార్లను స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారుల మన్ననలను పొందుతున్నారు. వివరాలు ఇలా... ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో రేణిగుంట డీఎస్పీ భవ్య కిషోర్ సూచనలతో రూరల్ సీఐ సుబ్బరాయుడు, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, తమ సిబ్బందితో కలసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని యోగానంద కాలేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ మాటు వేసి ఉన్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక లారీని మరో రెండు కార్లను తనిఖీ చేశారు. వాటిలో ఆశ్చర్యం కలిగించే విధంగా దాదాపు 4 కోట్ల రూపాయల విలువ చేసే ఎర్రచందనం దుంగలు, చెక్కలు కనిపించాయి. తక్షణ వాహనాలను స్వాధీనం చేసుకుని, తరలిస్తున్న ఏడుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో అన్నమయ్య జిల్లా సింగమల గిరిబాబు(గిరి), యజ్జుం చంద్రశేఖర్(చంద్ర), పులి హారీష్, జ్యోతి శ్రీనివాసులు, జవాది తిరుమల, వైఎస్ఆర్ కడప జిల్లా కొవ్వూరు హరికృష్ణ, తిరుపతి జిల్లా రేణిగుంట వివేకానంద కాలనీకి చెందిన మద్దెల విశ్వనాథ్‌గా గుర్తించారు. పట్టుబడిన వారిలో సింగమల గిరిబాబుపై 7 కేసులు, యజ్జుం చంద్రశేఖర్‌పై 15 కేసులు ఉండడంతో వీరిపై పోలీసులు పీడీ యాక్టు నమోదు చేసినట్లు తెలిపారు. అయినా వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా నిఘా కట్టుదిట్టం చేశామన్నారు. శేషాచల సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కేసు ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులను ఎస్పీ పాత్రికేయ సమావేశంలో అభినందించడమే కాకుండా రివార్డులను ప్రకటించారు.

# కొత్తూరు తాడేపల్లి ఫారెస్ట్ అక్రమైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆగ్రహం

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్తూరు తాడేపల్లి ఫారెస్ట్ అక్రమైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం అక్రమ మైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రబ్యునల్ వాదనలు జరిగాయి. గతంలో అక్రమ మైనింగ్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో మాజీ సైనిక ఉద్యోగి పిల్లి సురేంద్ర ఫిర్యాదు చేసారు. న్యాయవాది పాలేటి మహేశ్వరరావు ఆన్‌లైన్‌లో వాదనలు వినిపించారు. జాయంట్ కమిటీ బృందం పరిశీలన సమయంలో నడక మార్గంలో గోతులు తవ్వి భీభత్సవం సృష్టించారని ఆధారాలతో సహా గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు దృష్టికి న్యాయవాది తెచ్చారు. 120 ఎకరాల్లో అక్రమ మైనింగ్ జరిగినట్లు, వ్యక్తుల వివరాలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు న్యాయవాది అందజేసారు. అక్రమ మైనింగ్ చేసిన వ్యక్తులపై వివరాలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయవాది అందజేసారు.

అక్రమ మైనింగ్ చేసిన వ్యక్తులపై సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. కేసు త్వరిగతిన విచారణ చేపట్టాలంటూ కేసును చెన్నయి బెంచ్‌కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు బదిలీ చేసింది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# బాలయ్యను విమర్శించే స్థాయి మీకు ఎక్కడిది?

## వైఎస్సార్సీపై మండిపడ్డ టిడిపి నాయకులు

**హిందూపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద టిడిపి నాయకులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్‌మాజీచైర్మన్ జెవి అనిల్‌కుమార్, మున్సిపల్‌కౌన్సిలర్ విపక్షనేత డిఇ రమేష్, రాష్ట్ర కార్యదర్శులు రామాంజనమ్మ, పరిమళ, దేమకేతేపల్లి అంజినప్ప, కొల్లకుంట అంజినప్ప, తదితరులు మాట్లాడారు. అంబికా మాట్లాడుతూ బాలకృష్ణపై మాజీ మంత్రి కొడాలి నాని విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మా బాలయ్య ఏ విగ్గు పెట్టుకుంటే నీకేంటి, ఆయన కాలిగోటికి కూడా నీవు సరిపోవు, అందరి బొచ్చులు పీకే పనైనా నీవు చేసేది లుచ్చా నా కొడకా టిడిపి అధికారంలోకి రాగానే నడిరోడ్డులో నిన్ను బట్టలు ఊడదీసి తన్నుకుంటూ ఊరేగిస్తామని హెచ్చరించారు. ఇటీవలే రాజకీయాలకు వచ్చిన వైసిపి ఇన్‌చార్జ్ దీపికకు హిందూపురం గురించి ఏమి తెలుసని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, ఆమె భర్త అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడిన చరిత్ర ప్రజలందరికి తెలుసని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. కొన్ని రోజుల క్రితం మీ పార్టీ నాయకులే పోలీసు కేసులు ఏమి చేశారని ప్రశ్నించారు. వైసిపి నాయకులంతా పేటిఎం బ్యాచ్ అని ఎద్దేవా చేశారు. హిందూ పురాన్ని దోచుకోవడానికి వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. అక్రమ ఇసుక తరలింపులో వైసిపికి చెందిన నాయకుల మధ్య జరిగిన గొడవ ఆ పార్టీ అంటే ఒక ఉదాహరణ అన్నారు. ఎమ్మెల్యే బాలయ్య హిందూపురానికి ఎంతో చేశారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, పట్టణానికి గొల్లపల్లి ప్రాజెక్ట్ ద్వారా తాగునీటి సరఫరా, సొంత ఖర్చుతో కరోనా సమయంలో లక్షల రూపాయలతో మెడికల్ కిట్లను అందించారన్నారు. మీ వైసిపి ప్రభుత్వం హిందూపురానికి ఏమి ఇచ్చిందని, ఎంత నిధులు తెస్తుందని ప్రశ్నించారు. లక్షల కోట్ల అవినీతిలో కూరుకపోయిన సిఎం జగన్ ఇప్పుడు తమ నేత చంద్రబాబును అక్రమంగా కేసులో ఇరికించారని గ్రహణం వీడిన చంద్రుడిలా త్వరలోనే జైలు నుండి బయటకు వస్తాడన్నారు. ఎన్నికలు రాగానే మీ ప్రభుత్వం పతనం తప్పదన్నారు. సమావేశంలో రాము, నాగరాజు, అమర్‌నాథ్, బాబి, నెట్టప్ప, రాఘవేంద్ర, హిదయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కార్యకలాపాలను ప్రారంభించనున్న ఇన్ఫోసిస్




ఇన్ఫోసిస్ అధికారులతో వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి- ఐటీ మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఐటి దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ అతి త్వరలోనే విశాఖ లో తన కార్యకాలపాలను ప్రారంభించనుంది. ఈ కంపెనీకి సంబంధించిన అధికారులు బుధవారం విశాఖ నగరానికి చేరుకున్నారు. ఐ.టి.సెజ్ హిల్ నెంబర్ 2లో మూడు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేయనున్న ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రాగణాన్ని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పరిశీలించారు వీరితోపాటు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందిన మౌలిక సదుపాయాల విభాగం వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ నీలాద్రి ప్రసాద్, మిశ్రా, మౌలిక సదుపాయాల అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ దేశాయ్ మౌలిక సదుపాయాల రీజనల్ హెడ్ కులకర్ణి, జయచంద్రన్ వెంకటేశ్, తదితరులు కార్యాలయం భవన పరిశీలనలో పాల్గొన్నారు. సుమారు 65నుంచి 70వేల ఎస్ ఎఫ్ టి కలిగిన ఈ భవనంలో కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇన్ఫోసిస్ కంపెనీ కార్యకలాపాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వై.వి.సుబ్బారెడ్డి ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు.

# చిరుధాన్యాలు ఆరోగ్యదాయకం

## - ఎఆర్ఎస్ ప్రిన్సిపాల్ సైంటిస్టు సివి.చంద్రమోహన్‌రెడ్డి - చిరుధాన్యాల వంటపై ఎఎఫ్ ఎకాలజీ శిక్షణ

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వలన ఎన్నో ఆరోగ్యప్రయోగాలున్నాయని ఎఆర్ఎస్ రేకులకుంట ప్రిన్సిపాల్ సైంటిస్టు సివి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని ఒడ్డుపల్లి గ్రామంలో చిరుధాన్యాల వంటకం, వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యామ్నాయ జీవనోపాధుల కోఆర్డినేటర్ రిజ్వాన ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో హోటళ్లు నిర్వహిస్తున్న మహిళలు, సస్యమిత్ర గ్రూపు సభ్యులకు చిరుధాన్యాలతో వంటకాలు చేయడంపై అవగాహన, శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిరుధాన్యాల వాడకం ఆవశ్యకతను ఆయన వారికి తెలియజేశారు. చిరుధాన్యం అవసరాన్ని ప్రపంచం గుర్తించిందని చెప్పారు. అందుకే ఈ ఏడాది అంతర్జాతీయ



చిరుధాన్యాల దినోత్సవంగా నిర్ణయించారని తెలిపారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట సాగును ప్రోత్సహిస్తునానయన్నారు. ఈ కార్యక్రమంలో సస్యమిత్ర గ్రూపు సభ్యులు, ఎఎఫ్ ఎకాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దక్షిణ మధ్య రైల్వేలో త్రిప్లింగ్ రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం - పలు రైళ్ల రద్దు.. మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట–బల్హార్షాల మధ్య చేపట్టిన 3వ రైల్వే లైన్‌కు సంబంధించిన ఇంజినీరింగ్ పనులు జరుగుతున్నందున తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 14, 21 తేదీల్లో బెంగుళూరు–దానాపూర్– బెంగుళూరు నుంచి బయలు దేరవలసిన నెంబర్ 03260, 03247 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. అలాగే ఈ నెల 15, 22 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయలు దేరవలసిన నెంబర్ 03241 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 16, 23 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 03248 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17, 24 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 03242 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 25 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరవలసిన నెంబర్ 03251 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19న, దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేర వలసిన నెంబర్ 03259 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27 బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 03252 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25న, బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్06509 ప్రత్యేక ఎక్స్ ప్రెస్‌ను, ఈ నెల 27న దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరవలసిన నెంబర్ 06510 ఎక్స్‌ప్రెస్‌ను, 20న, దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరవలసిన నెంబర్ 03245 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22న, బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246బ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ముజఫర్ పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 05271 ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి జసిధికి బయల్దేరవలసిన నెంబర్ 17321 ఎక్స్‌ప్రెస్‌ను, పట్లిపుత్ర నుంచి బెంగుళూరు బయల్దేరవలసిన నెంబర్ 22351 ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 25న, యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 05272 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, జసిధి నుంచి వాస్కోడిగామాకు బయల్దేరవలసిన నెంబర్ 17322 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి పుట్లిపుత్రకు బయల్దేరవలసిన నెంబర్ 22352 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 22 నుంచి 25 వరకు యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరవలసిన నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 19, 21, 23, 24, 25 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు, వాడి, కర్వండియ, మన్మాడ్, జాల్గాన్, భూసావల్, ఖండ్వా,

ఇటార్సిల మీదుగా మళ్లించారు. ఈ నెల 21, 25 తేదీల్లో బెంగుళూరు– దానాపూర్– బెంగుళూరుల నుంచి బయల్దేరవలసిన నెంబర్ 12295/96 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధర్మవరం, వాడి, డోన్డ్, మన్మాడ్; ఇటార్సిల మీదుగా మళ్లించారు.

ఈ నెల 22న, మైసూర్ నుంచి దర్భాంగకు బయల్దేరవలసిన నెంబర్ 12578 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను పెద్దపల్లి, ముద్ఖేడ్, పింపలకుట్టి, మజ్రిల మీదుగా, ఈ నెల 25న,

యశ్వంతపూర్ నుంచి గోరఖ్ పూర్ కు బయల్దేరవలసిన నెంబర్ 12592 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును సికింద్రాబాద్, ముద్ఖేడ్, పింపలకుట్టి, మజ్రిల మీదుగా మళ్లించారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఇక మట్టి రోడ్లు కనిపించవు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** కోట్లాది రూపాయల నిధులు రప్పించి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గాని న్ని అభివృద్ధిలో అగ్రగామని చేస్తున్నామని, రానున్న రోజుల్లో పట్టణంలో మట్టిరోడ్డు అనేది లేకుండా అన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చి వేస్తున్నామని ప్రభుత్వవిప్, టిటిడి ధర్మకర్త, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 2వ సచివాలయం 5వ వార్డులో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాశితుల సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాలకు సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. ప్రభుత్వ పథకాల పథకాల అమలు తేదీ క్యాలెండర్‌ను ప్రజలకు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర అగ్రభాగాన ఉన్నదన్నారు. రూ.15 లక్షలతో నిర్మించిన డ్రైనేజ్, రోడ్డు, రూ.8 లక్షలతో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వైవై కాలనీలోని 250 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 5 సెంట్ల వంతున శాశ్వత ఇండ్ల పట్టాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో కెడిసిసి మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, ఎన్‌టిఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా పట్టణంలో వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో శ్రీముత్యాలమ్మ తల్లికి బోణాలు సమర్పించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ అధ్యక్షురాలు విమలాభాను ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి బోణాలు, మొక్కులు చెల్లించుకున్నారు ఆకలితో



నూరు కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.


బాధపడుతున్న నిరుపేదల కడుపు నింపేందుకే రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం 43వ రోజు ఉచిత భోజనాలకు ఆయన ప్రారంభించి స్వయంగా వడ్డించారు. అనంతరం పేదలతో కలిసి భోజనం చేశారు.

కాగా పట్టణంలోని తొర్రగుంటపాలెం నకు చెందిన పున్నావళి భవ్యశ్రీ పుట్టుకతోనే చెవుడు ఉండటంతో కాంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేయించేందుకు స్తోమత లేక సాయం కొరటంతో ఉదయభాను స్పందించి సిఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి రూ.4.85 లక్షలు ముందస్తు

వైద్యఖర్చులకు ఎల్‌ఓసి మంజూరు చేయించారు. బాలికకు చేసిన శస్త్రచికిత్స విజయవంతం కాగా తలిదండ్రులు సంతోషం వ్యక్తంచేస్తూ సిఎం జగన్మోహనరెడ్డితో పాటు, విప్ ఉదయభానుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాఘవేంద్రస్వామి సన్నిధిలో బ్రిటన్ ప్రధాని తల్లిదండ్రులు

**మంత్రాలయం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:**ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునక్ తల్లిదండ్రులు యశ్వీర్ సునక్, ఉషా సునక్‌లు ఇన్ఫోసిస్



చైర్మెన్ సుధానారాయణమూర్తితో పాటు బుధవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నార వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కెశ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

# జగన్ పాలనకు అంతిమ ఘడియలు: ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు

**జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్ర నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవరగం శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు ఎంవిపి కాలనలో గల ఆయన నివాసం వద్ద బుధవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి మారుపేరుగా ముఖ్యమంత్రి హోదాలో 14 ఏళ్ళు ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన చంద్రబాబునాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అరెస్టుచేయడం జగన్మోహనరెడ్డి అధికార దుర్వినియోగానిక , పైశాచకత్వానికి పరాకాష్ట అని విమర్శించరు. 40 ఏళ్ళ సుదీర్ఘరాజకీయ చరిత్ర కలిగిన ఒక గొప్ప దార్శనీకుడని అక్రమంగా అరెస్టుచేయడాన్ని ఒక్క ఆంధ్రరాష్ట్రమే కాకుండా యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండిసో్ందని తెలిపారు. చివరికి ధర్మమే గెలుస్తుందని, చంద్రబాబు నాయుడు సచ్చీలురుగా విడుదలై, రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాతో ముఖ్యమంత్రిగా ఎన్నికవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని గద్దె దించి గణపాఠం చెప్పడానిక ప్రజల ఎదురుచూస్తున్నారనిచెపా ్ంరు. సైకోపాలనకు అంతిమఘడియలు వచ్చాయని, 2024 లో సైకిల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధనాగజగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జనసేన నాయకురాలు శివలక్ష్మి, విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# మన్యంలో జల ప్రళయం - గడిచిన రెండు రోజులుగా కుండపోత వాన

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** అల్లూరి జిల్లాలో గడిచిన రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో మన్యమంతా జల ప్రళయంగా నిమిషం కూడా విరామం లేకుండా కుండ పోత వాన కురుస్తుండడంతో ఎక్కడికక్కడ చెరువులు వాగులు, గడ్డలు పొంగి ప్రవహించడంతో పాటు పలు గిరిజన గ్రామాల్లో కల్వర్టులు వంతెనలు కూలిపోవడమే కాకుండా వరి పొలాలు పూర్తిగా నీట మునగడం కాకుండా వరి పొలాలు వాగులను తలపిస్తున్నాయి. అదే విధంగా ముంచంగిపుట్టు మండలంలో లక్ష్మీపురం పంచాయితీలో బిర్లగూడ వాగు పొంగి ప్రవహిస్తుండడంతో పలు గిరిజన గ్రామాలకు మండల కేంద్రంలో సంబంధాలు తెగిపోయాయి. అంతేకాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లాలో బుధవారం హృదయ విచారక ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయితీలో గల తుమ్మిడిపుట్టు గ్రామానికి చెందిన బురిడి భాను (10) ఈ నెల 11న అనారోగ్యంతో మృతి చెందింది. అయితే గత రెండు రోజులుగా ఒక్క క్షణం తెరిపు ఇవ్వకుండా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అయితే బాలిక అంత్యక్రియలు నిర్వహించాలంటే వాగు దాటాల్సి ఉంది. వాగును దాటాలంటే వరద ప్రవాహాన్ని అధిగమించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తుమ్మిడిపుట్టు వాగు మరింత వరద ప్రవాహం అధికమవ్వడంతో వాగును దాటించలేక దిక్కు తోచని పరిస్థితుల్లో బాను మృతదేహాన్ని కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు ఇంట్లోనే



ఉంచాల్సిన దుస్థితి నెలకొంది. బుధవారం వర్షాలు కాస్త తెరిపునిచ్చి వరద ప్రవాహం కాస్త తగ్గుముఖం పట్టడంతో గ్రామస్తుల సహకారంతో కుటుంబ సభ్యులు అతి కష్టం మీద శవాన్ని మోసి వాగు దాటించి భాను అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఎన్నికల సమయంలో ఓట్లు కోసమే తమ గ్రామానికి నాయకులు అడుగు పెడుతున్నారని, ఇలాంటి వరదల సమయంలో ఎమ్మెల్యే, ఎంపీ, చైర్‌పర్సన్‌లు సందర్శిస్తే తమ కష్టాలు తెలుస్తాయని, 550కి పైబడి జనాభా ఉన్న తమ గ్రామానికి పాలకులు, అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

# వైఎస్సార్సీ గూటికి మేయర్ స్రవంతి?

## - ప్రభుత్వ సలహాదారు సజ్జల సమక్షంలో పార్టీలో చేరినట్లు ప్రచారం

**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 13,ప్రభాతవార్త** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయవర్ధన్ తిరిగి వైసీపీలోకి వెళ్లినట్లు తెలుస్తోంది.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అండతో రూరల్ నియోజకవర్గం 12వ డివిజన్‌లో వైసీపీ కార్పొరేటర్‌గా గెలుపొంది మేయర్ పదవిని పొందారు. రెండున్నరేళ్లు నగర మేయర్ హోదాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్నారు. కేవలం రూరల్ నియోజకవర్గంలోనే నిరంతరం పర్యటిస్తూ ఒకనొక సమయంలో సిటీ నియోజకవర్గ కార్పొరేటర్లు, ప్రజలు, మేయర్ కేవలం రూరల్‌కే పరిమితమయ్యారనే విమర్శలు ఎదుర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనకు మంత్రి పదవి రాలేదని తీవ్ర ఆందోళన చెందిన సమయంలోనూ మేయర్ స్రవంతి ఓదార్చారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి అనూహ్యంగా వైసీపీని వీడి టీడీపీలో చేరటంతో తనకు రాజకీయ జీవితం ఇచ్చిన శ్రీధరన్న వెంటే తాను నడుస్తానని మేయర్ స్రవంతి ప్రకటించారు. ఈ సమయంలోనే కౌన్సిల్ సమావేశం నిర్వహించడం సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటం తొలగించారని వివాదంలో మేయర్ స్రవంతికి కొందరు కార్పొరేటర్లకి మధ్య వివాదం తలెత్తింది. ఈ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ వివాదంలో తనను కౌన్సిల్ సమావేశ మందిరంలో అవమానించారని కులం పేరుతో దూషించారని మేయర్ స్రవంతి జయవర్ధన్ పలువురు కార్పొరేటర్లపై పోలీసు స్టేషన్లో కేసు సైతం పెట్టారు. ముఖ్యంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి పట్ల పూర్తి స్థాయిలో వ్యతిరేకత చూపిన కార్పొరేటర్ వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళా గౌరీకి మేయర్ స్రవంతికి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. తనను అవమానించిన కార్పొరేటర్లపై న్యాయస్థానంలో పోరాటం చేస్తానని మేయర్ స్రవంతి ప్రకటించారు.

# చంద్రబాబు రిమాండ్ నుంచి బయటపడాలి:రుషికేష్‌లో టిడిపి ఎంపి కేశినేని నాని

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ కుంభకోణంలో చంద్రబాబు బయటపడాలని, రిమాండ్ నుంచి బయటకు రావాలని టీడీపీ ఎంపీ కేశినేని శ్రీనివాసరావు రుషికేష్‌లో హోమం నిర్వహించారు. తన భార్య పావనితో కలిసి రుషికేశ్‌లో హోమం నిర్వహించారు. పవిత్ర గంగానదీ తీరంలో ఈ హోమం నిర్వహించినట్లు కేశినేని ట్వీటరు(ఎక్స్)వేదుకగా వెల్లడించారు. చంద్రబాబు విజయవాడ ఎంపీ సీటును తప్పించి, ఆయన సోదరుడు చిన్నికి ఇస్తున్నట్లు టీడీపీ క్యాడర్ విస్తృత ప్రయత్నం చేస్తోంది. దాదాపు పార్టీ అధికార కార్యక్రమాలకు దూరంగా పెట్టారు. దాదాపుగా పార్టీ ఫ్లెక్సీల్లో నాని ఫోటో తీసేసారు. చంద్రబాబు, దేవినేని ఉమా, తంగిరాల సౌమ్య తదితర నేతలు ఫోటోలు ఉంచేవారు. ఈ క్రమంలో చంద్రబాబుకు స్కిల్ ఆరోపణలు



వచ్చినప్పుడు ఇదంతా కుట్ర అంటూ నాని తయమ నేతకు నిలంవబడ్డారు. చంద్రబాబుకు రిమాండ్ వ్యవహారం ఏసీబీ కోర్టులో ఉన్నప్పుడు కేశినేని నాని చంద్రబాబుతోనే ఉన్నారు. ఈ వ్యవహారాన్ని ఆయన ప్రధాని నరేంద్రమోడీ, అమిత్‌షాకు ఫిర్యాదు చేసారు. చంద్రబాబు నిజాయితీకి మారుపేరు అని, నిర్దోషిగా బయటకు వస్తారని నాని ట్వీట్‌లో స్పష్టం చేసారు.

# రాష్ట్రమంతటా ఒబిసి అమలుదిశగా బిల్లు చేయాలి

**విజయవాడ్స, సెప్టెంబరు 13, ప్రభాతువార్త' :** ఢిల్లీలో ఎన్‌సిబిసి చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్ ఎంపి జివిఎల్ నరసింహారావు నేతృత్వంలో ఒబిసి హియరింగ్ తూర్పు కాపు సంఘం నాయకులు కరణం రెడ్డి నరసింగరావు, గొర్లె శ్రీనివాస నాయుడు తదితరులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తూర్పు కాపు సంఘం నాయకులు భారీగా తరలివెళ్లి తమ గోడును కమీషన్ ముందు వెలిబుచ్చారు.

# రాష్ట్రంలో జగన్ ప్రైవేట్ సైన్యంగా మారిపోయిన సిఐడి

## తప్పుడు కేసులు పెట్టటంలో రికార్డు సృష్టిస్తోంది : మాజీమంత్రి, టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఐడి శాఖ జగన్మోహనరెడ్డి ప్రైవేట్ సైన్యంగా మారిపోయిందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడును అరెస్ట్‌ను నిరసిస్తూ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బుధవారం టిడిపి కార్యకర్తలు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి కక్షసాధింపు చర్యలకు అంతులేకుండా పోయిందని, చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్‌చేసినందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పరిపాలనా సామర్థ్యం ఏమాత్రంలేని జగన్మోహనరెడ్డి టిడిపి నాయకులను టార్గెట్ చేసుకుంటూ అక్రమ కేసులు, అక్రమ అరెస్ట్‌లతో తన నిజ వైఖరిని ప్రదర్శిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పనితీరును ప్రశ్నించిన ప్రతి టిడిపి నాయకుడిపై అక్రమంగా కేసు బనాయించి పోలీసులతో అరెస్ట్ చేయించటం ప్రజలు గమనించారన్నారు. అయితే ఈ తప్పుడు కేసులకు ఛార్జిషీటు, తదనంతర దర్యాప్తులు ఉండవని, వారి లక్ష్యం అరెస్ట్‌చేసి జైలుకు పంపటం ఆనందించటం అనేది జగన్మోహనరెడ్డికి ఆనందం కలిగిస్తుందన్నారు. నేడు చంద్రబాబును అవినీతి కేసుతో అరెస్ట్‌చేసిన వైనం వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని కేసులు బనాయించారో లెక్కలేకుండా పోయిందన్నారు. అలాగే వ్యవస్థలను వాడుకుంటూ, చట్ట వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం కూడా భవిష్యత్తులో తగిన ఫలితం అనుభవించక తప్పదన్నారు. సిఐడి శాఖ చట్టంతో పనిలేకుండా పాలకులు ఇచ్చిన నీతిమాలిన పనులు చేసేందుకు దిగజారిందన్నారు. సిఐడి శాఖ జగన్మోహనరెడ్డికి ప్రైవేట్ సైన్యంగా మారిపోయిందని దుయ్యబట్టారు. టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ అనేక కేసుల్లో ముద్దాయిగావున్న జగన్మోహనరెడ్డి తన మీద గల మచ్చను చంద్రబాబుకు అంటించాలని తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ పథకంలో ఎలాంటి అవినీతి జరుగక పోయినా వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. జగన్మోహనరెడ్డిపై గల అవినీతి కేసులు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రతి శుక్రవారం సిబిఐ కోర్టుకు హాజరు కావాల్సి వున్న జగన్మోహనరెడ్డి సాకులు చెపుతూ తప్పించుకు తిరుగుతున్నారన్నారు. పోరాటలకు తామంతా సిద్ధంగా ఉన్నామని అంటూ ఖబడ్దార్ జగన్మోహనరెడ్డి అని హెచ్చరించారు. కాగా సాయంత్రం దీక్షాశిబిరానికి విచ్చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు దీక్ష వహించిన వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను ఉపసంహరింపజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, యలమంచిలి రాఘవ, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణప్రసాదు, గట్టిడి దుర్గాప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, గడ్డం హుస్సేన్, కానూరి కిషోర్‌బాబు, సయ్యద్ అన్వర్, నాయని రజని, ఇంతియాజ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ నిరాహార దీక్షలు వహించిన టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

# గుంతపల్లిలో 3వందల కోట్లతో మోనిన్ పరిశ్రమ

## పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో తెచ్చాం

### ఐటి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు



**కొండాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుంతపల్లిలో 3వందల కోట్ల రూపాయల పెట్టుబడితో మోనిన్ పరిశ్రమను నిర్మించుకుంటున్నట్లు ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గుంతపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాజకీయాలు ఎప్పుడు ఉంటాయని, రాజకీయాలు ఎన్నికల పుడు చేసుకోవచ్చని, పరిశ్రమలు వచ్చినప్పుడు అందరు సహకరించుకుంటూ ఏర్పాటు చేసుకుని నిరుద్యోగ సమస్యను దూరం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు సింగిల్ విండో తీసుకువచ్చిందని గుర్తు చేశారు. గుంతపల్లిలో పరిశ్రమ ఏర్పాటుతో 400 మందికి ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందుతారన్నారు.

**పొల్యూషన్ లేని ప్లాంట్..** రానున్న 18 నెలల్లో నిర్మాణం పూర్తయ్యే ఈ పరిశ్రమ 0 పొల్యూషన్ ప్లాంట్ అని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. మండలానికి పరిశ్రమలు వస్తే ప్రతి ఒక్కరు సహకరించాలని, పరిశ్రమల ఏర్పాటులో సైతం రాజకీయాలు చేస్తే నిరుద్యోగులు అవస్థలు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. భారత దేశానికే తెలంగాణ అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో అందుబాటులోకి క్వాంటమ్ సేవలు

## ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, కొత్త సాంకేతిక నేపథ్యంలో మానసిక ఒత్తిడిలను తట్టుకోవడానికి, నయం చేసుకోవడానికి క్వాంటమ్ ఉత్పత్తుల అవసరం ఎంతో ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ సేవలు దేశంలో మొట్టమొదటి సారిగా హైదరాబాద్‌లో లభించడం కూడా సంతోషించదగిన విషయం అన్నారు. సంస్థ ప్రధాన కార్యాలయం అమెరికాలోని న్యూజెర్సీలో ఉందని, ప్రపంచస్థాయి సదుపాయాలన్నీ ఇక్కడ లభించనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వాంటమ్ సేవలను అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. క్వాంటమ్ సేవలను మంత్రి బుధవారం మాదాపూర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు ఒద్దిరాజు రవిచంద్ర, సినీ నిర్మాణ దిల్ రాజు, నిర్వాహకులు నరేంద్రర్ సంజయ్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాగితాలకే పరిమితమైన మూసీ సుందరీకరణ

## నిధుల కేటాయింపులు తప్ప కనిపించని అభివృద్ధి

### బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మూసి సుందరీకరణ ప్రాజెక్టు కాగితాలకే పరిమితం అయిందని బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.నది ప్రక్షాళనపై చేసిన వాగ్దానాలన్నీ కలగా మిగిలిపోయాయని ఆయన పేర్కొన్నారు. మూసి ప్రక్షాళనకు అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా సుందరీకరణ అంటూ వేల కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు పేర్కొంటున్నారని, అయితే తరువాత వచ్చిన ప్రభుత్వాలు ప్రకటించినా క్షేత్రస్థాయిలో ఏమీ చేయలేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో మూసి రివర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన రూ.754 కోట్ల బడ్జెట్‌గా ఇచ్చారని, కానీ ఆరేళ్లలో కేటా యించిన నిధుల్లో ఖర్చు చేసింది అంతంత మాత్రమే అన్నారు. మూసి అభివృద్ధికి ప్రభుత్వం మరో కార్యక్రమం చేపట్టిందని రూ.10వేల కోట్ల బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకమైన ప్రణాళికను ప్రకటిం చిందని కానీ ఫలితం లేదన్నారు. ఈ మధ్యకాలంలో లండన్‌లో పర్యటించిన బిఆర్ఎస్ నాయకులు థేమ్స్ నదిలాగా మూసిని అభివృద్ధి చేస్తామని చెప్పారని నదిపై రూ.545కోట్లతో 14 వంతెనలు, రూ.కోటితో ఎలివెటెండ్ స్కైవే నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. రూ.4240కోట్లతో పాటు నాలుగులేన్ల రేడియల్ రోడ్లకు రూ.2354 కోట్లు అని ఆయన చెప్పారన్నారు. ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.8973 కోట్లకు చేరింది., ప్రభుత్వ ఆర్థిక సమీకరణకు సంబంధించిన విధి విధానాలను రూపొందిస్తోందని, అవసరమైన నిధులను ఎప్పుడు సేకరించగలదో ఎవరికి తెలియదని ఆయన ఆరోపించారు. బాపూఘాట్, పురానాపూల్, ముస్లింజంగ్ బ్రిడ్జి, నయాపూల్, చాదర్‌ఘాట్, వద్ద సుమారు 10 ఫ్లోటింగ్ ట్రాష్ బ్యారియర్‌లు ఆశించిన ప్రభావం చూపలేకపోయారని ఆయన వాపోయారు. నది అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్, నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసిన మూసి రివల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎలాంటి ప్రభావం చూపలేకపోయిందని విమర్శించారు. గడిచిన 40 ఏళ్లలో మూసి మురుగు కాలువగా మారిందన్నారు. పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన వ్యర్థాలు మూసి నది కలుషితం అయిందన్నారు. ప్రస్తుతం నదిలో విష పదార్థాలు అధిక స్థాయిలో ఉన్నాయన్నారు. గత నాలుగు శతాబ్దాలుగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు తాగునీరు, సాగునీటి వనరుగా ఉన్న మూసిని హైదరాబాద్‌కు పెద్ద డ్రైనేజీ లైన్‌గా మార్చడం దారుణమన్నారు. క్లీన్ మూసి ప్రాజెక్టును మరింత దిగజారకుండా కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ప్రారంభించాలన్నారు.

# తెలంగాణ ఉద్యమంపై కెటిఆర్ మాట్లాడటం హాస్యాస్పదం

## బిఆర్ఎస్ బిజెపికి బొమ్మ బొరుసు: కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నినాదాన్ని కెసిఆర్ అనవసరంగా ఎత్తుకున్నాడని నిందించిన కెటిఆర్ ఇపుడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్‌ను సోనియాగాంధీని విమర్శించడం హాస్యాస్పదం అని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఏపిలో కాంగ్రెస్ పార్టీకి ఉనికి కోల్పోయి నష్ఠం వాటిల్లుతుందని తెలిసి కూడా ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన చరిత్ర తమదని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. తెలంగాణ ఏం ఆకాశం మీది నుంచి ఊడిపడలేదని కాంగ్రెస్ సోనియా త్యాగం వల్లే వచ్చిందని ఆయన చెప్పారు. 2004 సాధరణ ఎన్నికలలో కెటిఆర్ ఎక్కడ కనపడలేదని ఆయన అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్నాడని ఎపుడైతే తండ్రి యుపిఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రి అయిన తరువాత కవిత, ఆయన తెలంగాణకు వచ్చారని చరిత్రను గుర్తుచేశారు. శాసనసభ ఎన్నికల విషయంలో కూడా ప్రజలను బిఆర్ఎస్ తికమకపెడుతున్నదని ఆయన ఆరోపించారు.పైసల్ పంచకుండా ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ ప్రమాణం చేసే దమ్ము నీకు ఉందా అని కెటిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాల్ చేశారు. బిఆర్ఎస్ రెండో ప్రభుత్వంలో ఒక్క కొత్త బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించలేదని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ళు లేని గ్రామంలేదని డబుల్ బెడ్‌రూమ్ లేని వూళ్ళు అనేకం వున్నాయని ఆయన చెప్పారు. ఎన్నికల కోసమే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. దళిత బంధుకు ఎందుకు నిధులు విడుదల చేయడంలేదని నిలదీశారు. కలెక్టర్లు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికార పార్టీలో చేరితే దళితబంధు,బిసిబంధు డబుల్ బెడ్‌రూమ్ అని నిబంధనలు పెట్టడం కెటిఆర్ దృష్ఠిలో పారదర్శకతనా అని జీవన్ ప్రశ్నించారు. బిజెపి బి ఆర్ఎస్ నాణానికి బొమ్మ బొరుసులాంటివి బిజెపి సహకారంతోనే గతంలో బిఆర్ఎస్ ముందస్తుకు వెళ్లింది. అమిత్‌షా చేతిలో కెసిఆర్ జుట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల విషయంలో అందుకోసమే కెటిఆర్ ప్రజలను తికమక పెడుతూ కన్ఫ్యూజ్ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

# మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లో చైతన్యస్ఫూర్తి నింపాలి

## ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, సెప్టెంబర్13,ప్రభాతవార్త :** దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలను దోచుకుంటున్నాయని ఎక్కడ చూసినా నిరు త్సాహం నిర్వేదం అలుముకుందని ఇలాంటి సమయంలో మహిళా కాంగ్రెస్ నాయ కులు ప్రజలను సమాయత్త పరిచి వారిలో పోరాట పటిమను పెంచేందుకు చైతన్య పరచాలని ఏఐసిసి ఇంచార్జీ మాణిక్ రావ్ ఠాక్రే, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ పిలుపునిచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాణిక్‌రావ్‌ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ ఆవిష్కరించే ఐదు డిక్లరేషన్‌లను ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారికి వివరించాలని కోరారు. ఎన్నికల్లో మహిళలకు అత్య ధిక స్థానాలు కాంగ్రెస్ మాత్రమే కేటాయిస్తున్నదని ఆయన తెలిపారు. టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కార్యక్రమానికి ఠాక్రే రావడం సంతోషం అని అన్నారు. తుక్కుగూడలో జరిగే బహిరంగ సభ విజయ వంతం కోసం మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు కృషిచేయాలని కోరారు.రాష్ట్రవ్యా ప్తంగా ప్రతి పోలింగ్ బూత్ నుంచి కనీసం యాభై మంది చొప్పున మహిళలు హాజరుకావాలని అపుడు మనమ మహిళలతే వచ్చిన జనాలలో అత్యధికులు కనపడుతారని ఆమె అన్నారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుకోసం తెలం గాణ మహిళ పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో నీలం పద్మ, సుతా, సదా లక్ష్మీ, దుర్గారాణి, పద్మపుష్పరెడ్డి, ఇందిరరాథ ఉషశ్రీ ఆర్ లక్ష్మీ, చారులత, కెశోభ, బాగ్య, సంగీత రమవిద్యారెడ్డి, జయమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అరాచక పాలనను అంతమొందించాలి

## కేంద్ర మాజీ మంత్రి దీపా దాస్ మున్షి

**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** అవినీతి బిఆర్ఎస్ పాలనను అంతమొందిం చాల్సిన అవసరం ఉందని మాజీ కేంద్ర మంత్రి, సిడబ్ల్యూసి సభ్యురాలు దీపాదాస్ మున్షి పేర్కొ న్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి దీపా దాస్‌మున్షి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ యువకుల బలిదానాలను చలించి అప్పటి యుపిఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటైన తెలంగాణలో 10 సంవత్సరాలు కేసిఆర్ నియంతలా కుటుంబ పాలన సాగించారని విమర్శించారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు గట్టి బుద్ధిచెప్పాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా ఎవరికి వారు తమ వంతు కృషి చేయాలన్నారు.

# సుశిక్షుతుడైన కాంగ్రెస్ కార్యకర్తలతో దేశం, రాష్ట్రంలో అధికారం

## టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** సుశిక్షుతుడైన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్ళి ప్రజలతో మమేకం అయితే దేశంలో రాష్ట్రంలో తిరిగి అధికారం లోకి వస్తామని టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ పొన్నంప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం టిపిసిసి ట్రైనింగ్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల వారిగా రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరారు. బూత్ మేనేజ్‌మెంట్ ఎలక్షన్‌మేనే జ్‌మెంట్ మండల కమిటీ నియోజకవర్గాల కమిటీ నిర్వహించాలని ఇలా 17 పార్లమెంట్ నియోజకవర్గాలను ప్రామాణికంగా తీసుకోవాలి అని తెలిపారు.సెంట్రల్ కోర్టులోజరిగిన బిసిడిక్లరేషన్ సన్నాహక సమావేశంలో కమిటీ చైర్మన్ పొన్నంప్రభాకర్, ఏఐసిసి జాతీయ సమన్వయకర్త ప్రొ. కత్తి వెంకటస్వామి హాజరైనారు.

# సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## మట్టి విగ్రహాల పంపిణీలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలి: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** నగరంలో ఉన్న సమస్యలపై సభ్యులు లేవనెత్తిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 10 అంశాలకు కమిటీ సభ్యులు ఆమోద ముద్ర వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవన నిర్మాణ వ్యర్థాలు అనుమతి లేని ప్రదేశాల్లో వేయకుండా కార్పొరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా మట్టి విగ్రహాల పంపిణీలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ భవన నిర్మాణ, కూల్చివేసిన వ్యర్థాలు రోడ్డు, ఫుట్‌పాత్, నాలాలు, చెరువులు అనుమతి లేని, ప్రదేశాల్లో వేయడం జరుగుతున్నదని, ఆయా ప్రదేశాలలో వేయకుండా ప్రతి జోన్‌కు రెండు చొప్పున తాత్కాలిక పాయింట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలు జిహెచ్ఎంసి ద్వారా 3.10లక్షలు, కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 90వేలు మొత్తం నాలుగు లక్షల విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి వార్డుకు 2800 నుంచి 3000 విగ్రహాలు వార్డు కార్యాలయాల నుంచి పంపిణీ చేస్తామన్నారు. ఈనెల 15వ తేదిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద లాంఛనంగా ప్రారంభించనున్నట్లు కమిషనర్ సభ్యులకు తెలిపారు. ఈసమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దిన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తర్, మహ్మద్ రషీద్, ఫరాజు ద్దిన్, వనం సంగీత యాదవ్, సతీష్ బాబు పండాల, ఆర్ సునీత, టి .మహే శ్వరీలు పాల్గొన్నారు. అధికారులు ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, ఈఎన్‌సి జియాఉద్దిన్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్‌కుమార్, అదనపు కమిషనర్లు స్నేహ శబరీష్, యాదగిరిరావు, చంద్రకాంత్‌రెడ్డి, జయరాజ్ కెనడీ, విజయలక్ష్మి, గీతా రాధిక, ఉపేందర్‌రెడ్డి, సిసిపి రాజేంద్రప్రసాద్ నాయక్, చీఫ్ ఎంటమాలజిస్టు, జోనల్ కమిషనర్లు వెంకటేష్, దొంత్రే, రవికిరణ్, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, మమత, వెంకన్న, సెక్రటరీ లక్ష్మిలు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి జోన్ వార్డు నెంబరు .124లో రాంకీ పియరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ పద్దతిలో సిసి రోడ్డు చేపట్టేందుకు అనుమతి.
- శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లిలో ఒక ఎకరం స్థలాన్ని జంతు సంరక్షణ కేంద్రం, నిర్మాణంతో పాటు పశువుల ఆసుపత్రి ఏర్పాటుకు సిఎస్ఆర్ పద్దతిలో రాంకీ ఫౌండేషన్‌తో ఒప్పందానికి జోనల్ కమిషనర్‌కు అనుమతి.
- జూలై 31,2023 నెలల జిహెచ్ఎంసికి వచ్చిన ఆదాయ వ్యయ నివేదికకు కమిటీ ఆమోదం.

# కాంగ్రెస్ డిక్లరేషన్లు ఓ మాయ

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా?

## రాహుల్‌గాంధీ అవుట్ డేటెడ్ నాయకుడు

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మవద్దు

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత


జగిత్యాలో సభలో గొర్రెను ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో ప్రకటించిన డిక్లరేషన్ హామీలు వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా,దేశంలోని ముఖ్యమైన అంశాలపై ఏ వైఖరి లేని ఏకైక పార్టీ కాంగ్రెస్సే నని,కీలకమైన అంశాలపై మౌనం వహించడం తగదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బుధవారం జగిత్యాలలోని నిజామాబాద్ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్‌లో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాహు ల్‌గాంధీ అప్‌డేట్స్ లేని అవుట్ డేటెడ్ నాయకుడని ధ్వజమెత్తారు.రాహుల్‌గాంధీకి ఆలోచన లేదని,సిఎం కెసిఆర్ వేగాన్ని రాహుల్‌గాంధీ అందుకోలేరని అన్నారు. కేంద్రంలో ప్రదాన మంత్రి నరేంద్రమోడీని రాహుల్‌గాంధీ ఆపలేకపోతున్నారు కాబట్టే జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశామన్నారు.ఇటీవల రాహుల్‌గాంధీ,మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చిపోడు పట్టాలు ఇస్తామంటున్నారని, మనం మొన్ననే అన్ని పోడు పట్టాలు ఇచ్చామని,వీరు అప్‌డేట్ కారా అని ప్రశ్నించారు.దళితులకు మార్కెట్ కమిటీ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తామని దళిత డిక్లరేషన్‌లో ఎక్కడైనా పెట్టారా అని నిలదీశారు.మనం దళిత బంధు కింద రూ.10 లక్షలు ఇస్తుంటే వారు రూ.12 లక్షలు ఇస్తామని అంటున్నారని కాపీ కొట్టడానికి కూడా తెలివి ఉండాలని మండిపడ్డారు.డిక్లరేషన్ల పేరిట తెలంగాణలో ఇచ్చిన హామీలను ఇతర రాష్ట్రాల్లో కూడా ఇచ్చారా అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాత రాష్ట్రానికి రావాలని సూచించారు.కాంగ్రెస్‌కు ప్రజలు పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అవినీతిలో కూరుకుపోయినందుకు దేశవ్యాప్తంగా ఆ పార్టీ తిరస్కరణకు గురయ్యిందని స్పష్టం చేశారు.దేశంలో తిరస్కరించిన పార్టీని మనం నమ్ముదామా అని ప్రశ్నించారు.గతంలో ప్రతి రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు నాలుగైదు రాష్ట్రాలకే పరిమితమయ్యిందని చెప్పారు.ప్రజలను పీక్కతినడానికి వచ్చేవాళ్లే కాంగ్రెస్ నేతలని మండిపడ్డారు. వికలాంగులకు తెలంగాణలో నెలకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తుంటే కర్నాటకలో రూ.400,గుజరాత్‌లో రూ.1250,రాజస్థాన్‌లో రూ.750,చత్తీస్‌ఘడ్‌లో రూ.500,ఉత్తరప్రదేశ్‌లో రూ.1000,మహారాష్ట్రలో రూ.300,మధ్యప్రదేశ్‌లో రూ.300,ఒరిస్సాలో రూ.200 మాత్రమే ఇస్తున్నారని,తెలంగాణలో ఇస్తున్న దానికి రాష్ట్రం కూడా దరిదాపుల్లో లేదని అన్నారు.తమకు అధికారం ఇస్తే పెన్షన్ మొత్తాన్ని మరింత పెంచుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని,ఇది కన్నతల్లికి అన్నం పెట్టరు కానీ చిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తామన్నట్లుగా ఉందని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను గత ఎన్నికల్లో కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీలోకి ఎల్ రమణ రావడంతో వెయ్యి ఏనుగు బలం వచ్చిందని చెప్పారు.జీవన్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నాయని,కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలు నమ్మవద్దని,మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల పట్టణంలో ప్రతి ఒక్క కుల సంఘానికి స్థలం ప్రభుత్వ తరుపున ఇస్తామని ప్రకటించారు.ప్రతి ఒక్క సంఘానికి జాగా వస్తుందని తెలిపారు. మహిళా సంఘాలకు కూడా రెండెకరాల స్థలంలో భవనం నిర్మించడానికి చొరువ చూపాలని మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కవిత కోరారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా తెలంగాణ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని 9 సంవత్సరాలలో రోడ్లు చెరువులు రిజర్వాయర్‌తో పాటు ఆసుపత్రులు పాఠశాలలు,దేవాలయాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు.దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మున్సిపల్ చైర్మన్లు జెడ్పిటిసిలు,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా మేనిఫెస్టో రూపకల్పన

## గాంధీభవన్‌లో టోల్‌ఫ్రీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## టిపిసిసి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు

### హాజరైన సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క


బుధవారం గాంధీభవన్‌లో సమావేశమైన టిపిసిసి మేనిఫెస్టో కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు సంభవించేలా ప్రజావసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా మేనిఫెస్టో రూపకల్పన చేస్తామని టిపిసిసి మేనిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.బుధవారం గాంధీభవన్‌లో టిపిసిసి మేనిఫెస్టోకమిటీ సమావేశం చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క హాజరైనారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్‌లో ప్రజల అవసరాలు గుర్తించామని వాటికి కూడా మెనిఫెస్టోలో ప్రాధన్యత శ్రీధర్‌బాబు ఇస్తారని తెలిపారు. మాజీ ఐఎఎస్ అధికారి సోషల్ డెమొక్రటిక్ ఫోరం ప్రతినిధులు విద్యావ్యవసాయం విధానాలు రూపకల్పన చేసే విధానం వివరించారు. తెలంగాణలో అవినీతి నిర్మూలన, కులగణన ఉపాదికల్పన అంశాలపై వివరణాత్మక నివేదక అందజేశారు. సిడబ్ల్యుసి సభ్యులు దామోదర రాజ నర్సింహ మాజీ టిపిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు మాజీ ఎంఎల్‌ఏ కెఎల్‌ఆర్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్,కేంద్ర మాజీ మంత్రి బలరామ్ నాయక్ పాల్గొని మేనిఫెస్టో స్పృశించే అంశాలపై సుదీర్ఘమైన మేధోమ థనం జరిపారు. అనంతరం మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు విలేఖరులతో మాట్లాడుతూ ప్రజల ఆంక్షలు ఆశయాలకు అనుగుణంగా పరిపాలన చేయడానికి వారి నుంచి సూచనలు తీసుకుంటామని దాని కోసం గాంధీ భవన్‌లో టోల్‌ఫ్రీకాల్ సౌకర్యంతో ఒక కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తామని బాబు తెలిపారు.


# కాంగ్రెస్ భవన నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డు అనుమతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** ఎట్టకేలకు కాంగ్రెస్ భవన నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డు అనుమతులు ఇచ్చింది. దాదాపు ఏడాదిగా తాత్సారం జరుగుతున్న ఈ వ్యవహారంకు మేనెలలో బోర్డు తీర్మానం ఆమోదించింది. దీనికి సంబంధించిన పత్రాలు మంగళవారం జారీ చేసింది. టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షుడు మల్లురవి, బోర్డు కార్యాలయంకు వచ్చి పత్రాలను బుధవారం అందుకున్నారు. 15 ఏళ్ళక్రితం దివంగతముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీకి కెటాయించిన స్థలంలో భవన నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయి. కంటోన్మెంట్‌లో ప్రత్యేక ఆహ్వానితులుగా వున్న రేవంత్‌రెడ్డి గత ఏడాది సెప్టెంబర్ 29న కంటోన్మెంట్ బోర్డు సమావేశంకు హాజరై ప్రతిపాదన చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న , బిజెపి నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ అభ్యంతరం తెలుపడంతో పెండింగ్‌లోపెట్టారు.

# రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

## దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను ఓడిస్తాం

### వంచిత్ బహుజన ఆఘాడి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్


ప్రసంగిస్తున్న వంచిత్ బహుజన ఆఘాడి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్దంగా ఉండాలని వంచిత్ బహుజన్ ఆఘాడి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి తమ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వంచిత్ బహుజన్ ఆఘాడి పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలను ఓడిస్తామని స్పష్టం చేశారు. తాము గెలిచినా, గెలవకున్నా గెలిచే వారిని మాత్రం ఓడిస్తామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కులాన్ని, మతాన్ని అడుపెట్టుకుని ఓట్లు దండుకునే పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ,ఎస్టీలను బిచ్చగాళ్లను చేస్తూ ఓట్లను దండుకుంటున్నాయని విమర్శించారు. ఓట్లను మద్యం, డబ్బులకు అమ్ముకోకుండా నిజాయితీగా బలహీనవర్గాల వారికి వేయాలని కోరారు. వంచిత్ బహుజన అఘాడి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను ఖతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంచిత్ బహుజన అఘాడిపార్టీ యువజన అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్, జెన్ను సాంబయ్య, సిద్దోజి, ఏపీ బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిరుపతిరావు, మహిళా నాయకురాలు గాదె రజిత, కొప్పుల రామారావు, దీపక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టూర్ ఫొటో : ప్యారిస్‌లో రామ్‌చరణ్, ఉపాసన

### బాలనటుడు నుంచి హీరోగా...

## కెరీర్‌లో 20 ఏళ్లు కంప్లీట్

బాలనటుడిగా.. కెరీర్ మొదలుపెట్టి విశ్వకార్తికేయ నేటితో 20 ఏళ్ల పూర్తి చేసుకున్నారు. బాలకృష్ణ, రాజశేఖర్, బాపు, రాజేంద్రప్రసాద్ ఇలా ఎంతో మంది వద్ద చైల్డ్ ఆర్టిస్టుగా పనిచేశాడు.. బాలనటుడిగా దాదాపు 50కి పైగా చిత్రాల్లో నటించార.. ఆయన నటించిన చిత్రాల్లో గోరింటాకు, జానకి వెడ్స్ శ్రీరామ్, విష్ణు, లేత మనసులు, శివశంకర్, అదినాయకుడు, వంటివి ఉన్నాయి.. నంది అవార్డు, అంతర్జాతీయ అవార్డుల సొంతం చేసుకున్నారు. జైసేన చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చారాయన.. ఇపుడు



కలియుగదైవం పట్టణంలో అంటూ ఓ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ప్రొడక్షన్స్ అధినే తలు డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి, జీ మహేశ్వరరెడ్డి , కట్టం రమేష్ సంయుక్తంగా కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఈ మూవీలో ఆయూష్ పటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రమాకాంత్‌రెడ్డి ఈసినిమాతో దర్శకు డిగా పరిచయం అవుతన్నారు. ఇప్ప టికే రిలీజ్ అయినటైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. సింగిల్‌షెడ్యూల్‌లోనే సినిమాను పూర్తి చేయబోతున్నారు. కాగా,ఎన్త్ అవర్.. అనే పాన్‌ఇండియా మూవీలో విశ్వకార్తికేయ ఇపుడు ఫుల్ బిజీగా ఉన్నారు. యాక్షన్ అడ్వెంచర్‌గా ఉండనుంది. రాజు గుడిగుంట్ల దర్శక, నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## 'అష్టదిగ్బంధనం' ట్రైలర్ రిలీజ్

ఎంకెఎకెఎ ఫిలిం ప్రొడక్షన్ సమర్పణలో బాబా పిఆర్ దర్శకత్వంలో మనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం అష్టదిగ్బంధనం... సూర్య , విషిక జంటగా నటించారు.. ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు సాయి



రాజేష్ ముఖ్యఅతిథిగా ట్రైలర్‌ను విడుదల చేశారు. సినిమా ఈనెల 22న విడుదల కానుందని తెలిపారు. టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు మంచి సస్పెన్స్ ఉందన్నారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత మనోజ్‌కుమార్, దర్శకుడు బాబా పిఆర్. హీరోసూర్య, హీరోయిన్ విషిక తదితరులు మాట్లాడారు.

## 'రాక్షస కావ్యం' నుంచి అమ్మ పాట లిరికల్ సాంగ్

అభయ్ నవీన్, అన్వేస్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాక్షస కావ్యం. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ ఫింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్‌పై దామురెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు.. నవీన్‌రెడ్డి,



వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్... ఈచిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు.. అక్టోబర్ 6న ఈసినిమా ప్రేక్షకు ల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. తాజాగా సినిమా నుంచి అమ్మపాట లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. మిట్టపల్లి సురేందర్ సాహిత్యం అందించారు. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించారు. కొత్త తరహా చిత్రంగా ఉండనుంది అక్టోబర్ 6న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.




## 'అతిథి' వెబ్‌సిరీస్ ప్రీరిలీజ్ ఈవెంట్

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్‌లో నటించిన వెబ్‌సిరీస్ అతిథి.. రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. యాక్టర్



రవివర్మ, యాంకర్ వెంకీ కాకుమాను. దర్శకుడువైజీ భరత్, సినిమాటోగ్రాఫర్ మనోజ్, హీరోయిన్ సియా గౌతమ్, సంగీత దర్శకుడు కపిల్, హీరోయిన్ అవంతిక మిశ్రా, హీరో వేణు మాట్లాడారు.

## 'తంతిరం' మూవీ రిలీజ్ డేట్

కొంతకాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండాకంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టిస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన చిత్రం తంతిరం... తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది... ఈ తంతిరం హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథా చిత్రంగా, భార్యభర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. ఉత్కంఠ



రేకెత్తిస్తూ రక్తి కట్టిస్తుంది... థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో నవతరం నటీనటులతో తీసిన సినిమా కంటెంట మాత్రమే నమ్మిన నిర్మాతఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.. దర్శకుడు మాట్లాడుతూ,టీం అంతా కష్టపడిందన్నారు. ప్రియాంక శర్మ మాట్లాడుతూ, నా లైఫ్‌లో చాలా పెద్ద మూవీ అవుతుందన్నారు.. అందరినీ అలరిస్తుందన్నారు.శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ,ఈ సినిమా ప్రతిఒక్కరికీ గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ, ఈనెల 22న విడుదల అవుతుందన్నారు.

## విక్రాంత్ 'స్పార్క్ లైఫ్' సాంగ్

విక్రాంత్, మెహరీన్ ఫిర్జాదా, రుక్సార్ థిల్లాన్ నటించిన భారీ బడ్జెట్ మూవీ స్పార్క్ లైఫ్... యాక్షన్‌థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది..హీరోగా నటిం చటంతో పాటు విక్రాంత్ కథ ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మించారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబో తోంది. మలయాళ దర్శకుడు హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా మొదటి పాటను విడుదల చేశారు. విశాఖలో ఓ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. విక్రాంత్, రుక్సార్‌పై ఈపాటను చిత్రీకరించారు.విజువల్‌గా చాలా బాగుంది.



టీజర్ ఇప్పటికే అంచనాలను పెంచేసింది. నవంబర్ 17న ఈచిత్రం విడుదల కానుంది. షూటింగ్ పూర్తిచేసుకుంది. గురు సోవసుందరం విలన్‌గా నటిస్తున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యంగార్ నటిస్తున్నారు.తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కాబోతోంది.

## 'చాంగురే బంగారు రాజా' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్‌లో మరో కాన్సెప్ట్ చిత్రం చాంగురే బంగారు రాజా.. సెప్టెంబర్ 15న విడుదల కానుంది... సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఫ్రేమ్‌బైఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు.కార్తీక్ రత్నం హీరోగా నటిస్తున్నారు.. గోల్డీ నిస్సీ హీరోయిన్...ఈసందర్భంగా హీరోయిన్ గోల్డీ నిస్సీ మీడియాతో మాట్లాడారు.. నేను తెలుగమ్మాయిని.. ఇంజనీరింగ్ చదువుకునే రోజులు నుంచి నటనపై ఆసక్తి ఉండేది. కొన్ని షార్ట్‌ఫిల్మ్స్ చేశాను. సినిమా



ఆడిషన్స్ ఇచ్చాను. రవితేజగారి ప్రొడక్షన్‌లో సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్నపుడు వెళ్లాను. అందులో సెలక్ట్ అయ్యాను.. ఇది నా తొలి బిగ్ చిత్రం. మా అమ్మ చాలా ప్రోత్సహించింది.ఇందుకు ఆమెకు థాంక్స్ చెప్పాల్సిందే.. ఇందులో అన్ని పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. నా పాత్ర మొదటి నుంచి చివరి వరకూ ట్రావెల్ అవుతుంది. నలుగురి కోణంలో చూపించే కథ. ఇందులో అన్నీ పాత్రలు కీలకంగా ఉంటాయి. రవితేజగారి నిర్మాణంలో సినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నాను.. ఇందులో నాపాత్ర కూడ చాలా బాగుంటుంది. భవిష్యత్‌లో మంచి కంటెంట్ ఉన్న కథలు వస్తే అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. షూటింగ్ పూర్తయ్యాక రవితేజ గారిని కలిశాక ఏం మాట్లాడలేకపోయాను. ఆయన మాత్రం సినిమా చూశాను అందరూ చాలా బాగా చేశారని అన్నారు.. నువ్వు కొత్త అయినా భయం లేకుండా నటించావ్ అని మెచ్చుకున్నారు.. చాలా ఆనందంగా అన్పించింది. నటిగా ప్రయోగాత్మక చిత్రాలు చేయాలని ఉంటుంది.. అన్ని రకాల పాత్రలతో అలరించాలని ఉంది.

**విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు 1. ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది...ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈనెల 29న ఈచిత్రం విడుదలకానుంది.. డిఓపీగా పనిచేసిన స్టార్ సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు మీడియాతో మాట్లాడారు.**

## నా కెరీర్‌లో గర్వంగా చెప్పుకునే సినిమా

**పెదకాపు 1కథ విన్నపుడు ఏం అన్పించింది?**

శ్రీకాంత్ అడ్డాల తొలిచిత్రం కొత్తబంగారు లోకం చేసేటపుడు మా జర్నీ మొదలైంది. అప్పటి నుంచి ఆయన తనుచేసే కథ గురించిచెప్తారు.. కలిసి చేద్దామని అనుకుంటాం. కానీ డేట్స్ కుదరవు.. పెదకాపు1 వచ్చే సరికి, కొత్తబంగారు లోకంలా ఇదొక డిఫరెంట్ మూవీ.ఎలాగైనా కలిసి చేయాల అవసరమైతే మీ కోసం వెయిట్ చేస్తానని



శ్రీకాంత్ అన్నారు.. అయితే నారప్పతో ఆయనలో ఒక కొత్త ట్రాన్స్‌పర్మేషన్ వచ్చింది.. పెదకాపు 1 కథ చెప్పినపుడు కూడ ఇపుడు ట్రైలర్‌లో ఏది చూశామో అంత ఇంటెన్స్‌గా చెప్పారు.. ఇందులో తన నటన కూడ మొదలుపెట్టారు. శ్రీకాంత్ ఇలాంటి ఒక సినిమా డైరెక్టర్ చేసి ఇలాంటి అవుట్‌పుట్ ఇవ్వటం ఒక కెమెరామెన్‌గా నాకు షాక్ ఇచ్చింది.

**ఇలాంటి యాక్షన్ సినిమాలకు డిఓపీగా మీరు కూడా కష్టపడాల్సివస్తుంది కదా?**

కష్టం అనే మాట నేను వాడనండి. పనిచేయటం నాకు చాలా ఇష్టం. నేనే చాలా కష్టపడి పనిచేస్తాను. ఈ కథ కొత్త ప్యాట్రన్, కొత్త కలర్స్, మేకింగ్‌ను డిమాండ్ చేసింది. ఇది నాకు సవాల్‌గా అన్పించింది.

**ట్రైలర్ చూసినపుడు విజువల్‌గా చాలా ఇంపాక్ట్‌గా ఉన్నాయి? ఇలాంటి బెస్ట్ అవుట్‌పుట్‌కి కారణం?**

ఈ విషయంలో క్రెడిట్ దర్శకుడిదే. దర్శకుడిహెల్ప్‌తోనే ఇలాంటి అవుట్‌పుట్ వస్తుంది.. కొత్త బంగారులోకం విజువల్‌కి కూడ ఇలానే మాట్లాడారు.. .చాలా బాగా తీశారని మెచ్చుకున్నారు తర్వాత నేనుచేసిన సినిమాకు అలా మాట్లాడలేదు..మళ్లీ ఇపుడు శ్రీకాంత్‌తో చేసిన గురించి ఇలా మాట్లాడుతున్నారు.. ఇందులో తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే నా గొప్పదనం కంటే డైరెక్టర్ విజన్ ముఖ్యం.

**మీరు స్టార్‌హీరోలతో చేశారు కదా.. విరాట్‌తో చేయటం ఎలా అన్పించింది?**

హీరోస్థానానికి ఎపుడూ గౌరవిస్తాను.. నాకు కథానాయకుడు ముఖ్యం... చిన్నాపెదనద అని కాదు.. ఒక కథతోనాయకుడు గానే చూసాను. ఆ కథానాయకుడు ఎలా ఉండాలో కెమెరామెన్‌గా నాకొక విజన్ ఉంటుంది.. విరాట్‌తో పనిచేస్తున్నపుడు తనుకొత్తవాడు అనే ఫీలింగ్ రాలేదు. అనుభవం ఉన్న నటుడిగానే చాలా అద్భుతంగా చేశాడు.

**ఈ సినిమా షూటింగ్ చేస్తున్నపుడు మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన అంశాలు ఏంటి?**

చాలా ఉన్నాయి... మీరు ట్రైలర్‌లో చూస్తే ఒక అమ్మాయి ఎండిపోయిన చెట్టుకు హ్యాంగ్ చేయబడి కన్పిస్తుంది.. సినిమాలో ఆ సన్నివేశం చాలా కీలకంగా ఉంటుంది. రెండు ఎకరాల పొలం అంది..మొత్తం బురదతో ఉంది. అక్కడ ఒక ఎండిపోయిన చెట్టు పెట్టటం పెద్ద టాస్క్ . ఆ బురదలో క్రేన్‌లు పనిచేయవు.. ఒక చెట్టుని మనుషులు మోయటం ఇంపాజిబుల్ మరి ఎలా పెట్టామనేది మీరు సినిమా చూసిన తర్వాత చెప్తా.

## 'దిల్‌సే' విజయం సాధిస్తుంది: బాబీ కొల్లి

రాజా విక్రమ్ ప్రధాన పాత్రలో భరత్‌నరేన్ దర్శకత్వంలోశ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీధం మరిసా నిర్మించిన చిత్రం దిల్‌సే... ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. స్టార్ డైరెక్టర్ బాబీ కొల్లి ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు భరత్ నరేన్ యూనిక్ లవ్‌స్టోరీతో తెరకెక్కించారు. కాన్సెప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంది.



మాస్క్ వేసుకున్న అమ్మాయి ఎవరు ? అనేక్యూరియాసిటీ కల్గిస్తోంది. రాజా విక్రమ్ చక్కటి ప్రతిభకను కనబర్చారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు. టీం చాలా కష్టపడిందన్నారు. రాజా విక్రమ్ మంచినటుడిగా ఎదుగుతాడని అన్నారు. భరత్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో రాజా విక్రమ్, దర్శకుడు భరత్ మాట్లాడుతూ, సినిమా కచ్చితంగా అందరికీ రీచ్ అవుతుందన్నారు.



## చిన్న పొరపాట్లతో పెద్ద అనారోగ్యం

ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అల వాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించు కోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్దుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగు తుంది. వీటిని ఆపా లంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑

# పేదపిల్లల విద్యాభివృద్ధి సేవలో..

**భర్తతో జీవితం మాత్రమే పంచుకోలేదావిడ. ఆయన సేవనీ పంచుకున్నారు. అందుకే ఆయన చనిపోయినా ఆ ఆశయాన్ని బతికిస్తున్నారామె. ఉన్నదాంట్లో కాదు. ఉన్నదంతా సేవకే వెచ్చిస్తున్నారు. పిల్లలు బాగుంటే.. సమాజానికే కదా మేలంటూ విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు ఇరుకు గిరిజాదేవి.**

పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరమవ్వకూడదు. వసతులు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ రాణిస్తారని బలంగా నమ్ముతారు గిరిజాదేవి. అందుకే విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈవిడది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అదుర్రు గ్రామం. ఆర్టీసీలో సూపర్‌వైజర్‌గా చేసి, ఉద్యోగ విరమణ చేశారు. ఈమె భర్త ఐ.ఎల్.నారాయణ ఎఎస్పీగా పనిచేశారు. సంపాదనలో కొంతభాగం సేవకి ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థికసాయం చేసేవారు. పదవీ విరమణ అనంతరం కూడా సాయాన్ని ఆపలేదు. అప్పటిదాకా ఆయన నిర్ణయానికి తోడ్పాటు నిస్తున్న గిరిజాదేవి 2013లో భర్త చనిపోయాక ఆ బృహత్కార్యాన్ని తను కొనసాగిస్తూ వచ్చారు.

**ఇల్లు అమ్మి....** ఈ దంపతులకు పిల్లల్లేరు. పేద విద్యార్థులనే కన్నబిడ్డలుగా భావిస్తున్నారామె. ఆయన సంపాదనలో కొంత వెచ్చిస్తే గిరిజాదేవి మాత్రం ఉన్నదంతా ధారపోస్తున్నారు.కాకినాడలో ఉన్న డాబా ఇల్లు. బంగారం ఆస్తి అమ్మేసి, అద్దె ఇంటికి మారారు. ఆ వచ్చిన సొమ్ము మొత్తాన్ని సేవకే వినియోగిస్తున్నారు. భర్త పేరిట 'ఐ.ఎల్.నారాయణ ట్రస్టు' ప్రారంభించి.. సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదుర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలకు ఇటీవల రూ.40 లక్షలతో ఆరు తరగతి గదులతో అదనపు భవనాన్ని నిర్మించారు. గతంలోనూ రూ.10 లక్షలతో సైన్సు బోధన కోసం ఓ భవనాన్ని కట్టించి ఇచ్చారు. ఏలూరు పోలీస్ క్వార్టర్స్‌లో రూ.16 లక్షలతో విద్యార్థుల కోసం శాశ్వత వసతి సౌకర్యాన్ని కల్పించారు. కాకినాడలోని ఓ ఆధ్యాత్మిక కేంద్రానికి రూ.12 లక్షలు విరాళం ఇచ్చారు. ఏటా కొంతమంది పేద విద్యార్థులను ఎంపిక చేసి, వారి విద్యాభ్యాసానికయ్యే ఖర్చు భరిస్తున్నారు.





**విద్యా సేవకే...** మా వారు విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చేవారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచారు. ఆయన చలవతో కొందరు చదువు పూర్తిచేసి మంచి స్థాయికి చేరగలిగారు! మా వారి ఆశయాన్ని నేను కొనసాగిస్తున్నా. ప్రతి నెలా వచ్చే ఫింఛనులో కొంత భాగాన్ని కూడా విద్యాభివృద్ధికే వెచ్చిస్తున్నా. మావారి స్వగ్రామంలోనూ, ఉద్యోగ విరమణ చేసిన ప్రాంతంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కోసం శాశ్వత భవనాల నిర్మాణాలు చేపట్టా. నా నిర్ణయానికి అందరి సహకారమూ తోడవ్వడం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. విద్యార్థులకు సాయం చేస్తే అది వారొక్కరికే ఉపయోగపడదు. సమాజాభివృద్ధికీ సాయమవుతుందని నమ్ముతా. విద్యకే కాదు.. మానసిక ప్రశాంతతనిచ్చే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు కూడా కొంత వెచ్చిస్తున్నాను. ఊపిరి ఉన్నంతవరకూ విద్యాభివృద్ధికి నిరంతరాయంగా సేవలందించడానికి నా వంతు కృషి చేస్తానంటారు 63 ఏళ్ల గిరిజాదేవి. విరాళాలు, భవనాలు కట్టించి ఊరుకోరామె. పాఠశాలకొచ్చి పిల్లలతో గడుపుతుంటారు. వారితో ప్రేమగా మాట్లాడుతూ చదువు గొప్పదనాన్ని చెబుతారు. వారి కలలు, ఇబ్బందుల గురించి తెలుసుకుంటారు. లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటిని సాకారం చేసుకోవాలంటూ ప్రేరణ కలిగిస్తుంటారు. వారి అవసరాలను తెలుసుకొని ఎవరికీ తెలియకుండా చేసే సాయాలూ ఎన్నో ఇంత చేస్తున్నారు కదా. అని ఎవరైనా పొగడబోతే మాత్రం 'ఇదంతా నా పిల్లల శ్రేయస్సు కోసమే కదా' అనేస్తారు. నిరాడంబరతకు ప్రాధాన్యమిచ్చే గిరిజాదేవి ఆ సేవల గురించి ఎక్కడా ప్రస్తావించడానికి ఇష్టపడరు. సేవకు ప్రచారమెందుకు? నా భర్త ఆశయాలను ఇలా నెరవేస్తున్నానంతే.. ఇందులో నా గొప్పదనం ఏముంది. అనే ఆవిడ సత్కారాలు చేస్తామంలూ ఎందరొచ్చినా సున్నితంగా తిరస్కరిస్తారు. ❑

## వీటితో కేన్సర్ దూరం







ఉల్లిగడ్డలు, అరటి, వెల్లుల్లి వంటి ప్రీబయాటిక్స్‌తో కేన్సర్ పెరుగుదలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో పై పదార్థాల కారణంగా ప్రీబయాటిక్స్ వల్ల వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం అయిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. శరీరంలోని కేన్సర్ కణాల పురోగతిని ఇవి నియంత్రించినట్లు క నుగొన్నారు. కణితి నిరోధక ఇమ్యూనిటీని పెంచడం ద్వారా ప్రీబయాటిక్స్ క్యాన్సర్ వృద్ధిని అడ్డుకుంటాయని తొలిసారిగా పై పదార్థాలను చేర్చుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతందని వారు అంటున్నారు. ఇక ప్రీబయాటిక్స్ నీర్ణవ్యవస్థలో మంచి బాక్టీరియాకు దోహదకారిగా ఉంటాయని ఎముకలు బలం పుంజుకునేందుకు అవస రమైన కాల్షియమ్‌ను శరీరం సంగ్రహించేందుకు అను కూలంగానూ పనిచేస్తాయని కూడా వారంటు న్నారు. ❑

## లక్ష్మీరూపం మగువకు హారం !





ధగధగ మెరిసే బంగారు నగ అమ్మాయి మెడలోకి చేరిందంటే లక్ష్మీకళ వచ్చేసినట్లే. కానీ, అచ్చంగా సిరుల తల్లి రూపాన్నే నగగా మార్చి వేసుకుంటే.. ఇంకెంత అందమో కదా! పసిడికి వజ్రాలు, తెలుపు రంగు రాళ్లను అద్ది చేసిన ఈ ఆభరణాలు అలాంటివే, బాగున్నాయి కదూ! శోభను తెచ్చిపెడుతోన్న ఇవి మీకూ చక్కగా నప్పేస్తాయి.

















**చెలి చిట్కా**

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

## కౌన్సెలింగ్ చేయించండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా రోజుల్లో చాల చిన్న వయసు లోనే అమ్మాయి లకు పెళ్ళిళ్ళి జరిగేవి. 20 ఏళ్ళ వయసుకే ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనే వాళ్లం. అయితే మా తరువాతి తరం అంటే మా కూతుళ్ళ కొడుకులు చదువుకోసం కొంత ఆలస్యంగా పెళ్ళిళ్ళు చేసుకున్నారు. అలాగే సమాజంలో పెళ్ళి చేసుకునే వయస్సు కొద్దిగా పెరిగింది. ఏది ఏమైనా అబ్బాయిలు, అమ్మాయిలు 25 సంవత్సరాలకు ముందే పెళ్ళిళ్ళు చేసుకునేవారు. ఇప్పుడు 30 ఏళ్ళ వయస్సు వచ్చినా చాల మంది పెళ్ళి చేసుకోవడం లేదు. కొద్ది శాతం మంది అసలు పెళ్ళీ వద్దంకున్నారు. కొందరు పెళ్ళి చేసుకోవడానికి భయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. మా రోజుల్లో ఎక్కువ మంది పిల్లలు ఉండేవారు. ఒకరు కాక పోయినా ఒకరు తల్లి తండ్రులను ఆఖరి దశలో చూసుకునేవారు. ఇప్పుడు ఒకరు లేక ఇద్దరు పిల్లలతో ఆపేస్తున్నారు. వారు విదేశాలకు వెళ్ళిపోతే వృద్ధ తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. మనవళ్లతో ఆడుకోవాలన్న ఆశలు తీరడం లేదు. ఆఖరి దశలో గొంతులోగుక్కెడు నీళ్ళుపోసే వాళ్ళు కరవవుతున్నారు. నా మనవరాలు పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. ఇద్దరు పిల్లలు అమ్మాయి చిన్న వయసులోనే చనిపోయింది. నా కోడలు ఒక్క పాపతో చాలనుకున్నది. ఇప్పుడు ఆమె పెళ్ళి వద్దనడంతో నా కొడుకు, కోడలు చాల బాధపడుతున్నారు. ఆమె ఎం.టెక్ చదివి ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాది. 30 ఏళ్ళ వయసు వచ్చినా పెళ్లి వద్దంటోంది. ఈ కాలం అబ్బాయిలకు నమ్మలేమంటోంది. అసలు పెళ్లంటేనే అయిష్టం అంటున్నది. ఈ నేపథ్యంలో 84 ఏళ్ల వయస్సు ఉన్న నేను కూడ బాధపడుతున్నాను. నా మనుమరాలిని ఎలా మార్చాలో తెలియడంలేదు. ఆమెకు ఎన్ని విధాలుగా చెప్పినా ప్రయోజనంలేక పోతున్నది. మాకు పదికోట్ల ఆస్తి ఉంది. నా మనవరాలుకూడ బాగా పొదుపు చేస్తున్నది. పెద్ద ఇల్లు ఉంది, సంపద ఉన్నప్పటికి ఇంట్లో ఎవరికీ సుఖం లేదు. పెళ్ళి చేసుకోకుండా ఒంటరిగా ఉంటే నా మనమరాలి ఆఖరి దశ చాల ఘోరంగా ఉంటుందన్న బాధ నన్ను వేధిస్తోంది. అయితే ఆమెను మార్చడానికి వీలుకావడం లేదు. మీరే ఏదైనా మార్గం చూపగలరు.

**- శాంతమ్మ, అనంతపురం.**

**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ తరంలో చాగా చిన్న వయస్సులో పెళ్ళి చేయడం మంచిదికాదు. అలా అని వయసు ముదిరిపోయేవరకు పెళ్ళి చేసుకోక పోయినా సమస్యలు వస్తాయి. ఇప్పటి పరిస్థితులను బట్టి 25 ఏళ్ళ వయస్సులో పెళ్ళి చేసుకోవడం చాలా మంచిది. ఉద్యోగం, కెరీర్ పేరుతో ఆలస్యం అయినా 30 సంవత్సరాలు దాటకుండా చేస్తే మంచిది అబ్బాయిలకు ఆలస్యం అయినా ఫరవాలేదు. అమ్మాయిల విషయంలో పలు సమస్యలు వస్తాయి. వయస్సు పెరిగే కొద్ది సంతానం కలిగే అవకాశాలు సన్నగిల్లుతాయి. అలాగే ఇతర సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఏ వయసులో ముచ్చట ఆ వయస్సులో తీర్చుకుంటే మంచిది. అయితే ఇప్పటి పరిస్థితులలో వివిధ కారణాల వల్ల పెళ్ళిళ్ళు ఆలస్యం చేస్తున్నారు. కొందరు సరైన సంబంధాలు వెదుకుతూ ఆలస్యం చేస్తున్నారు.



కొందరు జాతకాల పిచ్చిలోపడి వచ్చిన వాటిని అంతా వదిలేస్తున్నారు. కొందరు సమాజంలో జరుగుతున్న ప్రేమ వైఫల్యాలు, దాంపత్య కలహాలు చూసి విరక్తి పెంచుకుంటున్నారు. కొంత మంది భయం, ఆందోళన అనుమానం లాంటి మానసిక సమస్యల వల్ల పెళ్ళి వద్దనుకుంటున్నారు. మీ మనవరాలు భయపడుతున్నాదని భావించాలి. దానికి కారణం దాంపత్య జీవితం పట్ల ఆసక్తి సన్నగిల్లడం లేదా జడత్వం ఒక కారణం కావచ్చు. లేదా ఇంకేవైనా వ్యక్తిగత కారణాలు ఉండవచ్చు. కాబట్టి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. మానసిక సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత కారణం అయితే చికిత్స చేయించండి. ❑


**వ్యధ**

## గురుత్వాన్నిచ్చిన సాయి

**ఆధ్యాత్మికం**



**ఏ తండ్రి అయినా తన తనయుడు** తనను మించిపోవాలనే కోరుకుంటాడు. ఇక అధ్యాత్మిక పథంలో సద్గురువు తన శిష్యులు తనంటివారు కావాలని కోరుకుంటాడు. సాయి బాబా కాశీనాథ గోవింద ఉపాసనీని తనంతటివాడు కావాలని కోరుకున్నారు. ఉపాసనీ 14 అశ్వత్థ వృక్షాలను నాటు అని అంతరార్థ యుక్తంగా పలికారు. అంతే కాదు సాయిబాబా 1913 జూలై గురుపూర్ణిమ రోజున గురుత్వాన్ని కూడా ఇచ్చారు. సాయిబాబా ఆదేశానుసారం ఉపాసనీ ఖండోబా ఆలయంలో ఆధ్యాత్మిక సాధన చేస్తున్నాడు. సాయిబాబా తన భక్తురాలైన చంద్రాబాయి బోర్కరును పిలచి, ఖండోబా ఆలయంలో ఉంటున్న ఉపాసనీకి గురుసేవ చేసిరమ్మని పంపారు. సేవ అంటే గురువుగా సేవించటం. ఆమె మంచి మానసిక ధారుఢ్యముకల వ్యక్తి కనుకనే బాబా ఆమెను ఆ పనికి పురమాయించాడు. ఆమె పూజా సామాగ్రితో ఖండోబా ఆలయానికి వెళ్లి ఉపాసనీ పాదాల చెంత కూర్చున్నది. ఉపాసనీ ఆశ్చర్యపోయి 'నా పాదాలను తాకవద్దు. వెళ్లిపో' అన్నారు. సాయి తనకు ఇచ్చిన ఆజ్ఞను అవేమీ వద్దు. నా పదాలను తాకవద్దు, వెళ్ల ' అంటూ కసురుకుంటూ పాదాలను వెనుకకు తీసుకున్నాడు ఉపాసనీ. 'కసిరినా సరే, కొట్టినా సరే. నేను సాయి ఆజ్ఞను పాటించవలసినదే అంటే ఆమె, ఆయన పాదాలను తన వైపుకు త్రిప్పుకున్నది. ఉపాసనీకి కోపం హెచ్చి పిడికిలి బిగించారు. ఆమె స్వరం పెంచి ' ఈ పాదాలు, ఈ శరీరం మీవేనా? మీ పాదాలు, శరీరం మాకు చెందుతాయి. ఈ ప్రపంచానికి చెందుతాయి. మీరేమి చెప్పి వినును అని ఆయన పాదాలపై పుష్పాలు ఉంచి, నైవేద్యంగా పాలను సమర్పించింది. ఉపాసనీ శాంతించలేదు. ఆమె ఊరుకోలేదు. 'మీరేమి మాట్లాడవద్దు. నన్ను చేసేది చేయనివ్వండి. ఈ గురుపూర్ణిమనాడు నా చేత మీకు గురుపూజ ప్రారంభింపచేశారు సాయి. మీరు వద్దంటే ఆగుతానా?' అన్నది ఆమె. ఉపాసనీ శ్రీ సాయినాథుని ఉన్నత సృజన వ్యక్తిగానే గాక, దేశ, విదేశాలను కూడా రక్షించి సరియగు మార్గాన్ని నిర్దేశింపగల మహా మహోన్నతుడని పేరుగడించాడు. షిరిడీకి కూతవేటు దూరంలో గల సాకూరీలో సాయిచే నిర్దేశింపబడిన ఉపాసనీ గురువయ్యాడు ఆయన ఆశ్రమం సాకూరీలో ఉంది.



**- యం.పి.సాయినాథ్**



## ఐసిసి ర్యాంకుల్లో టాప్-10లో
# ముగ్గురు బ్యాటర్లు

**కొలంబో:** ఆసియాకప్‌లో చెలరేగుతున్న భారతక్రికెటర్లు ఐసిసి ర్యాంకింగ్‌లో పైపైకి వెళ్లారు. పురుషుల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్‌ఋంచి ముగ్గురు ఆటగాళ్లు టాప్10లో చోటు సాధించారు. పాకిస్థాన్‌నుంచి కూడా ముగ్గురు ఐసిసి ర్యాంకుల జాబితాలోచేరారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 863 రేటింగ్‌తో అగ్రస్థానంలో ఉంటే ఆసియాకప్‌లో రెండు అర్ధశతకాలుచేసిన భారత యువ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ 759 పాయింట్లతో రెండోస్థానానికి వచ్చాడు. ఇపుడు గిల్ బాబర్‌మధ్య రేటింగ్‌పాయింట్లు తేడా భారీగా తగ్గింది. పాకిస్థాన్‌పై అజేయశతకం బాదిన కోహ్లీ రెండుస్థానాలు పెరిగి ఎనిమిదోస్థానానికచేరుకోగా ఆసియాకప్‌లో వరుసగామూడు అర్ధశతకాలుచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మసైతం రెండుస్థానాలు మెరుగుపడి తొమ్మిదోస్థానానికి చేరాడు. ముగ్గురుభారత బ్యాటర్లు ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్10లో నిలవడం నాలుగున్నరేళ్ల తర్వాత ఇదే తొలిసారి. 2019జనవరిలో ధావన్, రోహిత్, కోహ్లీ టాప్10లో చోటు దక్కించుకున్నారు. పాక్ ఆటగాళ్లపరంగాచూస్తే ఇమాముల్ హక్ ఓస్థానం దిగజారి ఐదోర్యాంక్‌కు పడిపోయాడు. ఓపెనర్ ఫకర్‌జమాన్ మూడుస్థానాలు దిగజారి పదో ర్యాంక్‌కుపడిపోయాడు. ఆసియాకప్ సూపర్‌ఫోర్‌లో రెండు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసిన భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఐదుస్థానాలు మెరుగుపడి ఏడోస్థానానికిచేరాడు. హార్థిక్ పాండ్య నాలుగుస్థానాలు మెరుగుపడి వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరోస్థానానికి చేరాడు. పాక్ బౌలర్లలో హారిస్ రవూఫ్ 8స్థానాలు మెరుగుపడి 21వ ర్యాంకుకు చేరుకోగా నసీమ్‌షా 11 స్థానాలు పెరిగి 51వ స్థానంలో ఉన్నాడబు. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఐసిసి వన్డే బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

ఆట



## టిమ్‌కూక్‌తో సింధు సెల్ఫీ

**శాన్‌ఫ్రాన్సిస్కో:** కాలిఫోర్నియాలో జరిగిన యాపిల్ ఈవెంట్‌లో పాల్గొన్న బ్యాడ్మింటన్ స్టార్‌క్రీడాకారిణి పివిసింధు యాపిల్ సిఇఒ టిమ్‌కూక్‌తో కలిసి సెల్ఫీ తీసుకుంది. ఈ ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ ఈరోజు యాపిల్ ఈవెంట్‌లో మునిగిపోయాను. ఇదొక మరపురాని క్షణం, అద్భుతమైన యాపిల్‌పార్క్‌ను చూడటం మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మీరు ఎప్పుడైనా ఇండియాకు వస్తే కచ్చితంగా మీతో కాలిసి బ్యాడ్మింటన్ ఆడతాను. ధన్యవాదాలు టిమ్‌కుక్ ఎంతో ఉత్సాహం, ఆశ్చర్యం గొప్ప సంభాషణ మీతోఅని క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడంతో క్రీడాభిమానులు కామెంట్లుపెడుతున్నారు. టెక్ దిగ్గజంతో బ్యాడ్మింటన్ దిగ్గజం కలుసుకోవడం సంతోషఫించాల్సిన క్షణం ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు గొప్ప వ్యక్తులు హ్యాపీ మూవ్‌మెంట్ అంటూ రాసుకొచ్చారు.

## నేను తీసిన ఆ రెండు వికెట్ల క్రెడిట్ రాహుల్‌భాయ్‌దే: కుల్దీప్ యాదవ్

**కొలంబో:** టీమిండియా వికెట్‌కీపర్ కెఎల్‌రాహుల్‌కారణంగానే తనకు వికెట్లు దక్కాయని చైనామెన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ అన్నాడు. బౌలింగ్‌కంటే బ్యాటింగ్‌పై ఎక్కువఫోకస్‌పెట్టానన్నాడు. ఏదో ఒకరోజుతనబ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందిస్తానని ధీమాతో ఉన్నాడు. ఆసియాకప్ 2023లో తన స్పిన్‌తో ప్రత్యర్థులను ఇబ్బందిపెడుతున్న కుల్దీప్‌యాదవ్ టీమిండియాకుప్రధానబౌలర్‌గా మారిపోయాడు. పాకిస్థాన్‌తో ఐదు వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ శ్రీలంకతో నాలుగు వికెట్లు తీసి భారత విజయంలో కీలకపాత్రపోషించాడు. తన సూపర్‌బౌలింగ్‌తో లోస్కోరింగ్‌గేమ్‌లో టీమిండియాను గెలిపించాడు. ఆ తర్వాత మీడియాతో కుల్దీప్ మాట్లాడుతూ కెఎల్‌రాహుల్‌కు క్రెడిట్ ఇచ్చాడు. రాహుల్‌ప్లానింగ్ అద్భుతమని, గడచిన రెండు మ్యాచ్‌ల్లో నేను తీసిన కొన్ని వికెట్లు ఆతని సలహాలతోనే వచ్చాయన్నాడు. సమర విక్రమ స్టంపౌట్, పాకిస్థాన్‌తో షాదాబ్‌ఖాన్ వికెట్ రాహుల్ ప్లానింగ్‌వల్లే పడేసినట్లు చెప్పానడు. ఇద్దరం కలిసి ఉచ్చుబిగిస్తే ప్రత్యర్థి బ్యాటర్లు చిక్కుకోవాల్సిందేనని ఈక్రెడిట్ అంతా కూడా రాహుల్‌భాయ్‌దేనని అన్నాడు.

## వన్డేప్రపంచకప్‌కోసం అఫ్ఘాన్‌జట్టు రెడీ



**కాబూల్:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదో తేదీనుంచి ప్రారంభం కానున్న వన్డేప్రపంచకప్‌కోసం ఆప్ఘనిస్తాన్ తన జట్టును ప్రకటించింది. హష్మతుల్లా షాహిదీ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఐపిఎల్‌లో లక్నో సూపర్‌ఝెయింట్ తరపున ఆడిన పేసర్ నవీనుల్‌హక్ రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆశ్చర్యకర విషయం ఏంటంటే ఆసియాకప్‌లో మంచి ప్రదర్శనచూపించిన గుల్బాదిన్‌నౌఐబ్‌కు ప్రపంచకప్‌లో చోటు రాలేదు. మాజీ కెప్టెన్ కరీం జనత్, షరాపుద్దీన్ ఆష్రఫ్, సులేమాన్ సఫీలకు కూడా నిరాసే ఎదురయింది. రషీద్‌ఖాన్, మహ్మాద్‌నబీ, ముజిబుర్‌రెహ్మాన్, నూర్ అహ్మాద్‌లతో ఆఫ్ఘన్ స్పిన్ విభాగం బలంగా ఉంది. నవీనుల్‌హక్, ఫజల్‌ఫారూకీ అబ్దుల్ రెహమాన్, ఒమర్జాయ్‌పేస్ బౌలింగ్ బాధ్యతలు తీసుకుంటున్నారు. ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ తన తొలిమ్యాచ్ అక్టోబరు ఏడున బంగ్లాదేశ్‌తో ఆడనుంది. అక్టోబరు 11న భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లు ఢిల్లీలో తలపడతాయి. హష్మతుల్లా షాహిదీ, రెహ్మానుల్లా గుర్బాజ్ ఇబ్రహీం జద్రాన్, రియాజ్‌హాసన్, రహ్మాత్‌షా, నజీబుల్లా, జద్రాన్ మహ్మాద్‌నబీ, ఇక్రమ్ అలీఃల్, అజ్మతుల్లా, ఒమర్జాయ్ రషీద్‌ఖాన్, ముజిబుర్ రెహ్మాన్, నూర్ అహ్మాద్ ఫజల్ హాక్వీన్, ఫజల్ ఫారూఖీలు ఉంటారు.



## ఆసియా కప్ టోర్నీలో ఫైనల్‌మ్యాచ్‌పై ఉత్కంఠ

### భారత్ ప్యాక్‌మ్యాచ్‌లకే పోటీ తప్పదా?

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023టోర్నీలో హ్యాట్రిక్ విజయంతో దుమ్మురేపిన టీమిండియా మెరుగైన రన్‌రేట్‌తోఫైనల్‌కు వెళ్లింది. మరో మ్యాచ్‌ఫలితంతో సంబంధం లేకుండా ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన శ్రీలంక పాకిస్థాన్ మరో బెర్త్‌కోసం తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఈక్రమంలో ఇరుజట్లమధ్య గురువారం జరిగే మ్యాచ్‌కీలకంగా మారుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టేఫైనల్‌కు చేరుతుంది. వర్షంతో మ్యాచ్‌రద్దయితే మెరుగైన రన్‌రేట్ ఉన్న శ్రీలంక టోర్నీలో ముందంజవేస్తుంది. పాకిస్థాన్ శ్రీలంక చేతిలో ఓడిన బంగ్లాదేశ్ ఇప్పటికే ఇంటిదారిపట్టిన సంగతి తెలిసిందే. ఆసియాకప్ చరిత్రలో భారత్ పాకిస్థాన్ ఇప్పటివరకూ ఫైనల్‌లో ఆడలేదు.

టీమిండియా ఆరుసార్లు టైటిల్ గెలిచినా పాకిస్థాన్ రెండుసార్లు విజేతగా నిలిచినా ఇరుజట్లు ఫైనల్ ఆడలేదు. ఈటోర్నీ ప్రారంభానికిముందునిర్వహించిన మీట్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ స్పందిస్తూ ఈసారి గట్టిగా అనుకోండి అయిపోతుందని ఛలోక్తివేసాడు. భారత్‌ప్యాక్ ఫైనల్‌మ్యాచ్ ఆడాలంటే శ్రీలంక ఓటమి అవసరం. ఈటోర్నీలో రెండుసార్లు తలపడగా లీగ్‌మ్యాచ్ వర్షంతో రద్దయింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు చెలరగేడంతో పాకిస్థాన్ 228 పరుగుల తేడాతో చిత్తయింది. ముందురోజ శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. ఈమ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.1 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌట్ అయింది. అయినా కట్టుదిట్టమైన వ్యూహంతో 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కు వచ్చింది.

## పోటీ ఇవ్వకపోతే మ్యాచ్‌ఫిక్సింగా?

### పాక్ మీమ్స్‌పై షోయబ్ అక్తర్ ఆగ్రహం



**కొలంబో:** భారత శ్రీలంక మ్యాచ్‌ఫిక్స్ అయిందంటూ పాక్ అభిమానులుచేసిన ట్రోలింగ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. చెత్తవాగుడు ఆపి ఆటను అర్థంచేసుకోడం నేర్చుకోవాలని హితవు పలికాడు. ఆసియాకప్ 2023లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్4 మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. పాకిస్థాన్‌పై సెంచరీలుమోగించిన భారత్ ఆటగాళ్లు శ్రీలంకపై దారుణంగా విఫలం కావడంతో మ్యాచ్‌ఫిక్స్‌చేసారని ఆదేశ అభిమానులు ఆరోపించారు. పాక్‌ఫైనల్‌కు రావద్దని టీమిండియా కావాలనే ఓడిపోతున్నదని కామెంట్‌చేసారు. బ్యాటింగ్ విఫలం అయినా బౌలింగ్‌లో భారత్ సత్తాచాటి అసాధారణ విజయం అందుకుంది. దాంతో పాక్ అభిమానులు నోరుమూసుకున్నారు. ఈ ట్రోలింగ్‌పై షోబయ్ అక్తర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. అసలు పాక్ అభిమానులకు ఏమయిందో అర్థం కావడంలేదు. భారత్ మ్యాచ్‌ఫిక్స్‌చేసిందంటూ మీమ్స్ ట్రెండ్‌చేసారు. ఈమీమ్స్ చూసాక వీళ్లంతా బాగానే ఉన్నారా అనే సందేహం వస్తోందని, శ్రీలంక బౌలర్లు అసాధారణప్రదర్శనతో భారత్‌ను కట్టడిచేస్తే ఫిక్సింగ్ అని ఆరోపించడం భావ్యమేనా 20 ఏళ్ల వెల్లలాగే ఎలాంటి ప్రదర్శన ఇచ్చాడు బౌలింగ్‌లో ఐదు వికెట్లుతీసి బ్యాటింగ్‌లో 43 పరుగులుచేసింది గుర్తుకురాలేదా అని ఆగ్రహం వ్యక్తంచేసాడు. భారత్‌తరపున కుల్దీప్‌యాదవ్ నాలుగు వికెట్లు తీసి తన జట్టును గెలిపించాడు. రెండుజట్లమధ్యపోరు అద్భుతంగా ఉంది. పాక్‌జట్టు ఆటగాళ్లు పోటీ ఇవ్వలేకపోయారు. మన పేసర్లు సరిగ్గా ఆడలేదు. అప్పుడు ఇలాంటి ఫిక్సింగ్‌మాటలు ఎలా చెపుతారు అయితే తప్పకుండా పాక్ జట్టు పుంజుకుంటుందని అక్తర్ పేర్కొన్నాడు.

వాణిజ్యం

# స్థిరాస్తి రుణాలకు ఆర్‌బిఐ కొత్త గైడ్‌లైన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** తమకు రావాల్సిన డబ్బుల విషయంలో బ్యాంకులు ఎంత చురుకుగా ఉంటాయో, రుణాలు పొందిన వారిని కొన్ని సార్లు అలాగే తమ చుట్టూ తిప్పించుకుంటాయి. ఇలాంటి నిర్లక్ష్యాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాపర్టీ లోన్స్ విషయంలో వినియోగదారులకు అనుకూలంగా ఆర్‌బిఐ పెద్ద నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లోన్ చెల్లింపులు పూర్తయ్యాక ఆస్తి పత్రాలను సకాలంలో తిరిగి అందించకుంటే కస్టమర్లకు నష్టపరిహారం చెల్లించాలని రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఈ మేరకు కొత్త ఉత్తర్వులను బుధవారం జారీచేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పాటు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్, రూరల్ బ్యాంక్స్, సహకార బ్యాంకులకు కూడా ఆర్డర్స్ పంపింది. రుణ చెల్లింపులు పూర్తయ్యాక డాక్యుమెంట్లను ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు తిరిగి అందించడంలో జాప్యం చేస్తున్నాయని ఎక్కువగా ఫిర్యాదులను అందుకోవడంతో రిజర్వ్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బిఐ కోడ్ ఆఫ్ ఫెయిర్ ప్రాక్టీస్ ప్రకారం కస్టమర్ ప్రాపర్టీ లోన్ వాయిదాలు పూర్తి చెల్లింపు తర్వాత వెంటనే ఆస్తిపత్రాలను పొందాలి. ఇకపై రుణ సంస్థలు లోన్ సెటిల్‌మెంట్ తర్వాత 30 రోజుల్లోపు కస్టమర్లకు ఒరిజినల్ డాక్యుమెంట్లను తిరిగి అందించాల్సి ఉంటుంది. కస్టమర్లు తమ సౌకర్యం ప్రకారం బ్రాంచ్ నుంచి పత్రాలను పొందవచ్చు. లోన్ మంజూరు సమయంలో బ్యాంకులు ఇచ్చే లేఖలో డాక్యుమెంట్ పత్రాలను ఎప్పుడు తిరిగి అందిస్తారనే తేదీని, డాక్యుమెంట్లు కలెక్ట్ చేసుకోవాల్సిన స్థలాన్ని బ్యాంకులు ముందుగానే సూచించాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. రుణ గ్రహీత మరణించినప్పుడు చట్టపరమైన వారసులకు వాటిని తిరిగి ఇచ్చే విధానాన్ని నిర్ణయించాలని తెలిపింది. అలాగే ప్రాపర్టీ లోన్ పూర్తిగా చెల్లించిన 30 రోజుల్లోపు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లను 30 రోజుల్లోగా తిరిగి అందించడంలో బ్యాంకు, ఫైనాన్స్ సంస్థవిఫలమైతే కస్టమర్లకు లేటు చేసిన ప్రతిరోజుకూ రూ.5 వేలు పరిహారంగా చెల్లించాల్సిందేనని రిజర్వ్ బ్యాంకు తన తాజా ఉత్తర్వుల్లో వెల్లడించింది.



## రాబడులు దాటేస్తున్న లీగల్ ఫీజులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఆర్థిక మాంద్యం చుట్టుముడుతుందన్న సంకేతాలతో ప్రపంచ దేశాల వృద్ధి రేటు మందగించింది. ఈ సమయంలో మంచి జోరు మీదున్న ఇండియా పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యల వల్ల గత నాలుగేళ్లలో దేశానికి ఇన్వెస్ట్‌మెంట్స్ వెల్లువెత్తాయి. ఇదే సమయంలో వివిధ రకాల ఖర్చులు ఆయాకంపెనీలకు గుదిబండగా మారినట్లు నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న వ్యాజ్యాలు, విలీనాలు, ఎక్విజిషన్ వల్ల దేశంలోని పలు కంపెనీల వృత్తిపరమైన, లీగల్ ఖర్చులు భారీగా పెరిగినట్లు ఏస్ ఈక్విటీ డేటా వెల్లడించింది. 2023లో 73 వేల కోట్ల మార్కును దాటినట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 23.4 శాతం పెరిగినట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 కంపెనీల మొత్తం లీగల్ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే 2019-2023 మధ్య 14.7 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. అదే కాలంలో రాబడిలోనూ 12.9 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 ఇండెక్స్‌లోని 29 కంపెనీల ప్రొఫెషనల్, లీగల్ రుసుములు రెట్టింపు అయినట్లు వెల్లడించింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఆదిత్య బిర్లా కేపిటల్ వంటి కంపెనీలు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పింది. ఇక దేశంలోని అతిపెద్ద కంపెనీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా అత్యధికంగా ఖర్చు చేశాయి. 2023లో టిసిఎస్ 21,337 కోట్లను ఎక్స్‌టర్నల్ కన్సల్టెంట్ల ఫీజుల కోసం వెచ్చించింది. ఇదే సమయంలో రిలయన్స్ ప్రొఫెషనల్ ఫీజులు కూడా 80శాతం పెరిగి 2,916 కోట్లకు చేరుకున్నాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలోని కంపెనీలు డేటా నిర్వహణ, గోప్యతా నిబంధనలు పాటించడంలో విఫలం కావడంతో ఆర్థికజరిమానాలు, వ్యాజ్యాల వల్ల చట్టపరమైన రుసుములు పెరిగే అవకాశం ఉంది. వీటికి తోడు రెగ్యులేటరీ ఫైలింగ్స్, బ్రోకరేజ్ సహా ఇతర ఖర్చులు అదనం. ఇవన్నీ కలిసి లీగల్ రుసుముల పెరుగుదలకు కారణం అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.



## ఫ్రీడమ్ సిప్‌తో మరింత రాబడి

**ముంబై, సెప్టెంబరు 13:** ప్రస్తుతం దేశంలో చాలా మంది తమ డబ్బును స్టాక్ మార్కెట్లలో ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో పెట్టుబడిగా పెట్టాలని చూస్తుంటారు. ఈ క్రమంలో మ్యూచువల్ ఫండ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. అలా సిప్ అనే పదం చాలా మందికి పరిచయమైంది. క్రమపద్ధతిలో కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడిగా పెట్టడాన్ని సిప్ అని పిలుస్తారు. ఇది ఆర్థిక క్రమశిక్షణను ప్రజలకు అలవాటు చేస్తుంది. పైగా చిన్న మొత్తంలో దాచుకోవడాన్ని ప్రోత్సహిస్తుంటుంది. సాధారణంగా ఈ పద్ధతిలో క్రమం తప్పకుండా నిర్దిష్ట తేదీన ముందుగా ఎంపిక చేసిన మొత్తాన్ని ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ మొత్తాన్ని ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు విత్‌డ్రా చేసుకునేందుకు కూడా వెసులుబాటు ఉంటుంది. ఇది సాధారణ సిప్ విధానం. అయితే ఇప్పుడు మనం ఫ్రీడమ్ సిప్ గురించి తెలుసుకుందాం. ఫ్రీడమ్ సిప్ అనేది మీ సాధారణ సిప్ ముగిసిన తర్వాత అమల్లోకి వస్తుంది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్‌డ్రావల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపి) అని రెండు భాగాలుంటాయి. ఉదాహరణకు మీరు 8 సంవత్సరాల పాటు ప్రతినెలా రూ.10వేలు పెట్టుబడి పెట్టాలని ఎంచుకుంటే, ఆ తర్వాత మీ ఎస్‌డబ్ల్యూపి ప్లాన్‌ని ఎంచుకునే అవకాశం ఉంటుంది. మీరు దానిని చేయకపోతే డిఫాల్ట్ ఎస్‌డబ్ల్యూపి ఆప్షన్ ఎంపికచేయబడుతుంది.

## అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు టాక్స్ రద్దు..


**వాషింగ్టన్, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్ర సమావేశానికి ముందు, భారత ప్రభుత్వం అమెరికన్ ఆపిల్స్ దిగుమతిపై అదనపు సుంకాన్ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తడంతో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ క్లారిటీ ఇచ్చింది. ఈ నిర్ణయం స్థానిక వ్యాపారుల వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపదని మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా ఆపిల్స్ దిగుమతి తక్కువగా ఉన్నప్పటికీ 50శాతం బేస్ డ్యూటీని అలాగే ఉంచామని, అదనపు సుంకాన్ని మాత్రమే రద్దు చేశామని ప్రభుత్వం తన వివరణలో పేర్కొంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి పీయూష్ కుమార్ మాట్లాడుతూ, ఏదైనా నిర్ణయం ప్రతికూల ప్రభావాన్ని చూపితే, స్థానిక ఆపిల్ పండించే రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం వద్ద తగినంత విధానపరమైన బాధ్యత ఉందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశీయ ఆపిల్స్‌తో పాటు వాల్‌నట్‌లు, బాదం పప్పులను పండించే ఉత్పత్తిదారులపై ఎలాంటి ప్రభావం చూపబోదని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రభుత్వం ఈ నిర్ణయం ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం ప్రీమియం విభాగంలో పోటీని చూస్తుంది. ఇది దేశీయ వినియోగదారులకు మంచి ధరలకు మంచి నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది. 2019లో అమెరికన్ ఇండియన్ స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాన్ని పెంచిన తర్వాత అమెరికన్ యాపిల్స్, వాల్‌నట్‌లపై 20శాతం, బాదంపై కిలోకు రూ.20 చొప్పున అదనపు సుంకం విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ స్టీల్ అల్యూమినియం ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లోకి ప్రవేశం కల్పిస్తామని అమెరికా హామీ ఇవ్వడంతో ప్రభుత్వం ఈ సుంకాన్ని ఉపసంహాకరించుకుంది.



ఎంఎఫ్ఎన్ సుంకం కింద, అమెరికన్ ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం పప్పుల దిగుమతిపై విధించిన కిలోకు 50శాతం, 100 శాతం, 100 రూపాయలు సుంకంలో ఎటువంటి మార్పులేదని ప్రభుత్వం తెలిపింది. వాస్తవానికి అమెరికన్ ఆపిల్ దిగుమతులు 2018-19లో 1,27,908 టన్నుల నుంచి 2022-23 నాటికి 4,486 టన్నులకు తగ్గాయి. అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు సుంకం విధించిన తర్వాత, ఇతర దేశాల ఆపిల్‌లు భారతీయ మార్కెట్‌లో దాని స్థానంలో నిలిచాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో భారత్, అమెరికా వివాదాల న్నింటినీ పరిష్కరించుకున్నాయని ప్రభుత్వం చెబుతోంది.

## బ్లూ డార్ట్ ఇక 'భారత్ డార్ట్'

**ముంబై, సెప్టెంబరు 13:** ఇండియా పేరును భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోన్న విషయం విదితమే. అయితే కార్పొరేట్ కంపెనీలు కూడా దీనిని క్యాష్ చేసుకోవాలని ముందుగానే తమ సేవల పేర్లలో మార్పులను చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో లాజిస్టిక్స్ మేజర్ బ్లూ డార్ట్ బుధవారం దేశంలో తన ప్రీమియం సర్వీస్ డార్ట్ ప్లస్ పేరును భారత్ ప్లస్‌కి రీబ్రాండ్ చేసినట్లు ప్రకటించింది. ఇది కంపెనీ ప్రయాణంలో కీలక మైలురాయిగా కంపెనీ పేర్కొంది. ప్రజల విభిన్న అవసరాలను తీర్చేందుకు తమ నిబద్ధతను నొక్కి చెబుతుందని అన్నారు. రీసెర్చ్ తర్వాత పేరు మార్పు ఆలోచన పుట్టినట్లు కంపెనీ వెల్లడించింది.



బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ భారత్‌ను ప్రపంచానికి, ప్రపంచాన్ని భారత్‌కు అనుసంధానం చేయడం కొనసాగించినందును ఈ పరివర్తన ప్రయాణంలో చేరాలని అన్ని వాటాదారులను ఆహ్వానిస్తున్నదని ప్రకటన పేర్కొంది. దీంతో కంపెనీ స్టాక్‌మార్కెట్లో 2.32 శాతం పెరిగి రూ.6,769 వద్ద ట్రేడయింది. భారత్‌డార్ట్ అనేది టైమ్ సెన్సిటివ్ డెలివరీ సర్వీస్, ఇందులో వేగం, భద్రత, వాల్యూ యాడెడ్ సర్వీసులతో డిజిటల్ పేమెంట్స్ ఎంపికలను కలిగి ఉన్న సేవగా కంపెనీ తెలిపింది. కంపెనీ ఇండియాలో తన భారత్ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్‌ను పునర్వ్యవచించడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 220 దేశాల్లో తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పన్ను తర్వాత 59.74 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుస లాభాల నుంచి మంగళవారం నిఫ్టీ స్వల్ప విరామం తీసుకున్న విషయం విదితమే. తిరిగి బుధవారం లాభాల పరంపరను అందుకుంది. ఉదయం తీవ్ర ఊగిసలాట మధ్య ప్రారంభమైన మార్కెట్లకు మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతు లభించింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, పారిశ్రామికోత్పత్తి పుంజుకోవడం వంటి సానుకూల పరిణామాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 245.86 పాయింట్లు పెరిగి 67,466.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 76.80 పాయింట్లు పెరిగి 20,070 పాయింట్ల వద్ద స్థిరపడింది. భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ గతి లిమిటెడ్ షేరు 6.55 శాతం పెరిగి రూ.170.40 వద్ద నిలిచింది. ఐఒఎల్ కెమికల్స్ అండ్ ఫార్మా షేర్లకు గత కొన్ని రోజులుగా డిమాండ్ పెరిగింది. దీంతో కంపెనీ షేరు 19.62 శాతం పెరిగి రూ.525 వద్ద నిలిచింది. ఏరోఫ్లెక్స్ ఇండస్ట్రీస్ ఏరోస్పేస్ రంగంలోకీ ప్రవేశించబోతోందన్న వార్తలతో షేరు 5.15శాతం పెరిగి రూ.156.30 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.